



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 01 ఫిబ్రవరి 2026

పేజీలు 26


# చంద్రబాబును దూషించిన వైసీపీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారు

ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించిన అంబటిని ప్రకృతి వదలదు

టిడిపి నామరూపాలు లేకుండా చేయాలని చూసిన కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు

అంబటి బహిరంగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలి

గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చంద్రబాబు నాయుడును బూతులతో దూషించిన ఆయన హెలికాప్టర్‌లో ఏడుకొండల మధ్య కుప్పకూలి మృతి చెందాడని, ఆయనకు ఏరకమైన చావు వచ్చిందో వారు గుర్తు చేసుకోవాలని కదిరిఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హెచ్చరించారు.

కదిరి, మేజర్‌న్యూస్



రాష్ట్ర రాజకీయాల్లో చంద్రబాబుది రికార్డు

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

మిగతా 2లో



## టేకులోడు లేఅవుట్‌లో మంజూరైన ఇళ్ల పరిశీలన జిల్లా కలెక్టర్, జిల్లా స్పెషల్ ఆఫీసర్

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలంలోని టేకులోడు గ్రామంలో లేఅవుట్లో మంజూరైన ఇళ్లను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సత్యసాయి జిల్లా అభివృద్ధి కార్యక్రమాల స్పెషలాఫీసర్ గంధం చంద్రుడులు శనివారం అధికారులు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకోవాలని సంబంధిత బిల్లులను ప్రభుత్వం త్వరలో మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తాగునీటి సౌకర్యం, రహదారులు, విద్యుత్ తదితర అన్ని మౌలిక వసతులు కల్పి స్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం నందు పెనుగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి, పెనుగొండ డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రూ.50 లక్షలతో ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ

పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణం, విస్తరణ, సుందరీకరణలో భాగంగా రాయదుర్గం ఆర్టీసీ బస్టాండ్ ను కూడా రూ.50 లక్షలతో విస్తరణ మరియు బస్టాండ్ లో ఉన్న భవనాన్ని పునర్నిర్మాణం చేయనున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం ఉదయం ఆయన బస్టాండ్ విస్తరణ పనులకు అనంతపురం ఇంచార్జ్ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి తో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండులో ప్రస్తుతం 6 ప్లాట్ ఫారంలు ఉండగా, అదనంగా మరో మూడు ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బస్టాండ్ పునర్నిర్మాణ పనులు పూర్తి అయిన తరువాత అన్ని రూట్లకు ఇక్కడి నుండే బస్సులు బయలు దేరుతాయని తెలిపారు. ప్రస్తుతం పాత బస్టాండ్ నుండి రాకపోకలు జరుగుతుండడం, అలాగే బళ్లారి కి వెళ్లే బస్సులు, మరికొన్ని ప్రైవేటు బస్సులు

03

## హిందువుల మనోభావాలు దెబ్బతీసింది వైసీపీ ప్రభుత్వం కాదా?



కల్తీ నెయ్యి వాడి లడ్డూలు తయారు చేసింది వైసిపి ప్రభుత్వమే!

తిరుమలకు ధర్మారెడ్డి వైపి సుబ్బారెడ్డి కర్ణాకర్ రెడ్డిలే నా చైర్మన్లు

చంద్రబాబుపై తప్పుడు ప్రచారాలు వైసీపీ ఆపాలి

ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్న వైసిపి నాయకులు

వైసీపీ నాయకులను వెంకటేశ్వరుడే శిక్షిస్తాడు :ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్

హిందువుల ఆరాధ్య దేవుడు తిరుమల వెంకటేశ్వరుని లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడి కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తులను మనోభావాలను దెబ్బతీసింది వైసిపి ప్రభుత్వం కాదా అంటూ ఎమ్మెల్యే సురేంద్రబాబు వైసీపీ నాయకుల పై మండిపడ్డారు. పట్టణంలోని పట్టాభి రామస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించిన అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ పవిత్రమైన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కల్తీ నెయ్యితో లడ్డులు తయారు చేసిన వైసీపీ ప్రభుత్వం, వారి తప్పును కప్పిపుచ్చుకోవడానికి సీఎం చంద్రబాబు నాయుడు పై తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రశ్నించారు. ఆనాటి నుండి తిరుమలకు దేవస్థానం చైర్మన్లుగా ధర్మారెడ్డి, వై పి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి లే శాసించడంతో ఇలాంటి అపవిత్రమైన కార్యక్రమాలకు నాంది పలికారని ఎమ్మెల్యే మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పటిష్టాత్మకంగా స్వామివారి లడ్లను గత ప్రభుత్వంలో కల్తీ చేసిందని

04

## ప్రాక్టికల్ దందా...

ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల పైసా వసూల్...

ప్రాక్టికల్స్ ముసుగులో లక్షలాది రూపాయలు దండుకుంటున్న దైన్యం..

ఎగ్జామినర్స్, చీఫ్ ఎగ్జామినర్స్‌ని కొనుగోలు చేస్తున్న ఆ విద్యాసంస్థలు..?!!

రెండు సంవత్సరాల కాలంలో ల్యాబ్ ముఖమే చూడని విద్యార్థులు ఎందరో..

04 పేజీలో




## కల్యంలో పశు ఆరోగ్య శిబిరాలలో పాల్గొన్న తెదేపా మండల జాయింట్ సెక్రెటరీ తిప్పేస్వామి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా మండలంలోని కల్యం గ్రామంలో శుక్రవారం తెదేపా సీనియర్ నాయకుడు, మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పే స్వామి ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు... ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ రైతుల పట్ల కూటమి సర్కార్ చేస్తున్న కృషి అభినందనీయమని, పశువులు ఉన్నవారు ఉచితంగా ఏవైనా సమస్యలు ఉంటే ఆరోగ్య శిబిరాల్లో తీసుకుని ఉచిత మందులు తీసుకోవాలని ఆయన కోరారు... ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ పరమేష్, బంక్ పరమేష్, పంచర్ గంగన్న, జైరాం, బుల్లెట్ రుద్రయ్య, హనుమేష్, మంజు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు భద్రత- ప్రతి ఒక్కరి బాధ్యత



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: జనవరి 01 నుండి 31 జరిగిన జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు కళ్యాణదుర్గం టౌన్ లో శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తూ పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుండి ఆర్డిటి ఆసుపత్రి వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా 30 మంది ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు, ఆర్టీవో రమేష్ ,ఆర్టీసీ డిఎం రామచంద్ర, మోటర్ సైకిల్ రమేష్, డివిజన్ హెల్త్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ రాజేష్ కుమార్, షోరూం యజమానులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడి భార్యకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, ఫైవ్ మెన్ కమిటీ సభ్యుడు తలారి చంద్రప్ప భార్య లక్ష్మీదేవి అనారోగ్యంతో శనివారం స్వర్గస్థులయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం తలారి చంద్రప్పను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పదోన్నతులు కల్పించండి

**సీనియార్టీ లిస్టు ప్రకారం పదోన్నతులు అందించాలి**

**ఏపీ హంస నాయకుల డిమాండ్**



అనంతపురం, మేజర్ న్యూస్ : కడప ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ బి. రామ గిడ్డయ్య ని ఏపీ హంస కర్నూల్, కడప అనంతపురం మరియు చిత్తూరు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కలిసి జోన్ 4 నందు ఎంపీ హెచ్ ఏ (మేల్, ఫిమేల్)ల యొక్క సీనియార్టీ లిస్టును తయారుచేసి పదోన్నతులు కల్పించాలని మరియు ల్యాబ్ టెక్నీషియన్ల యొక్క సీనియార్టీ లిస్టులో ఉన్న తప్పులను సరిదిద్ది పదోన్నతులు కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షఫీ, జిల్లా కార్యదర్శి సంగ వేణుగోపాల్, కర్నూలు అధ్యక్షులు బి రఘుబాబు, జిల్లా కార్యదర్శి. సయ్యద్ షఫీ, జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ త్యాగరాజు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాజ, , కడప జిల్లా కార్యదర్శి. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాపిష్టి బుద్ధితో దేవునిపై తప్పుడు ప్రచారం

**-తిరుమల లడ్డూలో జంతు కొవ్వు కలపలేదని ఎన్ డిడిబి/ఎన్ డి ఆర్ ఐ నివేదిక స్పష్టం**

**-మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ కలిసి ఏర్పడిన కూటమి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూలో జంతువుల కొవ్వు పదార్థాలు కలిపారని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు కావాలనే తప్పుడు ప్రచారం చేశారని వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఉన్న శ్రీ కొండ మీద రాయ వెంకటరమణ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో తిరుమల లడ్డుపై చంద్రబాబు ఘోర అపచారం చేశారని దానికి పరిహారంగా 101 టెంకాయలు కొట్టి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని మాజీ మంత్రి శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ పూజలు చేశారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ కొన్ని కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు తిరుమల తిరుపతి దేవస్థానం నందు తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలిపారని ఎటువంటి ఆధారాలు లేకపోయినా ఆరోపణలు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ ఆరోపణలు ఖండిస్తూ అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుప్రీం కోర్టు నందు తిరుమల లడ్డు లో జంతువుల కొవ్వు పదార్థాలు కలపలేదని పిటిషన్ లు దాఖలు చేశారు. ఎన్ డి డి బి, న్ డి ఆర్ ఐ నివేదిక తిరుమల లడ్డు లో జంతువుల కొవ్వు పదార్థాలు కలపలేదని నిర్ధారించడం జరిగింది. చంద్రబాబు,పవన్ కళ్యాణ్, బిజెపి వై యస్ జగన్ కి చెడ్డ పేరు తీసుకురావాలని హిందువుల మనోభావాలు తెబ్బతీసేవిధంగా చేస్తున్నారు. కానీ ప్రజలు నిజానిజాలు తెలుసుకున్నారు రాబోవు కాలంలో కూటమి ప్రభుత్వంకి బుద్ధి చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, మండలాల నాయకులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును దూషించిన వైసీపీని ప్రజలు 11సీట్లకే పరిమితం చేశారు

▸▸ మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మాజీ మంత్రి అంబటి రాంబాబు బూతులు తిట్టడంపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మండి పడ్డారు. శనివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లా నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ అంబటి రాంబాబు ముఖ్యమంత్రిని దూషించారని,అంబటి విషయంలో ఒకవేళ చట్టంతనపని తాను చేసుకెళ్తినా ఆయనను ప్రకృతి వదలదని ఎమ్మెల్యే హెచ్చరించారు. రాష్ట్ర రాజకీయాల్లో చంద్రబాబు చరిత్ర రికార్డు అని, తెలుగు రాష్ట్రాల్లోఆయన పోషించిన వారే అన్ని పార్టీల్లో ఉన్నారని, అంతటి గొప్ప నేతను అంబోతు రాంబాబు విమర్శించడం సిగ్గుచేటన్నారు. వెంటనే అంబటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న వైసీపీ నాయకులు దూషించడమే పనిగా పెట్టుకొని దూషించారని,అందుకు ఫలితమే వైసీపీకి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. చంద్రబాబును, తెలుగుదేశం పార్టీని భూస్థాపితంచేస్తామని చెప్పిన కేసీఆర్ నేడు ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. ఫోన్ టాపరింగ్ కేసులో దర్యాప్తుకు సహకరించలేని పరిస్థితిలో కేసీఆర్ ఉన్నారని ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు చేస్తే ప్రజలు ఆహ్వానించరని, మీకు టెంపరర్ కిక్కు కావచ్చని, అడ్డుగోలుగా మాట్లాడడం,అడ్డగోలు విషయాల్లో తలదూర్చడం, ప్రతిదానికి మతం రంగుపులమడం, మతవాదం నమ్ముకొని రాజకీయాలు చేయడం చరిత్రలో బాగుపడిన దాఖలాలు లేవన్నారు. సంబరాలు రాంబాబు వేషం,భాషను సామాన్య ప్రజలు అసహ్యించుకొంటున్నారన్నారు. అంబటి వెధవ వేషాలను చూసి కుటుంబ సభ్యులు ఆయనను తలకు, మీసంకురంగువేయడం మానేశారని,ఎందుకంటే అరంగంట అంటున్నాడని, అమ్మాయిలు తిరుగుతున్నాడని, ఆయనను తాత అనుకోవాలని రంగువేయించడం మానేశారన్నారు. అయినా ఆయన వ్యవహార శైలి మార్చులేదన్నారు. అంబటి రాంబాబు మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. రాజకీయ జీవితంలో ఉన్న వ్యక్తులు మనం ప్రవర్తించే తీరును బట్టే మన భవిష్యత్తు ఉంటుందని, ఉచ్ఛస్థాయి, నీచస్థాయి కానీ మనకు దరిచేరుతుందని, ప్రజలు గమనిస్తుంటారని తెలిపారు. ఇటువంటి భాష,వ్యవహారశైలిని ప్రజలు హర్షించరన్నారు. ఇప్పటికైనా ఆలోచనలు మానుకోవాలని, చేసిన తప్పును తెలుసుకొని మీడియా ముఖంగా ముఖ్యమంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. వైసీపీ నాయకులు మళ్లీ మళ్లీ చెబుతున్నామని మతాలను రెచ్చగొట్టి రాజకీయాలు చేయడం, కులాలను రెచ్చగొట్టి రాజకీయాలు చేయడంలబ్దిపొందడం, అబద్దాలు చెబుతూ రాజకీయాలు చేయడం తగదని, దీనిని ప్రజలు ఎవరూ హర్షించరన్నారు.

## 104వైద్య సేవలు అందించిన వైద్యాధికారులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డా చల్లా శ్రీలక్ష్మి తన సిబ్బందితో కలిసి స్పర్శ్ లెప్రసి కార్యక్రమము శనివారం నిర్వహించారు. ఉంతకల్ గ్రామంలో 104 వైద్య సేవలు ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమానికి సూపర్ వైజర్ రుక్మిణి, ఏఎన్ఎం శర్మాష్ బీ ఎంఎల్హెచ్పి అఖిల, పిహెచ్ఎన్ చిలకమ్మ, ఆశలు ప్రజలు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమగ్ర శిక్ష ఏపీసి శైలజ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల స్థానిక కేజీబీవీ పాఠశాలను సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నందున విద్యార్థులు శ్రద్ధ పెట్టి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. అలాగే పాఠశాలలో అధ్యాపకులు కూడా విద్యార్థుల మీద శ్రద్ధ పెట్టి బాగా తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరత్న బాయి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ డ్రైవర్ కు ఘన సత్కారం

**28 ఏళ్లు నిర్విరామ సేవలందించిన ఆర్టీసీ డ్రైవర్ బి. లక్ష్మీనారాయణకు ప్రశంసలు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గత 28 ఏళ్లకాలంగా ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చి తనవంతు బాధ్యతలు నిర్వర్తించిన ఆర్టీసీ డ్రైవర్ లక్ష్మీనారాయణ భవిష్యత్తులో కూడా ఇదే సేవా భావంతో సంస్థకు సేవలందించాలని అనంతపురం ఆర్టీవో సునీల్ కుమార్, అనంతపురం డిఎం మురళీకృష్ణ ఆకాంక్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉరవకొండ డిపో ఆర్టీసీ డ్రైవర్ బి లక్ష్మీనారాయణ ను జిల్లా కేంద్రంలో ఆర్టీసీ అధికారులు శనివారం ప్రశంసా పత్రంతో అభినందించారు. ఈ సందర్భంగా ఆర్టీవో సునీల్ కుమార్, డిఎం మురళీకృష్ణ మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ ప్రతిష్టను నిలబెట్టడంలో డ్రైవర్ లక్ష్మీనారాయణ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, రోడ్డు భద్రతా నిబంధనలు అనుసరించిన లక్ష్మీనారాయణ నిబద్ధత ప్రశంసనీయమన్నారు. అనేక సవాళ్ల మధ్య కూడా ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా సేవలందించడం ఆయన ప్రత్యేకతగా గుర్తు చేశారు. సుదీర్ఘ ప్రయాణంలో ఆయనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యుల త్యాగం, సహకారం అనిర్వచనీయమని తెలిపారు. ఇంటి బాధ్యతలు, పిల్లల భవిష్యత్తు, కుటుంబ సంక్షేమం సమతుల్యంగా భావించి, విధిపట్ల పూర్తి అంకితభావంతో ముందుకు సాగిన లక్ష్మీనారాయణ జీవితం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఉత్తమ అవార్డు గ్రహీత అధికారులను సన్మానించిన ఎమ్మెల్యే

**ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలందించాలి... ఎమ్మెల్యే**

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : డివిజన్ పరిధిలోని డీఎస్పీ రవిబాబు, రెవెన్యూ అధికారి వసంత బాబు, రూరల్ సీఐ నీలకంటేశ్వర, ఎక్సైజ్ సీఐ సునీల్, కంబదూర్ తాసిల్దార్ బాలకిషన్ కు ఎమ్మెల్యే సురేంద్రబాబు అభినందించి ఘన సన్మానం ప్రజావేదికలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ... నియోజకవర్గంలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత సేవలు అధికారులు అందించాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు డివిజనల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి డిపార్ట్మెంట్ ఉద్యోగులు నియోజకవర్గంలో ప్రజలు ఎన్నో సమస్యలతో కార్యాలయాలకు వస్తుంటారని వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం రోజు అవార్డు పొందిన అధికారులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిఎస్పి రవిబాబు.. జిల్లా ఉన్నతాధికారులు సహకారం, ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాలను పాటించడంతో ఉత్తమ అవార్డులు వచ్చాయని డీఎస్పీ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవలు అందిస్తామని అవార్డు గ్రహీతలు ఎమ్మెల్యేకు తెలిపారు.

# అంగరంగ వైభవంగా వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని

**ఎమ్మెల్యే కి, కలశాలతో, పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు**



శెట్టూరు మేజర్ న్యూస్ : ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి అనుచరుడు, రేనాటి విప్లవ వీరుడు వడ్డే ఓబన్న అని అలాంటి వీరుడి విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..శనివారం శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులు పాల్గొనగ గ్రామంలోని మహిళలు కలశాలతో ఘన స్వాగతం పలికగా గ్రామంలో ఊరేగింపుగా ఓబన్న విగ్రహం వరకు వెళ్లి కలశాలు సమర్పించగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు..

# రూ.50 లక్షలతో ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎక్కడ పడితే అక్కడ ఆపుతుండడం, . టర్నింగ్ చేసుకోవడంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఆర్టీసీ బస్టాండ్ నుండి రాకపోకలు సాగిస్తే ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అవుతుందన్నారు. అంతర్రాష్ట్ర సర్వీసుల విషయంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నట్లు తెలిపారు. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ అధికారులు గతంలోనే రెండు, మూడు సార్లు కూర్చొని వాటి విషయం చర్చించామన్నారు. రాష్ట్ర ఆర్టీసీ ఎండీ దృష్టికి కూడా సమమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు. తగిన ప్రతిపాదనలతో ఇద్దరి మధ్య చర్చలు జరుగుతున్నాయని, అవి త్వరలోనే పరిష్కారం అవుతాయని భావిస్తున్నట్లు తెలిపారు. చర్చలు ఫలప్రదమైతే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, డీఈ సురేంద్రబాబు, డిపో మేనేజర్ శ్రీనివాసులు, ఎన్ఎంయూఏ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. నాగరాజు, గౌరవాధ్యక్షులు టంకశాల హనుమంతు, జోనల్ సహాయ కార్యదర్శి ఎంఎండీ షఫీ, డిపో కార్యదర్శి హెచ్. టీ .స్వామి తో పాటు టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్ ప్రశాంతి, బండి భారతి, బంగి శంకర్, వై. వెంకటేశులు, వేణు, కొండాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్లు ధరించి రోడ్డు నియమ నిబంధనలు పాటించండి

**రాయదుర్గం గ్రామీణ సీఐ కె వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**




డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : హెల్మెట్లు ధరించి రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు... శనివారం మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో పాత్రికేయులకు, పోలీస్ సిబ్బందికి , ప్రజలకు సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో హెల్మెంట్ లో అందజేశారు... అనంతరం మండల కేంద్రంలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయం వరకు బైక్ ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు... ఈ కార్యక్రమంలో హేడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, ధనుంజయ, పోలీసులు మల్లికార్జున, రమేష్, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# బడి పిల్లలకు కుష్టు వ్యాధిపై అవగాహన



వజ్రకరూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ధర్మపురి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం వేణుగోపాల్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యకర్తలు వరలక్ష్మి, పావని బడి పిల్లలకు శనివారం కుష్టి వ్యాధి పై అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి అనేది మైకో బ్యాక్టీరియా ద్వారా సంక్రమిస్తుందని గుర్తు చేశారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, సుందరమైన మెరిసే జిడ్డు గల బుడిపెలు, కాళ్ళు, చేతులకు స్పర్శ లేకుండా ఉండడం లాంటివి కుష్టి వ్యాధి లక్షణాలుగా గుర్తు చేశారు. గ్రామస్థాయిలో కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి సరైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల జయమ్మ, నాగలక్ష్మి, ఉపాధి సిబ్బంది, కోనాపురం ఎర్రి స్వామి, వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొదలైన శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో వెలిసిన శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు శనివారం కార్యనిర్వహణ అధికారి, గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వేద పండితుల చేత ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ శాలివాహన శకము 1946 చంద్ర మానేన శ్రీ విశ్వ వసు నామ సం" మాఘ మాసం శుక్లపక్షం శనివారం పూజా కార్యక్రమం మొదలయ్యాయి. పూజా కార్యక్రమాలు శనివారం ఉదయం 6 గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో సుప్రభాత సేవ తదుపరి గణపతి పుణ్యా:నాంది, నవగ్రహారాధన, ధ్వజస్థంభ, అభిషేకం, మంగళహారతి నిర్వహించారు. సాయంత్రం మూడు గంటలకు గణపతి నవగ్రహహోమం, శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి పూర్ణహుతి అనంతరం సాయంత్రం ఐదు గంటలకు అన్న సంతర్పణ నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణోత్సవము నిర్వహిస్తారని కార్యనిర్వహణాధికారి, గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పూజా కార్యక్రమాలలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కలు తీర్చుకున్నారు.

# విద్యార్థులకు అన్నదానం..



అనంతపురం సిటీ, మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు శుక్రవారం అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు అనంతలక్ష్మి కళాశాల సి ఎస్ ఈ, హెచ్ ఓ డి భార్గవి, ఆమె భర్త సచిన్ వారి కుమారుడు త్రివిక్రమ్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానంతో పాటు ఒక ప్యాకెట్ బియ్యము అరటి పళ్ళు, బిస్కెట్లు అందించారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద, చక్రపాణి, ట్రస్ట్ సభ్యులు సుజాతమ్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# శిరస్త్రాణం ధరిస్తే ప్రాణాలకు రక్షణ

**ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించాలని ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు తెలిపారు. శనివారం పట్టణంలోని వాహనదారులకు సీఐ మహానంది శిరస్త్రానంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు భద్రంగా కాపాడుకోవచ్చని సూచించారు. చోధకులు వేగం కన్నా ప్రాణాలు ముఖ్యమని గుర్తించి వాహనాలు నడపాలని గుర్తు చేశారు. రోడ్డు భద్రత నియమాలపై పోలీసులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలో సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రజల వద్దకే వెళ్లి పింఛన్లు అందించడం సంతృప్తి కలుగుతుంది ఎమ్మెల్యే**

**ప్రజల రుణం తీర్చుకోవడమే నా బాధ్యత - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కంబదూరు, మేజర్ న్యూస్ : ప్రతి నెల ఒకటవ తేదీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పటిష్టాత్మకంగా ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్లను పంపిణీ చేయడం సంతృప్తి కలుగుతుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు సంతోషం వ్యక్తపరిచారు. మండల పరిధిలోని ముల్కనూర్ గ్రామంలో పెన్షన్లు కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థితిగతులు, రాష్ట్రం ఆర్థిక సమస్యల్లో ఉన్నప్పటికీ ప్రతి నెల ఒకటవ తేదీ పేద ప్రజలకు పెన్షన్లు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు ఎన్నటికి మరువరని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ప్రతినెల ప్రజల వద్దకు వెళ్లి పెన్షన్లు అందించడం, వారి సమస్యలను తెలుసుకోని, పరిష్కరించేందుకు పెన్షన్ల కార్యక్రమం ప్రజాప్రతినిధులకు గొప్ప అవకాశం అన్నారు. నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడమే నా బాధ్యతని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో ఎమ్మెల్యే రాకతో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే ప్రజలను పలకరించడం, ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజల మన్నిలు పొందుతున్నారని ప్రజానికం చర్చిస్తుంది. పెన్షన్లు అందుకున్న ప్రజలకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం, విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద వినియోగము, అన్న ప్రసాద సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదం స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు, అభిషేకాలు చేయించుకుని మొక్కుబడును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహం ఇష్టంలేక పురుగుల మందుతాగి యువతి మృతి.



కుందుర్పి(మేజర్ న్యూస్) : వివాహం ఇష్టం లేకపోవటంతో పురుగుల మందు తాగి చాకలి శ్రీలేఖ(19)మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.మండలపరిధిలోని నిజవల్లి గ్రామానికి చెందిన చాకలి రేఖశ్రీకు తన తల్లిదండ్రులు వివాహం చేసుకోమని చెబితే వివాహం ఇష్టమేలేని శ్రీలేఖ క్షణికావేశంలో పురుగుల మందు తాగిచనిపోయినదని, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## నిరుపేదలకు వెలుగు చూపాలనే ఉచిత కంటి వైద్య శిబిరం



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : నిరుపేదలకు వెలుగు చూపాలనే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. గుంతకల్లు పట్టణంలో ఉన్న పరిటాల రవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసినటువంటి ఎల్.వి ప్రసాద్ ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకిఎల్.వి ప్రసాద్ ఆసుపత్రి వారు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జ్ఞానేంద్రియాలలో అతి ముఖ్యమైనది కంటి చూపు అని దానిని కాపాడుకోవాలని తెలియజేశారు. అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు మా ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. అలాగే గుంతకల్ నియోజకవర్గం ప్రజానీకమంతా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, డాక్టర్ పత్తి హిమబిందు, గుంతకల్లు పట్టణం, మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సిఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ సమేత నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు ధీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారి ఉత్సవాలకు ప్రత్యేక పూజలు జరిపి, స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. నరసింహా స్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహా స్వామి ఉత్సవముత్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్ దండా వెంకటేశులు, నరసింహులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసింది వైసీపీ ప్రభుత్వం కాదా?

▸▸ మొదటి పేజీ తరువాయి



సిబిఐ సిట్ నివేదిక ఇచ్చినప్పటికీ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయడం వైసిపి నాయకులకు తగదని మండిపడ్డారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు ఆరాధ్య దేవుడైన వెంకటేశ్వర స్వామిని, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సహా స్వామి సేవలకు అంకితం కావడం వైసీపీ నాయకులకు తెలియదా అంటూ ప్రశ్నించారు. త్వరలోనే వైయస్ జగన్ మోహన్ రెడ్డికి వెంకటేశ్వర స్వామి తప్పు చేసిన వైసీపీ నాయకులకు శిక్ష తప్పదని ఎమ్మెల్యే సురేంద్రబాబు జోష్యం చెప్పారు. ఎక్కడ కల్తీ నెయ్యి వాడలేదని ఏ నివేదిక కూడా ఇంతవరకు ఇవ్వలేదని ఇచ్చినట్లు వైసిపి నాయకులు ఆర్భాటాలు ప్రచారాలు ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రశ్నించారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు ఆపి పవిత్రమైన లడ్డులో కల్తీ నెయ్యి కలిపిన మీరు రాష్ట్రంలో వెంకటేశ్వర స్వామి ఆలయాలకు వైసీపీ నాయకులు వెళ్లే అర్హతను కోల్పోయారని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం అసత్యప్రచారాలు మానుకోవాలి

### ఇకనైనా సత్యమార్గంలో నడవాలని మెట్టు హితవు

రాయదుర్గం, మేజర్ న్యూస్: కలియుగదైవమైన తిరుపతి వేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంపై అసత్యప్రచారాలు మాని, ఇకనైన సత్యమార్గంలో నడవాలని కూటమి ప్రభుత్వ నాయకులకు వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హితవు పలికారు. కూటమి ప్రభుత్వంలో ఉండే నాయకులు లడ్డుప్రసాదం పై చేస్తున్న విషప్రచారాలను నిరసిస్తూ వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డులో ఎలాంటి కల్తీ జరగలేదని సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చినప్పటికి, కూటమి నాయకులు మాత్రం అసత్యప్రచారాలు వీడకపోవడం శోచనీయమన్నారు. కేవలం రాజకీ యాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ బాబు, టీటీడీ చేర్మెన్ లు మూకుమ్మడిగా జగన్ మోహన్ రెడ్డిపైన అనవసర అభాండాలు వేశారని ఆరోపించారు. వేంకటేశ్వర స్వామికి మలినం అంటించాలని చూస్తే ఆ దేవదేవుడే శిక్ష వేస్తాడన్నారు. అబద్దపు ప్రచారాలతో పవిత్రమైన తిరుమల ప్రతిష్టను



దిగజార్చుతున్న కూటమి ప్రభుత్వ వైఖరిని ప్రజలందరూ గమనిస్తున్నారని, ప్రజలే కూటమి నేతలకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కూటమి నాయకులకు మంచి బుద్దిని ప్రసాదించాలని కోరుతూ మెట్లపై కూర్చుని, దేవదేవుడిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కె.ఉషారాణి, మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, పట్టణ అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, రాయదుర్గం, కణేకల్లు మండల కన్వీనర్లు రామాంజినేయులు, బ్రహ్మానందరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దిలావర్ భాష, వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాళు శివ, పార్టీ సీనియర్ నాయకులు రేకులకుంట శివారెడ్డి, వరికూటి అంపారెడ్డి, చుంచుల నాగప్ప, మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, రఘురాం, పొరాళు గోవింద రాజులు , పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ దందా!

### ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల పైసా వసూల్...




ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు అన్నది ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు ఆదాయ వనరుగా మారుతున్నాయి. పైసా వసూల్ పేరుతో కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇప్పటికే ప్రాక్టికల్ దందాను విజయవంతంగా ముగించేసాయి. ప్రైవేట్ కళాశాలలు వెయ్యి రూపాయల నుండి 1500 వరకు వసూలు చేస్తే.. కార్పొరేట్ విద్యాసంస్థలు 1200 నుండి 2000 రూపాయల వరకు వసూలు చేసేసాయి.

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇంటర్ విద్యార్థుల నుండి లక్షలాది రూపాయలను ఆయా విద్యాసంస్థలు దోపిడీ చేశాయన్నది ఎవరు కాదనలేని నిష్ఠూర సత్యం. ఇక జిల్లా కేంద్రమైన అనంతపురంలో వివేకానంద, వికాస్, ఎస్ ఆర్ లేడీస్ అండ్ జెంట్స్ క్యాంపస్ లు, మాంటిసోరి, పి ఆర్ కె, గాయత్రి, నలంద, గ్లోబల్, నారాయణ, కాగ్నిజెంట్, గీతం, ఎస్ వి జూనియర్ కాలేజ్ తదితర విద్యాసంస్థలు ఈ దందాలో ఆరితేరిపోయాయని విద్యార్థులు విద్యార్థి సంఘాల నేతలు గగ్గోలు పెడుతున్నారు. అయినా.. ఆర్ ఐ ఓ కు మాత్రం వాస్తవాలు ఏమాత్రం కనిపించడం లేదు.

> ప్రాక్టికల్స్ ముసుగులో లక్షలాది రూపాయలు దండుకుంటున్న దైన్యం..
>
> ఎగ్జామినర్స్, చీఫ్ ఎగ్జామినర్స్ ని కొనుగోలు చేస్తున్న ఆ విద్యాసంస్థలు..?!!
>
> రెండు సంవత్సరాల కాలంలో ల్యాబ్ ముఖమే చూడని విద్యార్థులు ఎందరో..
>
> అయినా.. పాస్ చేసేస్తామని దోపిడీకి దిగుతున్న కళాశాలలు..

### ఎగ్జామినర్స్.. చీఫ్ ఎగ్జామినర్స్‌ను కొనుగోలు చేస్తున్న విద్యాసంస్థలు..?!

ఇటీవల కాలంలో ఇలాంటివి విన్న.. చదివినా.. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పెద్దగా ఆశ్చర్యము అనిపించడం లేదని విద్యార్థి నేతలు అంటుండడం గమనార్హం. అందుకు కారణం రెండేళ్ల కాలంలో అరకొర ప్రాక్టికల్స్ చేసిన విద్యార్థులు ఫలితాల విషయానికొస్తే మెరుగైన ఉత్తీర్ణత సాధించడం ఇందుకు అద్దం పడుతోంది. ఇప్పటికే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమకు బాగా టచ్ లో ఉన్న అందరూ కాదు కొంతమంది ఇన్విజిలేటర్లు, చీఫ్ ఇన్విజిలేటర్లను కొనేశారన్న ఆరోపణలకు సమాధానాలు లేవు. వీరిలో నిజాయితీ నిబద్ధత కలిగిన ఇన్విజిలేటర్లు డబ్బుకు దాసోహం అనకపోయినా.. ప్రతిఘటించినా.. ఒత్తిడి, ఉద్యోగ భద్రత కక్ష సాధింపు చర్యలకు వెనకడుగు వేయాల్సి వస్తోందన్నది సమాచారం. ఇలాంటి వాటికి ప్రభుత్వ అధ్యాపకులు కాంట్రాక్టు బేస్ అధ్యాపకులు దూరంగా ఉంటామని స్పష్టంగా చెబుతున్నప్పటికీ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ వలయంలోకి బలవంతంగా లాగుతున్నట్లు తెలిసింది. అలాంటి నిబద్ధత కలిగిన అధ్యాపకులను కూడా కొద్ది ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల ఒత్తిళ్ళ నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

### రెండు సంవత్సరాల కాలంలో ల్యాబ్ ముఖమే చూడని విద్యార్థులు ఎందరో..?

ఇంటర్మీడియట్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసిన ఈ కళాశాలల్లో ఫుల్ ఆఫ్ ఎక్యుప్మెంట్ తో కూడిన ప్రయోగశాలలు మాత్రం పక్కగా నిర్వహించడంలో పూర్తిగా వెనుకబడ్డాయి. ఇలాంటి విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ల్యాబ్ ముఖమే చూడని వారు కూడా చాలామంది ఉన్నారు. అయినా.. డోంట్ వర్రీ.. కాసులు మీవి.. మార్కులు మావి అన్నట్టుగా విద్యార్థులను మభ్యపెడుతున్నాయి. ల్యాబ్ కు సంబంధించిన కొన్ని పరికరాల పేర్లు చెప్పినా కూడా చాలామంది విద్యార్థులు గుర్తుపట్టకపోవడం గ్రహనీయం. అయినా పాస్ చేస్తామని దోపిడీకి దిగడం ఈ కళాశాలల యాజమాన్యాల కే చెల్లింది.

### టేకులోడులో 100 రోజుల కార్యక్రమం

# విద్యార్థులకు అవగాహన

**విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి**
**శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధి కార్యక్రమాల స్పెషల్ ఆఫీసర్ గంధం చంద్రుడు**



శ్రీ సత్యసాయి జిల్లాబ్యూరో, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలంలోని టేకులోడు గ్రామంలో ఉన్న శ్రీమహాత్మ జ్యోతిరావు పూలే ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల నందు చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థుల కోసం 100 రోజుల కార్యక్రమం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్, రాష్ట్ర లేబర్ కమిషనర్, శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధి కార్యక్రమాల స్పెషలాఫీసర్ గంధం చంద్రుడు హాజరయ్యారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి, క్రమశిక్షణతో మెలగాలని, చదువులో మరింత శ్రద్ధ వహించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లేబర్ కమిషనర్, శ్రీ సత్య సాయి జిల్లా అభివృద్ధి కార్యక్రమాల స్పెషల్ ఆఫీసర్ గంధం చంద్రుడుసూచించారు. అలాగే ఉపా ధ్యాయులు విద్యార్థుల చదువు, ఆహారం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషిచేయాలని తెలిపారు. విలువలు, క్రీడల్లో ప్రతిభ అవసరం జిల్లా కలెక్టర్ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని, క్రీడలలో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం నందు పెనుగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి, తహశీల్దార్ మనోజ్ కుమార్, జిలా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బయ్య, మండల స్థాయి అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### లక్ష్మీ నరసింహస్వామికి విశేష పూజలు

కదిరి అర్బన్, మేజర్ న్యూస్: భక్తుల ఇలవేల్పుగా కొలువైన భక్త ప్రహ ల్లాద సమేత శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసిం హస్వామి ఆలయంలో శనివారం భారీ సంఖ్యలో భక్తులు శ్రీవారిని దర్శించుకు న్నారు. స్వామివారిని వేకువ జామునే నిత్య కైంకర్యాలు, అభి షేకాలు వీక్షించడానికి భక్తులతో క్యూ లైన్లు నిండిపోయాయి.అలాగే అత్యంత వైభవే తంగా జరిగే శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా మార్చి10 వ తేది రథోత్సవం రోజు తేరు లాగడానికి ఉపయోగించే తాడు తేరు మోకును కోనసీమ జిల్లా తాళ్లరేవు గ్రామం లో దాదాపు 300 మందితో 400 అడుగుల పొడవుతో 30అంగుళాలు మందంతో తేరు మోకును ఎంతో భక్తిశ్రద్దలతో పూజల తో తయారు చేసి కదిరి ఆలయానికి సమర్పించారు.ఆలయం గోవింద నామ స్మరణతో మర్మోగింది. భక్తులు భక్తిశ్రద్దలతో ముక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి చరిత్రను, స్వామివారి విశిష్టతను భక్తులకు వివరించారు ఆలయ అధికారులు తీర్థప్ర సాదాలు, కావలసిన సౌకర్యాలు కల్పించారు. శనివారం శనిత్రయోదశి కావడంతో ఆలయాలు నవగ్రహాలు, శనిమహాత్మునికి ప్రత్యేక పూజలతో ఆలయాలు కిటకిటలాడాయి.







### వాహనదారులు హెల్మెట్ ధరించండి...

# సురక్షితంగా ప్రయాణించండి

**రోడ్డు భద్రత మాసోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**
**పోలీసుల పనితీరు భేష్ - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం రూరల్, మేజర్ న్యూస్ : ప్రయాణించే ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని టీ సర్కిల్లో డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొని, జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించి, సురక్షిత ప్రయాణం చేయాలని ఎమ్మెల్యే వాహనదారులకు తెలిపారు. డీఎస్పీ రవిబాబు వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని గత మూడు రోజుల నుండి తెలుపుతున్నారని, పోలీసులు సూచించిన ప్రతి విషయాన్ని ప్రజలు గమనించి నిబంధనలను పాటించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం డిఎస్పి రవిబాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం బేస్ అని ఎమ్మెల్యే కొనియాడారు.

### ఎమ్మెల్యేచే త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడులో వేలసిన మాణిక్య బొలికొండ రంగనాథ స్వామి ఆలయం కు వచ్చే భక్తులకు కోసం మాణిక్య రంగనాథ స్వామి అభివృద్ధికి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరలో గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జీ గుమ్మనూరు ఈశ్వర్ సహకారంతో ప్రారంభిస్తున్నట్లు మాణిక్య రంగనాథ స్వామి అభివృద్ధి కమిటీ ధర్మకర్త మాకు శ్రీకాంత్, అధ్యక్షులు జివి రామన్ తెలిపారు. శనివారం తొండపాడులోని శ్రీ రంగ కళ్యాణ మండపంలో బ్రహ్మోత్సవాలు సందర్భంగా కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అలయ కమిటీ ధర్మకర్త మాకు శ్రీకాంత్ మాట్లాడుతూ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు ఇబ్బందులు పడకుండా సౌకర్యాలు కల్పిస్తూ అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా మాణిక్య రంగనాథ అలయ కమిటీ ఆధ్వర్యంలో రూ.95లక్షల వ్యయం తో బొలికొండపైన ఉన్న లక్ష్మమ్మ గుడి వరకు 769 మెట్లు మార్గం 1.25 కిలోమీటర్లు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. లక్ష్మమ్మ ఆలయం ఎనిమిది గదులు ఆధునీకరణ, భక్తులకు నూతన సూత్రం నిర్మించామన్నారు. లక్ష్మమ్మ ఆలయాన్ని ఆగమ శాస్త్ర ప్రకారం అభివృద్ధి చేశామన్నారు. బొలికొండ పై రహదారికి ఇరువైపులా డ్రేనేజీ కాలువలను నిర్మించామన్నారు. విద్యుత్ సరఫరాకు అంతారాయం కలగకుండా 64 హెచ్ బీ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశామన్నారు. దాతలు సహకారంతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాలమోహన్ చల్లారంగయ్యతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు



మడకశిర, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం అభివృద్ధి సాధ్యపడుతుందని శ్రీ సత్య సాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ప్రజా సమస్య ల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు వివిధ సమ స్యల పట్ల వచ్చిన ప్రజలనుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ప్రజలు వివిధ సమస్యల పట్ల ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వెంటనే పరిష్కరించే విధంగా పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పట్ల పట్టాదారు పాసు పుస్తకం, వన్ బి, అడంగల్, ప్రభుత్వ ఇల్లు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రజలు అర్జీల ద్వారా వారి సమస్యలను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దృష్టికి తీసుకురావడంతో వాటిని క్షుణ్ణంగా పరిశీలిం చిన ఆయన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పోలీసు డైరీని ఆవిష్కరించిన ...

**జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రూపకల్పన చేసిన 'పోలీసు డైరీ – 2026' ను జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ శనివారం పుట్టపర్తి లోని సాయి ఆరామంలో ఆవిష్కరించారు.ఈ డైరీలో పోలీసు అధికారులకు మరియు పోలీసు సిబ్బందికి నిత్యం అవసరమయ్యే అన్ని రకాల కీలక సమాచారాన్ని పొందుపరచడం పై ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు.ఈ డైరీ విధుల్లో ఉన్న పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ ప్రశంసించారు. ఈ పోలీసు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో డీఎస్పీ లు నరసింగప్ప, శివనారాయణ స్వామి, ఇందిరా, విజయ్ కుమార్, హేమంత్ కుమార్, మహేష్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ వెంకటేశ్వర్లు, రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం కమిటీ సభ్యులు సూర్య కుమార్, జిల్లా కమిటీ సభ్యులు దాదా పీర్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

### మా రోడ్డు సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించండి

**జనసేన ఇన్చార్జి భైరవప్రసాద్ కి జౌకల గ్రామస్తులు వినతి**



కదిరి టౌన్, మేజర్ న్యూస్: నంబులపూలకుంట మండలం లోని సోలార్ ప్లాంట్ దగ్గర నుంచి జౌకల గ్రామం వరకు రోడ్డు సరిగా లేదని, ఈ రోడ్డుపై కంకర తేలిరోడ్డు అధ్వానంగా తయారైందని, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి మా గ్రామానికి రోడ్డు బాగుపరచాలని జౌకల గ్రామ ప్రజలు కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జౌకల గ్రామ ప్రజలతో పాటు పట్టణ అధ్యక్షులు చలపతి, నల్లచెరువు మండల కన్వీనర్ సాకే రవికు మార్, గంగరాజు, వేణు, ఇర్ఫాన్ ,అశోక్ కుమార్ ,మోహన్ రావు, హరినాథ్ రెడ్డి,రఘురామిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### నూతన పాసు పుస్తకాలు మంజూరు చేస్తాం



ఓడిచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వీరటబునపల్లి గ్రామం లో డిప్యూటీ తహసి ల్దార్ శ్రీనివాస్ రెడ్డి రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రెవెన్యూ గ్రామం ఇదివరకే సమగ్ర భూ సర్వే జరిగింది. అందుకు సంబంధించిన మార్చి నెలలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేస్తామన్నారు. అందు లో భాగంగా సంబంధిత అధికారులు గ్రామంలో పర్యటిస్తారని రైతులు భూమికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారులకు సమర్పించి నూతన పాసు బుక్కులు పొందాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అధికారుల ఆకస్మిక తనిఖీలు..



రొళ్ల మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా రొళ్ల మండల పరిధిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తహసిల్దార్ షేక్షావలి ఎంపిడీవో కార్యాలయ ఏవో ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలో భాగంగా కొంతమంది విద్యార్థులు స్వల్ప జరంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి తగిన వైద్య సేవలు సహాయం అందించారు అనంతరం పదవ తరగతి విద్యార్థుల గురించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.

### పాదయాత్ర కాదు..

## పొర్లు దండాలు పెట్టినా జగన్ అధికారంలోకి రాలేడు

**ప్రజలు జగన్ పార్టీకి ప్రజలు పాడికట్టి శవయాత్ర చేశారు**
**బడుగు బలహీన వర్గ మనోభావాలు దెబ్బతీసిన జగన్**
**పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జగన్ హయాంలో అన్నీ కల్తీలే బలహీన వర్గాల మనోభావాలతో ఆడుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని మంత్రి సవిత విమర్శించారు. మండల పరిధిలోని వాడిగేపల్లిలో నిర్వహించిన సామాజిక భద్రత పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కలసి మంత్రి గ్రామంలో 15లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం 119 ఇంటి పట్టాలను పంపిణీ చేసి, ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల మందికి రూ.2717 కోట్లు, జిల్లా వ్యాప్తంగా 2,63,000 మందికి రూ.115 కోట్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 40,000 మందికి రూ.17 కోట్లు, గోరంట్ల మండలంలో 11,000 మందికి రూ.4.29 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలతో జగన్ అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఆయన ఎన్ని ప్రయత్నాలు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. జగన్ రెడ్డి పాదయాత్ర కాదు, పొర్లు దండాలు పెట్టిన అధికారంలోకి రాలేరని మంత్రి సవిత విమర్శించారు. గత 19 నెలల్లో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా తెలుసని, చంద్రబాబు నాయుడు అపర భగీరథుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, తహసీల్దార్ మారుతీ, మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, డైరెక్టర్ సోమశేఖర్, సింగల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ తిరుపాల్, మనోహర్, నరసింహ మూర్తి, హరిష్ రెడ్డి, సర్పంచ్ నరసింహ మూర్తి, లక్ష్మి నారాయణ, బొట్టు శ్రీనివాస్, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెదేపా నేతల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత పరామర్శ



**చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్)** మండలంలో శనివారం నాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటించారు. మేడాపురం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు పసల అద్దాల కొండన్న ధర్మవరం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత గ్రామానికి వెళ్లి కొండన్నభౌతిక ఖాయానికి తెలుగుదేశం పార్టీ జెండాతో, పూల మాలలతో నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామంలోని బావుల దగ్గర నివసిస్తున్న పసల కొండన్న గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు గత నెలలో అనారోగ్యంతో మరణించిన నీరుగంటి తిరుపాలప్ప గారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నామాల గ్రామానికి చెందిన పాళ్యం రామమూర్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఎక్కిన రామగిరి చిన్నారి హన్విక రెడ్డి..

**చిన్నారిని అభినందించిన పరిటాల శ్రీరామ్...**



**రామగిరి మేజర్ న్యూస్:** కేవలం 22 నెలల వయసులోనే అద్భుతమైన ప్రతిభతో నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి ఎక్కిన చిన్నారిని శనివారం ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అభినందించారు. వివరాల్లో తెలిపే రామగిరి మండలం కలిగివాండ్లపల్లి గ్రామానికి చెందిన అఖిల సుధీర్ రెడ్డిల కుమార్తె హన్విక రెడ్డి అద్భుత ప్రతిభతో ఇటీవల నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా అనంతపురంలోని క్యాంపు కార్యాలయానికి వచ్చిన వీరికి పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా ఆహ్వానం పలకడం జరిగింది. కేవలం ఒక సంవత్సరం పది నెలల వయసులోనే తల, జుట్టు, కళ్ళు, ముక్కు, నోరు, చెవులు మెడ చేతులు పొట్ట మరియు కాళ్లు వంటి మానవ శరీర భాగాలను సరైన విధంగా గుర్తించినందుకు గాను నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఏడు నెలల వయసులోనే 300 ఫ్లాష్ కార్డులను గుర్తించడం ద్వారా నోబుల్ వరల్డ్ రికార్డును సాధించి అతి చిన్న వయసులోనే విశేషమైన మేధస్సు వికాసాన్ని ప్రతిబింబించిన చిన్నారిగా రికార్డుల్లోకి ఎక్కడం మరో విశేషం. చిన్నారి పదునైన జ్ఞాపకశక్తి పరిశీలనా నైపుణ్యాలు చూసి ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే. ఈ చిన్నారి తో పాటు తల్లిదండ్రులు కూడా నేటి తరానికి ఆదర్శం అని పరిటాల శ్రీరామ్ కొనియాడారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కాలవ



**గుమ్మగట్ట,మేజర్ న్యూస్ :** శనివారం గుమ్మగట్ట మండలం ఎర్రంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన 43900 చెక్కును ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అందజేసిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో చికిత్సచేయించుకోలేని పేదలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తెలిపారు. సహాయం అందిన లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, బెలోడు సంజీవ, దాసరి రాజు,నరసింహ గొనబావి దురుగేశ్, పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి,

**ఏడుమంది అరెస్ట్.**



**కుందుర్పి,మేజర్ న్యూస్** మండలపరిధిలో కదరంపల్లి గ్రామశివారులో పేకాట ఆడుతున్న సమాచాని తెలుసుకొన్న ఎస్ఐ మహేష్ తనసిబ్బందితో రైడ్ చేసి ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి నుండి 6010 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చెందినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

## ఎన్ సీ సీ శిక్షణ తరగతులు ప్రారంభం




**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్సిసి శిక్షణ తరగతులను శనివారం హై స్కూల్ మైదానం నందు ప్రారంభించారు. ఎన్సిసి సీటిఓ ( కేర్ టేకర్ ఆఫీసర్) వి నాగేంద్ర ఎన్సిసి మిలిటరీ ఆఫీసర్స్ క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి , దేశరక్షణ భావాన్ని తెలియజేస్తూ శిక్షణ తరగతులను అట్టహాసంగా ప్రారంభించారు. ఎన్సిసి 1948 సంవత్సరం నందు ప్రారంభమై ప్రస్తుతం ప్రతి పాఠశాల కళాశాల యందు శాఖలను ఏర్పరిచి విద్యార్థులను శారీరక మరియు మానసిక పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ పిఈటి నాగేంద్ర పేర్కొన్నారు. ఎన్సిసి సైనిక అధికారులు 50 మంది విద్యార్థులను ఎన్నిక చేస్తూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ మరియు ఐక్యత భావం కలిగి దేశ సేవ, రక్షణకు సంసిద్ధులు కావాలని ఇందుకోసం తగిన శిక్షణ అంచాలంచెలుగా పొందాలని తెలిపారు. దేశంలో అస్థిరత ఏర్పడినప్పుడు యుద్ధ సమయంలో సహాయక గ్రూపుల్లో భాగంగా ఎన్ సీ సీ విభాగం తన వంతు బాధ్యతను కలిగి సేవా రక్షణకు విద్యార్థి స్థాయి గ్రూపు ద్వారా సత్ఫలితాలు పొందడానికి ప్రతిరూపం ఈ ఎన్ సీ సీ ప్రధాన ఉద్దేశమని నాగేంద్ర పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు రామక్రిష్టప్ప సీటీవో నాగేంద్ర కు ప్రోత్సాహాన్ని ఇచ్చి విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించారు.

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**రొద్దం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ పార్టీకి చెందిన అంబటి రాంబాబు దిష్టిబొమ్మను తెదేపా నాయకులు ఊరేగింపుగా తీసుకెళ్లి బస్టాండ్ ఆవరణంలో దగ్ధం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేశాడని అంబటి రాంబాబు పై ఆగ్రహించారు. భూతల మంత్రి సంబరాల రాంబాబు, అరగంట రాంబాబు అని విమర్శించారు. అతనిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు వీరాంజనేయులు, పంచాయతీ కన్వీనర్ చిరంజీవి, మాజీ ఎంపీటీసీ చెన్నకేశవులు, చంద్రశేఖర్, మాజీ కో ఆప్షన్ ఎస్ అక్బర్ దాసరి కనుమప్ప, మాజీ వార్డ్ మెంబర్ చల్లా నరసింహమూర్తి, చంద్రమోహన్ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ నూతన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నూతన నిర్మాణానికి జిల్లా ఇంచార్జీ మంత్రి టీజీ భారత్ శనివారం శంకుస్థాపన చేశారు. రూ. 6కోట్లు వ్యయంతో చేపట్టిన అర్టీసి నూతన భవన నిర్మా ణానికి గుంతకల్లు నియోజ కవ ర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆర్టీసీ రిజినల్ చైర్మన్ పూలు నాగరాజు అధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భారత్ కు నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి చేతులు మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం తాడిపత్రి రోడ్డు నందు స్పందన ఫంక్షన్ హాల్ నుందు నియోజకవర్గం టీడీపీ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గుత్తి, పామిడి ఇంచార్జీ గుమ్మనూరు ఈశ్వర్, కార్మికశాఖ బోర్డు చైర్మన్ వేంకటశివుడు యాదవ్, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ షీనా, రమేష్, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్

**- మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమానికి నిదర్శనమని మండల క్లస్టర్ ఇంచార్జ్, మురడి ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ అన్నారు.. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి సోమనాథ్ తో కలసి అందించారు.. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నాగయ్య, చన్న వీర, పరంధామయ్య, గోపాల్, జయరాం తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలు, ఉపాధి కూలీలు లేకుండా ప్రజా వేదిక

అగళి మేజర్ న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో పిడి విజయప్రసాద్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన ప్రజావేదిక బహిరంగ సభలో ఎక్కడ ప్రజలు కానీ ఉపాధి కూలీలు కానీ హాజరు కాకపోవడం ఆశ్చర్యంగా ఉంది. కేవలం ఉపాధి సిబ్బంది అధికారులు మాత్రం హాజరయ్యారు 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేసిన 13 పంచాయితీలో 845 పనుల్లో సామాజిక తనికి బృందం తమ నివేదికలను డిఆర్పీలు రాజేష్,హనుమంత రాయప్ప, మురళీ లు చదివి వినిపించారు. ఈ పనుల్లో సుమారు లక్ష రూపాయలు అవినీతి జరిగినట్లు అధికారులు తేల్చారు. కొన్ని మస్టర్లలో అందరి సంతకాలు ఒక్కరే చేసినట్లు, హాజరు, సంతకాలు లేనిదే పేమెంట్లు చేసినట్లు, పనులు చేసిన ప్రదేశం లోకేషన్లు మార్చు చేసి ఇంకొకరి రైతుల భూముల్లో పనులు చేసినట్లు,కొన్ని ఫారం పండు గుంతలు పూడ్చి వేయడం, సరిహద్దు కందకాల్లో 2022వ సంవత్సరంలో మహిళ మృతి చెందిన యశోద పేరిట డెత్ పేమెంటు రూ. 1800 రూపాయలు డ్రా



చేశారని, మొక్కలు లేకుండా మూడు నెలల వరకు బిల్లులు పెట్టుకున్నట్లు సీసీ రోడ్లు ఫారం పండు పనులలో కొలతల్లో తేడా ఉన్నట్లు తదితర అవకతవకలను గుర్తించారు. అయితే ఈ మధ్యన ఉపాధి కూలీల జాబ్ కార్డులను ఈ కేవైసీ చేసి వందలాది సింగిల్ జాబ్ కార్డులను తొలగించినట్లు స్థానికేతరుల బోగస్ జాబ్ కార్డులను వందలాది తొలగించినట్లు ఏపీవో మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి విజయప్రసాద్, ఏవివో నాగేశ్వరరావు, ఎస్ఆర్పి మూర్తి ఎంపీడీవో గంగాధర్, జడ్పిటిసి ఉమేష్ ఏపీవో మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకోండి..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డిఆర్ డిఏ, డిడియుజికేవై ఆధ్వర్యంలో సిడాప్, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా 90 రోజుల పాటు ఉచిత వసతి మరియు భోజన సదుపాయం మరియు యూనిఫాం కల్పించి హోటల్ మేనేజ్ మెంట్ కోర్స్ తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్స్ కోర్సులో అనుభవ్నులైన అధ్యాపకుల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ ఇచ్చి కోర్స్ పూర్తిచేసుకున్న సర్టిఫికేట్ తో పాటు ప్రముఖ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. ఈ శిక్షణ లోహిత్ ట్రైనింగ్ సొల్యూషన్ బుక్కరాయసముద్రము సెంటర్ నందు 3 తేదీ నుండి శిక్షణ ప్రారంభించ బడుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని జాబ్స్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఈ మొబైల్ నెంబర్ లను -9676042701.. 8074495608 సంప్రదించాలన్నారు.

## టిడిపి పార్టీ నుంచి వైసిపి పార్టీ లోకి ఆహ్వానించిన మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప



గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండలం తాళికేర పంచాయితీ తిమ్మలాపురం గ్రామస్తులు టిడిపి వీడి వైయస్సార్సిపి పార్టీలోకి చేరారు, పార్టీలోకి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప తిమ్మలాపురం గ్రామస్తులు భీమరాజు కేంచప్ప శశి కుమార్ మంజునాథ్ హనుమంతు మంతేష్ వీరికి కండువా కప్పి వైయస్సార్సీపీ పార్టీలోకి మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప తన నివాస స్వగ్రామం లో పార్టీలోకి సాగరంగా వైసిపి పార్టీలోకి ఆహ్వానించారు.

## పిల్లల హక్కుల పరిరక్షణ పట్ల తల్లిదండ్రులు అవగాహన కలిగివుండాలి.

హిందూపురం రూరల్ మేజర్ న్యూస్: వీధిబాలల దినోత్సవం జనవరి 31న జరుపుకుంటున్న సందర్భంగా నిరాశ్రయులైన మరియు వీధుల్లో నివసిస్తున్న పిల్లల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు వారికి విద్య, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలనే అవగాహనతో జరుపుకుంటామని న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా అదనపు న్యాయమూర్తి కంపెల్ల శైలజ ఆదేశాల మేరకు న్యాయవాది రామాంజనమ్మ, పియల్వీలు మార్గదర్శి మాళప్ప, చంద్రకాంత్ పేర్కొన్నారు.శనివారం మునిసిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు పరిధిలోని ఆటోనగర్ సమీపాన భగీరథి దేవాలయం వెనకాల గుడారాలు వేసుకొని జీవనం సాగిస్తున్న 20 కుటుంబాల జనాలకు, చిన్నారులకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన చిన్నారుల సమస్యలపై దృష్టి సారించి వారి ఆశయాలు, భవిష్యత్తుకు భరోసా కల్పించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. వీధిపాలు



అవుతున్న బాల్యం పట్ల సమాజంలో అవగాహన పెంచడం, వారి హక్కులను గుర్తించడం, మరియు వారికి కావాల్సిన ఆశ్రయం, విద్య, పోషకాహారాన్ని కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.వీధిబాలలు సరైన వసతి, విద్య, వైద్యం లేకపోవడం మరియు దోపిడీ, దుర్వినియోగానికి గురవడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. చిన్నారుల హక్కులను పరిరక్షించడం, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం, మరియు సామాజిక భద్రత కల్పించడం అందరి బాధ్యత అని అన్నారు.పిల్లలను చులకనగా చూడకుండా, ఆదరించి, వారికి ఉన్నతమైన భవిష్యత్తును అందించేలా సహాయపడటం. సమాజంలో ప్రతి బిడ్డకూ రక్షణ కల్పించడం, వారికి మంచి జీవితాన్ని ఇవ్వడం బాధ్యతాయుతమైన పౌరులుగా పెంచడం అందరి బాధ్యత, కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయర్లు,పి.ఎల్. వీలు లోక్ అదాలత్ సిబ్బంది, 13 వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన తిరుమల లడ్డును రాజకీయం చేయడం దుర్మార్గం

**ప్రతి పౌరుని హక్కును కాలరాయడం సమంజసమా...?**

**ఎన్డిఆర్ఐ, సిబిఐ, సుప్రీంకోర్టు తీర్పులను తప్పుదారి పట్టిస్తున్న సీఎం**

**వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు వెళితే 48మంది కేసులు పెట్టారు**

**హిందువులకు ఆరాధ్య దేవుడు వెంకటేశ్వర స్వామి**

**సీఎం తప్పుడు ప్రచారాలకు ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి - మాజీ ఎంపీ తలారి రంగయ్య**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : కోట్ల మంది హిందువుల ఆరాధ్య దేవుడైన తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డూలను రాజకీయం చేయడం దుర్మార్గపు చర్యని మాజీ ఎంపీ తలారి రంగయ్య సీఎం చంద్రబాబుపై మండిపడ్డారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని, ఆలయం బయట విలేకరులతో మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ దేశంలో హిందువుల మనోభావాలను దెబ్బతీసేందుకు, పవిత్రమైన తిరుమల లడ్డును అపవిత్రం చేసే విధంగా రాజకీయ లబ్ధి కోసం సీఎం చంద్రబాబు తప్పుడు ప్రచారాలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. అత్యున్నతమైన న్యాయస్థానం, ఎన్ డి ఆర్ ఐ, సిబిఐ, సిట్ నివేదికలో తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు, చేపనూనె, తదితర రసాయనాలు వాడలేదని సీట్ నివేదిక ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తప్పుడు ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసం అని మాజీ ఎంపీ పేర్కొన్నారు. గతంలో వెంకటేశ్వర స్వామి





ఆలయానికి వెళ్లినందుకు నాతోపాటు 77మందిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గపు చర్య అని ఆయన మండిపడ్డారు. దేశంలో ప్రతి పౌరునికి దేవాలయాలకు వెళ్లే స్వేచ్ఛ ఉందని, అయితే కళ్యాణదుర్గం పట్టణంలో వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్తున్నామని తెలిసి ఆలయాన్ని తలుపులు ముగించడం ఎమ్మెల్యే సురేంద్రబాబు నైజమా అంటూ మాజీ ఎంపీ తలారి రంగాయ మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వేష జాలాలకు పోకుండా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన నివేదికను పరిశీలించి, సీఎం హోదాకు న్యాయం చేయాలని మాజీ ఎంపీ హితవు పలికారు. హిందూ మనోభావాలు దెబ్బతీయకుండా పవిత్రమైన తిరుమల దేవస్థానం లడ్డులో కల్తీ జరగలేదని నివేదికలు ఇవ్వడంతో ఆ పరమాత్ముని వెంకటేశ్వర స్వామి ఆలయాలకు వెళ్లి, నిజాన్ని న్యాయస్థానాలు నిర్భయంగా వెల్లడించినందుకు, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, దర్శించుకుంటున్నట్లు మాజీ ఎంపీ తలారి రంగయ్య విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు గోళ్ళ సూరి, సుధీర్, పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, హనుమంత రాయుడు, తాలూకా మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, విరుపాక్షి, దొడగట్ట నారాయణ, ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్యంతో పాటు మందులు



కదిరి, మేజర్ న్యూస్: ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మార్పు చెందారు. ఇదివరకు వున్న ఆర్టీసీ డిస్పన్సరీలలో ఉచిత వైద్యం తో పాటు మందులు ఇచ్చే సౌకర్యం రద్దు కాబడింది. ఈ విషయంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివా సరావు, ప్రధాన కార్యదర్శి పి.వి. రమణారెడ్డిలు ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, ప్రభుత్వ రవాణా కార్యదర్శి ఎం.టి. క్రిష్ణబాబుతో సంప్రదింపులు జరిపి చివరకు రిటైర్డు ఉద్యోగులకు ఆర్టీసీ డిస్పన్సరీలలో ఉచిత వైద్యం,పరీక్షలు,మందులు పంపిణీకై ఉత్తర్వులు వెలు బడ్డాయి. కదిరి డిపో రిటైర్డు ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు హరిమోహన్, ఎస్.సి.ఎం.బాష, నరశింగరావు, గోపాలకృష్ణలు హర్షంవ్యక్తం చేశారు. అర కొర ఫించన్ తో విశ్రాంత జీవితము గడుపుచున్న ఈ స్థితిలో కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేసిందని విశ్రాంత ఉద్యోగులు తెలిపారు. ఈ జివో వచ్చేందుకైన కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రధాన సలహాదారుడు హరిమోహన్ ధన్యవాదాలు తెలిపారు.

## పింఛన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల



మేరకు పట్టణంలోని 24 వార్డులో అవార్డు కౌన్సిలర్ ఆల్ఫాముస్తఫా వార్డు పరిధిలోని పింఛన్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతినెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతోందని , ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పించర్లను పంపిణీ చేసిన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీని యర్ నాయకులు భాస్కర్, బూత్ కన్వీనర్ రొద్దంబషీర్, బాబావలి పాల్గొన్నారు.

## నేడు గుండె, కంటి ఉచిత వైద్య శిబిరం

హిందూపురం మేజర్ న్యూస్: మణి శరన్ మెమోరియల్ ట్రస్ట్ ,కనక దాసు సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పాండురంగ నగర్లో గల కనక దాసు కళ్యాణ మండపం నందు ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు కె.వి చలపతి తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె నొప్పి, చాతి నొప్పి , చాతి బరువుగా ఉండడం ,గుండె దడదడ ,నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, ఆయాసం, కాళ్లు వాపు రావడం ,కళ్ళు తిరగడం ,చెమటలు పట్టడం , గుండెలో మంట కలగడం వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు, ఎన్టీఆర్ హెల్త్ కార్డు తీసుకొని, తప్పనిసరిగా మాస్క్ ధరించి రావాలని తెలిపారు.ఈ సదవకాశాన్ని పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440580678, 8919759742, 7989279326 నెంబర్ లకు సంప్రదించాలని కోరారు.

## ఏటీఎస్ లో రహదారి భద్రతపై అవగాహన



బుక్కపట్నం మేజర్ న్యూస్ : వేగం కన్నా క్షేమము ముఖ్యమని ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ మేనేజర్ కులశేఖర్ పేర్కొన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా బుక్కపట్నం సమీపంలోని ఆటోమేటెడ్ టెస్టింగ్ సెంటర్ లో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కులశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చు అన్నారు. వేగం కన్నా క్షేమం ఎంతో ముఖ్యమని హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ తప్పక ధరించాలన్నారు. వాహనాలు నడిపే క్రమంలో ప్రతి ఒక్కరూ మనపై ఆధారపడి ఒక కుటుంబం ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదు అన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రి చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చే క్రమంలో ఆలోచించుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించి ఫిట్నెస్ క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిఎస్ సెంటర్ మేనేజర్ కులశేఖర్ జాన్ ఏటిఎస్ సిబ్బందితోపాటు డ్రైవర్లు పాల్గొన్నారు.

# బుల్లితెర నటులతో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా అనంతపురం జిల్లాలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుల్లితెర నటులతో కలిసి రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నగరంలోని క్లాక్ టవర్ కేంద్రంగా చేపట్టారు.






ఈ సందర్భంగా బుల్లితెర నటులు సుస్మిత, ప్రభాకర్, పవన్ సాయి, అనిల్, శ్రీరాం తదితరులు రోడ్డు భద్రతకు సంబంధించిన నినాదాలు రాసిన పలకలు చేతబట్టి ప్రజల మధ్య ప్రదర్శనగా నడుచుకుంటూ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా తలరక్షక కవచం ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు పట్టీ వినియోగించాలని ప్రజలకు సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని వారు హెచ్చరించారు. అతివేగంగా వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారులతో పాటు అమాయకుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడుతున్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రజలంతా మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని, రవాణా నియమ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని బుల్లితెర నటులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణలో ఉన్న పోలీసు అధికారి మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం చట్టాల భయంతో పాటించాల్సిన అంశం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అని తెలిపారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. బుల్లితెర నటుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిశీలకులు వెంకటేష్ నాయక్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్, జగదీష్, డిస్కవర్ అనంతపురం అనిల్, పలువురు ఉప పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన మల్లారెడ్డికి ఘన సన్మానం

**విద్యారంగానికి మల్లారెడ్డి చేసిన సేవలు ఎనలేనివి**

**పాల్గొన్న డిఇఓ, మండల అధికారులు, నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణము నందు బెలుగుప్ప ఎంఈఓ 1, గుత్తి డివిజన్ డిప్యూటీ డిఈఓ గా పదవి విరమణ పొందిన పాటిల్ మల్లారెడ్డి కిసన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, ఎం ఈ ఓ లు, ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ అధికారులు, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, హెచ్ఎం వెంకటప్రసాద్, యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, ఎంపీపీ పెద్దన్న, వైస్ ఎంపీపీ పుష్పావతి, టిడిపి నాయకులు మల్లికార్జున, సర్పంచ్ రామ్మోహన్, పాల్గొనగా, ఎంఈఓ హరికృష్ణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు, ముందుగా అధికారులు, నాయకులతో కలిసి పదవి విరమణ పొందిన మల్లారెడ్డి చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. పదవి విరమణ పొందిన మల్లారెడ్డి ముందుగా తల్లి సుశీలమ్మ కి పాదాభివందనం చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ విద్యారంగానికి మల్లారెడ్డి చేసిన సేవలు వినలేనివని, 37వ సంవత్సరం సర్వీసులో విద్యా రంగానికి మల్లారెడ్డి అంకిత భావనముతో, చేసిన సేవలు ఇతర ఉపాధ్యాయులకు ఆచరణీయమని, స్ఫూర్తిదాయకమన్నారు, పదవి విరమణ తర్వాత సమాజం కోసం ఆయన పని చేయాలని పలువురు సూచించారు. వృత్తినే దైవంగా భావించిన డీఈఓ ముక్కు సూటిగా వ్యవహరించేవాడిని, అదే సమయంలో అందరికి సహాయం చేసే గుణం గల గుణవంతుడున్నాను, బెలుగుప్ప మండల విద్యాధికారిగా మండలంలోని విద్యకు సంబంధించిన సమస్యలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో తెలిపి పాఠశాల సమస్యలను తీర్చారని, హెచ్ఎం గా, ఎంఈఓ గా పనిచేసిన మండలాల్లో సమయ పాలన కచ్చితంగా పాటించేవాడని పలువురు ప్రశంసించారు. వృత్తి పట్ల అంకితభావము, శ్రద్ధ, క్రమశిక్షణతో పనిచేసే వ్యక్తి అని, అతను ఒక కుమారుడిని మిలిటరీలో మేజర్ ఉద్యోగానికి పంపించాడు అంటే మల్లారెడ్డి దేశభక్తి ఎలాంటిదో అర్థమవుతుందని అన్నారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో గడపాలన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన పాటిల్ మల్లారెడ్డి, సతీమణి సునందమ్మ కు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.









# 435 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం

**సత్యసాయిజిల్లా బ్యూరో మేజర్ న్యూస్:** -శ్రీ సత్యసాయి జిల్లాలో అర్హులైన 435 మంది జర్నలి స్టులకు తొలి విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపిందని డిఎంఎసి చైర్మన్, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ శ్యాం ప్రసాద్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నం 84 నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మొదటి సమావేశంలో 435 కి కమిటీ ఆమోదం తెలిపిందనన్నారు. అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి మరియు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి సమావేశంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. 2026 - 27 సంవత్సరానికి మంజూరు కాబడిన సదరు దరఖాస్తులను ఇంచార్జ్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య నేతృత్వంలో కమిటీ సభ్యులు డి యం ఎ సి సభ్యులు సమన్వయ సహకారాలతో అక్రిడేషన్ మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 524 మంది జర్నలిస్టులు రిజిస్ట్రేషన్ చేసుకోగా ఇందులో 495 మంది దరఖాస్తులు సమర్పించడం జరిగిందని సమాచార శాఖ అధికారుల ద్వారా తెలియ వచ్చిందన్నారు. మిగిలిన వారు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. త్వరలోనే ఆమోదం తెలిపిన అప్లికేషన్లు మంజూరు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పాత్రికేయులు సమాజానికి ప్రభుత్వానికి వారిదిగా ఉంటూప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చెరువుగా తీసుకెళ్లే విధంగా సమాచార శాఖతో పాటు పాత్రికేయులు కృషి చేయాలన్నారు. జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో జర్నలిస్టులకు పుట్టపర్తిలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం మరియు జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యల పరిష్కారం కొరకు తన పరిధిలో ఉన్నంతగా సహకారం అందిస్తామన్నారు. తన పరిధిలో ఉన్న మేరకు పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రజలు పాత్రికేయులు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాత్రికేయ రంగం ద్వారా సమాజానికి విలువైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సమాచార శాఖ ఏఈఐఈ రామాంజనేయులు, ఏపీ ఆర్వో ఫకృద్దీన్ , జిల్లా అక్రిడిడేషన్ కమిటీ సభ్యులుపుల్లయ్య, సంతోష్ రెడ్డి, కెవి సుబ్బయ్య శ్రీనివాసులు, శంకరప్ప, శివకుమార్ ,గోవర్ధన్ రెడ్డి సాయి కుమార్, శివరామకృష్ణ వెంకటరమణ ,శివప్పలు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య నేటి దినపత్రిక
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# రూ 10కోట్ల 50 లక్షల పనులకు రూ.లక్ష రికవరీ

**- చనిపోయిన వారి పేరు మీద బిల్లులు డ్రా**

**-భర్తకు ఒకటి భార్యకు ఒకటి సింగిల్ జాబ్ కార్డులు**



**అగలి మేజర్ న్యూస్:** వికసిత్ భారత్ జి రామ్ జీ పథకంలో వ్యాలిడిటీ పీరియడ్ కాకనే ఫారం పండ్లు దున్నేశారు,
ఒకే పేరు మీద మస్టర్లు రాసి సంతకాలు చేయించారు, కొన్ని మొక్కలు నాటుకోలేదు, గుంతలు తీయలేదు బిల్లులు డ్రా చేశారు, హాజరు,సంతకం లేనిదే పేమెంట్ చేశారు, చనిపోయిన వారి పేరు మీద బిల్లులు డ్రా చేశారు, ఒకే పేరు మీద మస్టర్లు రాసి సంతకాలు చేయించారు, లోకేషన్ చేంజ్ చేశారు రైతులను మార్చి పనులు చేశారు తదితర వాటికి బిల్లులు చేసుకున్నట్లు సామాజిక తనిఖీ బృందం నిగ్గు తేల్చింది. శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో పిడి విజయప్రసాద్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీపై ప్రజావేదిక నిర్వహించారు. 13 పంచాయతీలో జరిగిన పనులపై తనిఖీలు చేపట్టి తుది నివేదికలను ప్రజావేదిక లో డిఆర్పీలు చదివి వినిపించారు. మండలంలో 2024 ఏప్రిల్ నుంచి2025 మార్చి వరకు 790 ఉపాధి పనులకు వేజ్ పేమెంట్ కింద రూ. 6 కోట్ల 63 లక్షలు, మెటీరియల్ పేమెంట్ కింద రూ. 92 లక్షలు ఖర్చు చేయగా రూ. 55 వేల రూపాయలు రికవరీ చూపారు. అదేవిధంగా పంచాయతీరాజ్ లో 55 సిమెంటు రోడ్ల పనులకు రూ. 2కోట్ల 75 లక్షలు ఖర్చు చేయగా రూ. 45 వేలు రూపాయలు అవినీతి జరిగినట్లు అధికారులు తేల్చారు. ముఖ్యంగా పారం పండు,చెక్ డాం పూడికతీత పనులు,హార్టికల్చర్ కింద పనులు చేయగా తక్కువ కొలతలు పనులు చేసి ఎక్కువ కొలతలకు బిల్లులు చేసినట్లు నివేదిక చదివి వినిపించారు. కొన్ని పనులలో మొక్కలు నాటుకోలేదు గుంతలు తీయలేదు చేయని పనులకు బిల్లులు చేసినట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో పిడి విజయప్రసాద్,ఏవివో నాగేశ్వరరావు, ఎస్ఆర్పి మూర్తి,ఎంపీడీవో గంగాధర్, జెడ్పిటిసి ఉమేష్, ఏపీవో మంజునాథ్,డిఆర్పీలు రాజేష్, హనుమంతరాయప్ప, మురళి టి ఏ లు,ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

## ఉపాధి
# పథకానికి తూట్లు



**నార్పల మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మొట్టమొదట బండ్లపల్లి గ్రామంలో మొదలుపెట్టడంతో పాదయాత్రను బండ్లపల్లి గ్రామం నుంచి పప్పూరు, బొందలేదు, నార్పల లలోని గాంధీ విగ్రహం వరకు శనివారం పాదయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దేశంలోని నిరుపేదలకు వలసలు నివారణ గ్రామీణ పేదల ఆర్థిక భరోసాన్ని కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10% కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయింపు జరిగేదని దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 % గ్రాండ్లు ఇవ్వడం అసాధ్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుందని అప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొంత మేరకు కొంటూ పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్షం ఈ పథకం మార్పు చేయడం విషయంలో మౌనం వహించడం అత్యంత దుర్మార్గం అన్నారు. తక్షణమే వీటిని కేంద్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వీటిని అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం( బికేయంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి సింగనమలనియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి అన్నగిరి పద్మావతి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శిడి పెదయ్య డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి జె మల్లికార్జున ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్మండల కార్యదర్శి గంగాధర, సహాయ కార్యదర్శులు చాపల రామాంజి, సుధాకర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ, పెద్ద పెద్దయ్య, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

## ఐసిడిఎస్ పీడీ అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

**- ఐసిడిఎస్ రాష్ట్ర డైరెక్టర్ కు ఫిర్యాదు చేసిన సాకే వినయ్ కుమార్**

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పీడీ ప్రమీల అవినీతి అక్రమాలు వేధింపులపై సమగ్ర విచారణ చేపట్టి ఆ శాఖను గాడిన పెట్టాలని బీఎస్పీ నాయకులు సాకే వినయ్ కుమార్ కోరారు. శనివారం గుంటూరులోని రాష్ట్ర ఐసిడిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ని తన కార్యాలయంలో కలిసి ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీల అవినీతి అక్రమాలపై ఆధారాలతో సహా అందజేసినట్లు రాష్ట్ర బహుజన సమాజ్ వాజ్ పార్టీ తరపున వినయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఐసీడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల కార్యాలయ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలు, సిడిపిఓ కార్యాలయాలు మరియు పథకాల అమలులో నిధుల వినియోగంపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని, పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు పూర్తిగా చేరకపోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొన్నదని తెలిపారు. నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరిపించి, అవసరమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్టేషనరీ సరఫరా, నిర్మాణ నిధులు మరియు ఇతర పథకాల కింద విడుదలైన నిధుల వినియోగంపై ఆడిట్ నిర్వహించి, ప్రభుత్వానికి నష్టం జరిగినట్లయితే రికవరీ చేసి, అవినీతికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూడా కోరారు.అలాగే ధర్మవరం కార్యాలయంలో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న నరేందర్ రెడ్డి పైన సస్పెన్షన్ డిస్మిస్ వేటు వేయాలని కోరారు. నరేందర్ రెడ్డి అవినీతి అక్రమాలకు పాల్పడడమే కాకుండా మహిళా ఉద్యోగులను పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడం సాక్ష్యాలతో సహా బయటపడ్డాయి అన్నారు. నరేందర్ రెడ్డిని బదిలీతో సరిపుచ్చకుండా ఉద్యోగం నుంచి డిస్మిస్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డైరెక్టర్ ఇచ్చిన వినతిపత్రంలో డిమాండ్ చేశారు. సత్య సాయి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్గా ప్రమీల బాధ్యతలు తీసుకున్న తర్వాత కిందిస్థాయి సిబ్బందిపై వేధింపులు గురిచేయడం తన మాట వినని వారిపై బదిలీలు, సస్పెన్షన్లు చేయించడం ద్వారా ఆమె పైశాచిక ఆనందం పొందుతున్నారని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. పీడీ ప్రమీలపై వస్తున్న అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆ శాఖ పూర్తిగా అవినీతిమయంలో కూరుకుపోయే ప్రమాదంలో ఉందని వారి పేర్కొన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డికి సత్య సాయి జిల్లా ఐసిడిఎస్ పై ఫిర్యాదు చేసిన వారిలో బి.ఎస్.పి పార్టీ రాష్ట్ర నాయకత్వం సభ్యులతో పాటు రాచర్ల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి కృషి
## చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు**

**సిసి రోడ్ల తో శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు..**



రామగిరి మేజర్ న్యూస్: గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అభివృద్ధికి కృషి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రామగిరి మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు పేర్కొన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ పరిధిలోని కొత్తగేరి గ్రామం ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగాసిమెంటు (సీసీ) రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీమతి పరిటాల సునీతమ్మ ను ఎస్సీ కాలనీ వాసులు కోరగానే, వారి అవసరాన్ని వెంటనే గుర్తించి ఎస్సీ కాలనీకి రూ.40 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగింది. శనివారం ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి అధికారికంగా పనులను ప్రారంభించారు. అడిగిన వెంటనే స్పందించి, ఎస్సీ కాలనీ ప్రజల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ ,సింగిల్ విండో అధ్యక్షులు ముత్యాలప్ప , మండల యువ నాయకులు లింగా శ్రీధర్ నాయుడు , నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు, లింగా శివానంద , చెరుకు రవి, రమణయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేసిన టిడిపి నాయకులు..



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. శనివారం రామగిరి మండల కేంద్రంలో టిడిపి నాయకులు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు విశ్వనాథ్, సింగిల్ విండో డైరెక్టర్ వై నాగరాజు, సురేష్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంబటి వ్యాఖ్యలపై
# భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

**అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం**

**- చంద్రబాబు నాయుడు కు బేషరత్తగా క్షమాపణ చెప్పాలి**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:**ముఖ్యమంత్రి చంద్రబాబుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబు ధర్మవరం తెలుగు తమ్ముళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి వ్యాఖ్యల నేపథ్యంలో టిడిపి నాయకులు గాంధీ విగ్రహం వద్ద ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. సభ్యత సంస్కారం అన్నది అంబటి రాంబాబుకు ఏ కోశానా లేదని ఏపీ సీడ్స్ రాష్ట్ర డూదేకుల సంఘం డైరెక్టర్లు కమతం కాటమయ్య రాళ్లపల్లి షరీఫ్ విమర్శించారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబుని, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించారన్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబసభ్యులైనా హర్షిస్తారా అని నిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీశైలం పురుషోత్తం గౌడ్, బొట్టు కృష్ణ, కేశగాళ్ళ శీనా, వెంకటలక్ష్మి, వంట రమేష్, బాబ్జి, బిబి స్వర్ణలత, జింకల రాజన్న, కిరోసిన్ పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అండ్ కో కుట్రలు : గోనుగుంట్ల భూషణ్



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్సీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ తీవ్రంగా ఖండించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా అంబటి వ్యాఖ్యలు ఉన్నాయని ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా ఆ పార్టీ నేతల్లో ఎలాంటి మార్పు లేదని భూషణ్ ధ్వజమెత్తారు. కమిషన్లకు కక్కుర్తి పడి పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసి, ఇంకా సిగ్గు లేకుండా బుకాయిస్తారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో గొడవలు రాజేసి శాంతి భద్రతలకు విఘాతం కల్పించేందుకు జగన్ అండ్ కో కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలు దుర్మార్గమని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యాఖ్యలు చేసిన వైఎస్సార్సీపీ సైకో నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా అంబటి రాంబాబును వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గోనుగుంట్ల భూషణ్ డిమాండ్ చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కుటుంబాలకు పెద్ద ఆసరా

**రామగిరి సింగిల్ విండో అధ్యక్షుడు బిల్లే ముత్యాలప్ప**



**రామగిరి మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కుటుంబాలకు పెద్ద ఆసరా అని రామగిరి సింగిల్ విండో అధ్యక్షుడు బిల్లే ముత్యాలప్ప పేర్కొన్నారు. శనివారం కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నిర్ణీత గడువు కంటే ఒక రోజు ముందుగానే పంపిణీ చేయడం విశేషం అని పేర్కొన్నారు.సాధారణంగా పెన్షన్ల పంపిణీ ప్రతి నెల 1వ తేదీన జరుగుతుంది. అయితే, లబ్ధిదారులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. శనివారం రామగిరి మండల లోని ఎంపిపల్లి పంచాయతీ గరి మేకలపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీని లబ్ధిదారుల ముంగిటకే చేరవేసే లక్ష్యంతో ఒక రోజు ముందుగానే పంపిణీ చేశారు.అలాగేసేవా దృక్పథం తో వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు నగదు సకాలంలో అందేలా చూడటం ప్రభుత్వ ఉద్దేశమని, ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం పట్ల స్థానిక లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం తమ కుటుంబాలకు పెద్ద ఆసరాగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి సత్యనారాయణ రాధాకృష్ణ ఎరుకల రామాంజనేయులు మీసాల సుబ్బరాయుడు కే రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిన భారీ ప్రమాదం..

**గుంతలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు..**
**60 మంది విద్యార్థులు సురక్షితం!..**





**రామగిరి మేజర్ న్యూస్ :** చెన్నె కొత్తపల్లి మండలంలోని ఒంటికొండ గ్రామం వద్ద ధర్మవరం వెళ్తున్న ప్రైవేట్ పాఠశాల బస్సు ప్రమాదానికి గురైంది. వంశీకృష్ణ నోబుల్ స్కూల్‌కు చెందిన బస్సు వెంకటంపల్లి నుండి ధర్మవరం వెళ్తుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో సుమారు 60 మంది విద్యార్థులు ఉన్నారు. బస్సు ఒక్కసారిగా గుంతలోకి వెళ్లడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. అయితే, అదృష్టవశాత్తు విద్యార్థులందరూ ఎటువంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకుని, తమ పిల్లలు క్షేమంగా ఉన్నారని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు

**అధికారుల సమీక్ష** ప్రమాద వార్త అందిన వెంటనే ఎస్‌ఐ సత్యనారాయణ, ఆర్టీవో రాణి ఘటనా స్థలానికి చేరుకున్నారు. . ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. బస్సు అదుపుతప్పడానికి గల కారణాలను ఆరా తీశారు.

## గుడంపల్లిలో ఘనంగా 'సివిల్ రైట్స్ డే'

**-అంటరానితనం సామాజిక జాడ్యం**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని గుడ్డంపల్లి గ్రామంలో శనివారం 'సివిల్ రైట్స్ డే' (పౌర హక్కుల దినోత్సవం) కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక ఆర్.డి.టి స్కూల్ ఆవరణలోని హరిజనవాడలో జరిగిన ఈ కార్యక్రమానికి తహసిల్దార్ భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట రంగారావు ముఖ్య అతిథులుగా హాజరై నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని, కుల వివక్షకు తావులేకుండా సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, అంటరానితనం వంటి సామాజిక దురాచారాలను రూపుమాపడానికి అందరూ కృషి చేయాలని కోరారు.మండల పరిషత్ అధికారి వెంకట రంగారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత చదువుల ద్వారా తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామస్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. పౌర హక్కుల చట్టాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. హరిజనవాడలోని స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ విన్నపాలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు , మహిళలు అధిపాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల గ్రంథాలయానికి తాటిమాకులపల్లికి చెందిన ఆధునిక రచయిత నరెద్దుల రాజారెడ్డి వంద సాహిత్య పుస్తకాలు వితరణ చేసారు. వివిధ కవులు కవయిత్రులు రాసిన సంపుటాలు సంకలనాలు సమీక్షకు కొన్ని రాగా పఠనానికి కొన్ని పంపండం జరిగిందన్నారు. పుస్తక సమీక్ష అనంతరం వాటిని వృథాగా పోనీయకుండా పాఠకులను దృష్టిలో పెట్టుకొని వారు చదవడానికి వీలుగా వివిధ ప్రక్రియలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయానికి ఇవ్వడం జరిగిందన్నారు. వాటిలో అక్షర స్వరాలు, నానీలు, రమణి శతకం, సాహిత్య విమర్శ, కంద పద్యాలు, బాలగేయాలు, మణిపూసలు, మైనార్టీ కవిత్వం, రకరకాల ప్రక్రియలతో కూడిన పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచడకోసం వితరణ చేసామన్నారు. ఇంతకు ముందు కూడా ఇదే గ్రంథాలయానికి అప్పటి కమిటీ మాధ్యమంగా వంద పుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. చదివిన పుస్తకాలు ఇలా వితరణ చేయడం వలన పదిమందికి ఉపయోగపడతాయని దీనిని ఆదర్శంగా తీసుకుంటారని భావించి వంద పుస్తకాలు వితరణ చేయడం జరిగిందని రచయిత నరెద్దుల తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీధర్, కమిటీ అధ్యక్షులు అన్నపూర్ణ, ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ శ్రీరాములు, సభ్యులు బైసాని శ్రీనివాస్ గుప్త, రమేష్ బాబు, బాషుసాహేబ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు దిష్టి బొమ్మ దగ్ధం

**చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నాయకుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు పై నిరసిస్తూ ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. బస్టాండ్ కూడలిలో దిష్టి బొమ్మను దగ్ధం చేస్తూ ఆయన కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి డైరెక్టర్ సోముశేఖర్ సర్పంచ్ సరోజ నాగే నాయక్, కార్యదర్శి నరేష్, పచ్చ అశోక్, నిమ్మల శ్రీధర్, సింగల్ విండో అధ్యక్షులు చంద్ర, రవి మోహన్, మహమ్మద్, గిరి, అజుము, వేణు గోపాల్ పాల్గొన్నారు.

## దళితులపై దాడులను సహించేది లేదు

**- ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి : బీఎస్పీ డిమాండ్**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** ధర్మవరం మండలం నడుమిగడ్డపల్లి గ్రామంలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారిపై బోయ సామాజిక వర్గానికి చెందిన దివాకర్ మరియు అతని కుటుంబ సభ్యులు వరుసగా కులదూషణలు, బెదిరింపులు, దాడులకు పాల్పడిన ఘటన అత్యంత దుర్మార్గమైనదని బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం నాడు నరసింహులు అనే ఎస్సీ మాదిగ యువకుడు దివాకర్ అంగడికి వెళ్లిన సందర్భంలో, గతంలో తీసుకున్న అప్పు విషయాన్ని కారణంగా చేసుకుని " కులం పేరుతో దూషిస్తూ డబ్బులు లేకుండా ఎందుకు వచ్చావు" అంటూ దాడి చేసినట్లు తెలిపారు. ఈ అవమానంతో మనోవేదనకు గురైన నరసింహులు తన అన్నకు విషయం చెప్పడంతో కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకున్నప్పటికీ, దివాకర్ మరియు అతని కుటుంబ సభ్యులు దాడులు కొనసాగించి, పెద్దల సమక్షంలోనూ కులదూషణలు చేశారని బాధితులు వాపోయారు. గ్రామ పెద్దలు జోక్యం చేసుకుని "ఒకే గ్రామం వాళ్లం" అంటూ సర్దిచెప్పడంతో ఆ రోజు విషయం తాత్కాలికంగా ముగిసిందని తెలిపారు. మళ్లీ శనివారం మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో, అరవింద్, శేఖర్ అనే బాధితులు గ్రామ రహదారిలో వెళ్తుండగా రోడ్డుపై కట్టెలు, బండరాళ్లు అడ్డం వేసి, రాడ్లు చేతబట్టి దివాకర్ మరియు అతని తల్లి రోడ్డుపై నిలబడి "చంపేస్తాం... చంపితే దిక్కెవరు?" అంటూ ప్రాణహానీ బెదిరింపులు చేశారని. బాధితులు వాపోయారు. దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని సాకే వినయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## నిరుద్యోగ యువతకు శిక్షణ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్‌పుట్టపర్తి అనంతపురం , సత్యసాయి జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, దుక్యో, ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి,ఇంటర్ ,డిగ్రీ ఐ.టీ.ఐ.డిప్లమా. చదివి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న 19సం" నుండి 26సం" మధ్య వయసు కలిగిన యువతి,యువకులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఏ, దూక్యూ ,వారి ఆధ్వర్యంలో సీడప్, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ వారి ద్వారా 90 రోజుల పాటు ఉచిత వసతి మరియు భోజన సదుపాయం , యూనిఫాం కల్పించి శిక్షణ ఇవ్వనున్నా మని, ఇందులో హోటల్ మేనేజ్ మెంట్ కోర్స్ తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్,సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్స్, కోర్సులో అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా శిక్షణ ఇచ్చి కోర్స్ పూర్తిచేసుకున్న సర్టిఫికేట్ తో పాటు ప్రముఖ ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమం లోహిత్ ట్రెనింగ్ సొల్యూషన్ ట్రెనింగ్ సెంటర్ అనంతపురం లో గల, బుక్కరాయసముద్రము సెంటర్ నందు ఫిబ్రవరి 3 నుండి శిక్షణ ప్రారంభించబడతాయని,ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో. సీడ్ ఆఫ్ డి ఆర్ డి ఏ -జాబ్స్ కో ఆర్డినేటర్. ఆంజనేయులు పాల్గొన్నారుమరిన్ని వివరాల కోసం క్రిందిమొబైల్ నెంబర్ నంబర్లను సంప్రదించాలని కోరారు. - 9676042701. 8074495608.

## మడకశిర మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ..



**మడకశిర రూరల్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పండుగల కొనసాగుతోంది ఫిబ్రవరి1తేదీ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందించారు ఇందులో భాగంగా సత్యసాయి జిల్లా మడకశిర మండలం లోని జక్కేపల్లి గుడ్డంపల్లి గ్రామాలలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్ లక్ష్మీనారాయణ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొని గ్రామాలలోని గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడం జరిగినది ఒకరోజు ముందే పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు సమయానికి పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మీనారాయణ తోపాటు మాజీ సర్పంచ్ నారాయణ గౌడ స్థానిక తెదేపా నాయకులు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:**-మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహారానికి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. పట్టణంలోని టీ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా "అంబటి రాంబాబు తక్షణం అరెస్టు చేయాలి" అంటూ నినాదాలు మార్మోగాయి. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- గొట్లూరు పిఎసిఎస్ చైర్మన్ మేకల రామాంజి**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగా ఒకటో తేదీకి ఒకరోజు ముందే పింఛన్ పంపిణీ చేస్తున్న ఘనత కూడా కూటమిదేనని గొట్లూరు పిఎసిఎస్ చైర్మన్ మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని వివిధ గ్రామాలలో మేకల రామాంజనేయులు, జంగం నరసింహులు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేకల రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో పేదల అభ్యున్నతి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి కష్టాల్లో చంద్రబాబు నాయుడు పాలు పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు సూరి తెలిపారు. ప్రభాత్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ, జగరాజు పల్లి, ఆర్ ప్రభాకర్ రెడ్డి సెక్రటరీ, పిఆర్డిఎస్ వారు ఫ్రాన్సిస్కో తమ్ము లవ్ ఇన్ యాక్షన్ మరియు సత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ వారి సహకారంతో పట్టణం లోని కెంపుల కన్వెన్షన్ హాల్, నందు ఆదివారం రోజున ఉచిత మెగా కంటి వైద్యం నిర్వహించబడును. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణతో నిర్వహించే వైద్య పరీక్షల్లో అవసరమైన వారికి, చుక్కల మందులు, కళ్ళ అద్దాలు, కాటరాక్ట్ ఆపరేషన్, బెంగళూరు మంజునాథ నేత్రాలయ నందు జరుగును. కావున ఈ అవకాశంను వినియోగించుకోవలసిందిగా ఆయన కోరారు.

# ఒకటవ తేది రాకముందే ఇంటి వద్దే పింఛన్ డబ్బు వస్తోంది

**ఇది సీఎం చంద్రబాబుకు పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి అన్న పరిటాల సునీత**
**పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**
**పలువురు టీడీపీ నాయకుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ**
**అభివృద్ధి, సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమన్న ఎమ్మెల్యే సునీత**



చెన్నేకొత్తపల్లి :(మేజర్ న్యూస్)ఒకటవ తేదీ రాకముందే ఇంటి వద్దకే పింఛన్ డబ్బు వస్తోందంటే.. పేదల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శనివారం ఆమె పలు ప్రాంతాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో స్వయంగా పాల్గొన్నారు. రామగిరి మండలం వెంకటాపురం, కనగానపల్లి మండలం బద్దలాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్తూ ఆమె పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పింఛన్ దారులతో మాట్లాడి ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రతి ఒక్కరి నుంచి దీనిపై హర్షం వ్యక్తమైంది. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూ రీ సర్వేలో తలెత్తిన సమస్యలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. అక్కడే ఉన్న తహసీల్దార్ తో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించారు. అలాగే గ్రామంలో 30 లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. గ్రామంలోని పెద్దమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం సమ ప్రాధాన్యతగా చూస్తోందన్నారు. సాధారణంగా ఒ?కటవ తేదీ ఆదివారం వస్తే.. 2వ తేదీ పింఛన్లు ఇవ్వచ్చని.. కానీ పేదలు ఒక్క రోజు కూడా పింఛన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి ఉండకూడదని 31వ తేదీనే పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్ దారుల విషయంలో చూపుతున్న శ్రద్ధ ఇది అన్నారు. పింఛన్ల పెంపుతో పాటు సూపర్ సిక్స్ పథకాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ.. 18నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఎమ్మెల్యే సునీత అన్నారు...

**తెదేపా నేతల కుటుంబాలకు ఎమ్మెల్యే సునీత పరామర్శ**

ఈ కార్యక్రమం తర్వాత గ్రామంలో తెదేపా కార్యకర్త చాకలి చంద్రశేఖర్ గత మూడు రోజుల కిందట అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యుల్ని పరామర్శించారు. చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి అధైర్యపడవద్దని.. తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన చాకలి కేశవ కొన్ని నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి కూడా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం చెన్నేకొత్తపల్లి మండలంలో కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటించారు. మేడాపురం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు పసల అద్దాల కొండన్న ధర్మవరం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత గ్రామానికి వెళ్లి కొండన్నభౌతిక ఖాయానికి తెలుగుదేశం పార్టీ జెండాతో, పూల మాలలతో నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామంలోని బావుల దగ్గర నివసిస్తున్న పసల కొండన్న గారు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు గత నెలలో అనారోగ్యంతో మరణించిన నీరుగంటి తిరుపాలప్ప గారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నామాల గ్రామానికి చెందిన పాళ్యం రామమూర్తి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి.. పింఛన్ సొమ్మును పంపిణీ చేయాలి

**- జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వృద్దులు, దివ్యాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి.. పింఛన్ సొమ్మును పంపిణీ చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సి. విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు.అనంతపురం అర్బన్ పరిధిలోని లెనిన్ నగర్ (టివి టవర్ వద్ద)లో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఒకటవతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, డబ్బులు ఏమైనా ఇచ్చారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. ఒకటవతేదీనే పెన్షన్ వస్తోందని, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, ఫిబ్రవరి ఒకటవతేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 31వ తేదీనే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ



సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో పద్మావతి అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద రూ.4 వేలను, ముత్యాలమ్మ అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద రూ. 4 వేలు, ఎం.అంజనప్పకు వికలాంగుల పెన్షన్ రూ. 6,000 కదిరి దాసు అనే లబ్ధిదారునికి డిఎంహెచ్ఓ పెన్షన్ రూ. 15 వేలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ వెంకటనాయుడు, జిఎస్డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎంపిడిఓ శ్రీధర్ రావు, పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్లను పంపిణీ చేసిన తెదేపా నాయకులు



రాప్తాడు మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో శనివారం ఉదయం సచివాలయ సిబ్బంది , తెదేపా నాయకులు మండల కన్వీనర్ పంపు కొండప్ప, జూటూరు రామకృష్ణ ఆధ్వర్యంలో లబ్దిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యవేక్షణలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయని త్వరలోనే నూతన పింఛన్లను కూడా పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని , అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శివ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముత్యాలమ్మ
# అమ్మవారి కావళ్ళు ఉత్సవాలు



**-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తెదేపా నాయకులు శ్రీనివాసులు**

రాప్తాడు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ప్రసన్నపల్లి పంచాయతీలో ఇందిరమ్మ కాలనీ వద్ద వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఆదెప్ప ఆధ్వర్యంలో శుక్రవారం నుండి కావళ్ళు ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా శనివారం ఉదయం ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో వేద పండితులచే గణపతి హోమం ,నవగ్రహ హోమం , మృత్యుంజయ హోమం, రుద్ర హోమం , దుర్గా హోమము , చండి సప్త సుతి హోమం , పూర్ణాహుతి మహా మంగళ హారతి కార్యక్రమాలను కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రసన్నయపల్లి తెదేపా నాయకులు పంచగల శ్రీనివాసులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అనంతరం వేద పండితులు తీర్థ ప్రసాదాలను ఆయనకు అందజేశారు అదేవిధంగా గ్రామ కమిటీ సభ్యుడు ఆదెప్ప మాట్లాడుతూ ప్రసన్నపల్లి గ్రామానికి చెందిన దేవా నాగిరెడ్డి ముత్యాలమ్మ అమ్మవారి పంచలోహ మూలవిరాట్ను నూతనంగా ప్రతిష్టిస్తున్నారని అందులో భాగంగానే ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవాలు జరుగుతున్నాయని అన్నారు ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామ పురవీధుల గుండా అమ్మవారి ఉత్సవ గ్రహాన్ని ఊరేగిస్తామని , ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాల్లో గ్రామస్తులు భక్తాతులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తాలలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

# ఎస్ఆర్ఐటి విద్యార్థులకు టీసీఎస్‌లో 103 ఉద్యోగాలు

**-క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఘన విజయం**
**- నాణ్యమైన విద్య విజయానికి సోపానం**
**- ఎస్ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి**




**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:**శ్రీనివాస రామానుజం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్.ఆర్.ఐ.టి) మరోసారి తన ప్రతిభను నిరూపించింది. తాజాగా నిర్వహించిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మొత్తం 103 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం సమీపంలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు.కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం మా గర్వకారణం. మా విద్యార్థులు టీసీఎస్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు.ఈ ఎంపికల్లో 24 మంది విద్యార్థులు టీసీఎస్ డిజిటల్ విభాగంలో ఎంపికై రూ.7.09 లక్షల వార్షిక వేతనం (సిటీసీ) పొందనున్నారని తెలిపారు. అలాగే 79 మంది విద్యార్థులు టీసీఎస్ నింజా విభాగంలో ఎంపికై రూ.3.45 లక్షల వార్షిక వేతనం (సిటీసీ) సాధించారని వివరించారు.గత పది సంవత్సరాలుగా కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి సంవత్సరం ప్రముఖ సంస్థల్లో విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో చేరితే విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో కలిగించేలా కళాశాల ముందుకు సాగుతోందని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ మాట్లాడుతూ, ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ విభాగం నిరంతర కృషి ఫలితంగానే విద్యార్థులు ఈ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు సాధించారని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో మరింత ఎక్కువ ప్లేస్‌మెంట్లు సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ మాట్లాడుతూ, ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ విభాగం నిరంతర కృషి ఫలితంగానే విద్యార్థులు ఈ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు సాధించారని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో మరింత ఎక్కువ ప్లేస్‌మెంట్లు సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ విజయానికి కృషి చేసిన కళాశాల అధ్యాపకులు, ప్లేస్‌మెంట్స్ అధికారులకు కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి నేతలు









**శింగనమల,మేజర్ న్యూస్** :శింగనమల మండలం నాగులగుడ్డం తండా గ్రామంలో లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు,ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ డబ్బును అందజేశారు.సమస్యలు ఏకరువైన చోటుకు వెళ్లిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నాగులగుడ్డం తండాలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధికి ఆదేశాలు జారీ చేశారు.అభివృద్ధి జరిగిన ప్రాంతాలకు ఏ ఎమ్మెల్యే అయినా వెళ్తారు. కానీ సమస్యలతో సతమతమవుతున్న ప్రాంతాలకు వెళ్ళి, అక్కడి ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకునే ప్రజాప్రతినిధులు చాలా అరుదు అన్నారు.

అలాంటి సమస్యాత్మక ప్రాంతమైన తండాకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్వయంగా పర్యటించి, అక్కడి ప్రజల సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. ప్రజలతో పాటు సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి, సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు ప్రారంభించాల్సిందిగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలు,అధికారుల మధ్య సమన్వయం సాధిస్తూ, బలమైన సంకల్పంతో నాగులగుడ్డం తండా అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముందుకు సాగుతున్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యంగా పనిచేస్తున్న ఆమె చొరవకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.నాగులగుడ్డం తండాలో దర్తీ ఆబా జనజాతీయ గ్రామోత్కర్ష అభియాన్ పథకం క్రింద చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరించారు.

నూతన పంచాయతీ భవనంకు 35 లక్షలు,నూతన హెల్త్ సెంటర్ 32 లక్షలు,తాగునీటి సదుపాయం కోసం బోరు,మోటార్ 5 లక్షలు పూర్తి అయింది.జల్ జీవన్ మిషన్ గ్రాంట్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అంచనా వ్యయం 24 లక్షలు,నూతన సీసీ రోడ్లు 53 లక్షలు మంజూరు చేశామన్నారు.గోకులం షెడ్లు 12.27 లక్షలతో పూర్తి చేశామన్నారు.పియంఎవై హౌసింగ్ క్రింద 79 ఇళ్లు మంజూరు చేశామన్నారు.ఆర్డీయస్ స్కీం ఎలక్ట్రిసిటీ సప్లై కోసం 351 ఇళ్లకు 69.81 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు.351 ఇళ్లకు సోలార్ ఎలక్ట్రిసిటీ,509 మందికి సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్,6 కుటుంబాలకు ఎల్పీజీ కనెక్షన్లు మంజూరు చేశామని తెలిపారు.అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనానికి 10 లక్షలు కేటాయించామని,విద్య, హాస్టల్ వసతుల కోసం 9.65 లక్షలు కేటాయించామని అన్ని అభివృద్ధి పనులు దర్తీ ఆబా జనజాతీయ గ్రామోత్కర్ష అభియాన్ పథకం కింద శాంక్షన్ కావడం గమనార్హం.

జిల్లాలో కేవలం మూడు తండాలకు మాత్రమే ఈ స్కీమ్ కింద అభివృద్ధి పనులు మంజూరు కాగా శింగనమల నియోజకవర్గం నుంచి నాగులగుడ్డం తండా ఎంపిక కావడం విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ ,తహశీల్దార్ శేషారెడ్డి,పీఆర్ డీఈ కృష్ణజ్యోతి,ఎపీఓ భాగ్యలక్ష్మి, సీడీపీఓ చల్లా లలిత, టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతీ నాయుడు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్,రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి,రాష్ట్ర నాయిబ్రాహ్మణ డైరెక్టర్ ఆదినారాయణ,సింగల్ విండో ఛైర్మెన్ గుర్రం లక్ష్మి నారాయణ,ఆయకట్టు ఛైర్మెన్ మాజీ జెడ్పిటిసి శాలిని దొర,సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి,చితంబరి దొర, ఉల్లికల్లు రంగారెడ్డి,బండి పరుశు రామ్ ,పట్నం నాగేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతున్న పింఛన్ : కాలవ భరత్

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ శనివారం గుమ్మగట్ట మండలం భూపసముద్రం గ్రామంలో ఎన్టీఆర్ బరోసా పథకం పింఛన్లు పంపిణీ చేసిన కాలువ భరత్ , మండల కన్వీనర్ కాలువ సన్నన్న, గిరిమల్లప్ప, బేలోడు సంజీవ,సచివా లయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ అటు సమాజంలో ఇటు కుటుంబంలోనూ పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతోందని అన్నారు. శనివారం గుమ్మగట్ట మండలం, భూప సముద్రం గ్రామంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. అదనంగా పేదలకు అందుతుందన్నారు. ప్రతినెల ఇవ్వటం జరుగుతొందన్నారు. వితంతువులకు, దివ్యాంగుల కు, మంచిబడిన అస్వస్థులకు ఈ సొమ్ము అందిస్తున్నట్లు వివరిం చారు. . లబ్దిదారులకు ప్రతినెల ఇంటి వద్దకే వెళ్ళి అందజేయడం జరుగుతోందన్నారు. ఒకవేళ ఒకటో తేదీ ఆదివారం వస్తే 31వ తేదీ శనివారం ఒకరోజు ముందే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో కొలువుదీరిన ఎన్డీఏ కూటమి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కాలు శ్రీనివా సులు, మరియు తనయుడు కాలువ భరత్ కు



పేదల ఆశీస్సులు, బడుగు, బలహీన వర్గాల ఆదరాభిమానాలు చిరకాలం దండిగా, మెండుగా ఉంటాయని తాను బలంగా విశ్వసిస్తునానన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ భరత్ , మండల కన్వీనర్ కాలువ సన్నన్న, గిరిమలప్ప, బేలోడు సంజీవ , పై దొడ్డి రాజు, వన్నూరు స్వామి, డీలర్ సత్తి,సచివాలయం సిబ్బంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## భర్త చనిపోయిన వెంటనే భార్యకు పింఛను

పరిగి మేజర్ న్యూస్ :పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే మరుసటి నెలలోనే భార్యకు ఆ పింఛను సొమ్మును అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇది ఒంటరి మహిళలకు కొండంత అండగా నిలుస్తోంది.పరిగి మండలం కోడిగెనహళ్లి పంచాయతీ పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం డీపీ నాగభూషణం మరణించిగా భార్య సుశీలమ్మ కు ఒక్క నెలకే రాష్ట్ర మంత్రి సవితమ్మ గారి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ బరోసా పెన్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా కార్యదర్శి డిఎన్ ప్రవీణ్ రెడ్డి మరియు జుల రెడ్డి, అక్కులప్ప, శివప్ప, అశోక్, వెంకటేష్ మరియు సచివాలయ



సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు...

# అంబటి రాంబాబు వెంటనే క్షమాపణలు చెప్పాలి

**- లేకపోతే తెలుగు మహిళలు ఊరుకోరు**

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ హెచ్చరిక**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి చంద్రబాబుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబుని ఎవరూ ఒక మనిషిలా చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్యం చేశారు. అంబటి వ్యాఖ్యల నేపథ్యంలో శనివారం నగరంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ సభ్యత, సంస్కారం అన్నవి ఏ కోశానా రాంబాబుకు లేనట్టు కనిపిస్తున్నాయన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు ని, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించారన్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబసభ్యులైనా హర్షిస్తారా అని నిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని.. లేదంటే రాష్ట్రంలో తెలుగు మహిళలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మట్టి తరలింపునకు అనుమతులు తప్పని సరి

**- మైనర్ ఇరిగేషన్ డీఈ గీతాలక్ష్మి**



రాయదుర్గం, మేజర్ న్యూస్: చెరువుల్లో పూడిక తీత లేదా, పొలాలకు మట్టిని తరలించుకోవాలన్నా ముందస్తుగా రెవెన్యూ లేదా మైనర్ ఇరిగేషన్ అధికారులతో తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని మైనర్ ఇరిగేషన్ డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) గీతా లక్ష్మి తెలియజేశారు. ఈ మేరకు ఆమె శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అనుమతులు తీసుకోకుండా చెరువుల్లో మట్టిని తవ్వడం గాని, తరలించడం గాని చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. తరలించే వాహనాలను సీజ్ చేయించి, కేసులు పెట్టిస్తామన్నారు. కావున రైతులు గాని, ఇతర అత్యవసర సొంత పనులకోసం చెరువు మట్టి కావాల్సిన వారు గాని రాయదుర్గం పట్టణంలో ఉన్న మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో సంప్రదించి , అనుమతులు తీసుకోవాలని ఆమె సూచించారు.

# లక్ష్మీబాయి కుటుంబాన్ని పరామర్శించి,

# రూ.50వేలు ఆర్థిక సాయం అందించిన తలారి రంగయ్య



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని చాపిరి తాండాకు చెందిన లక్ష్మీబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ తలారి రంగయ్య తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శనివారం బాధిత కుటుంబాన్ని ఆయన స్వయంగా పరామర్శించి, తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను ఓదార్చారు. యువతి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ అవసరాల నిమిత్తం 50 వేల రూపాయలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్టి నారాయణ, పట్టణ రూరల్ కన్వీనర్ గోళ్ల సూరి, బ్రహ్మసముద్రం,కన్వినర్లు ఎమ్మెస్ రాయుడు, చంద్రశేఖర్ రెడ్డి స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఈ- పంట నమోదు చేసుకోండి

**-కంది కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి రవి**



రాప్తాడు మేజర్ న్యూస్ :రబీలో పంటలు సాగు చేసిన ప్రతి రైతు ఈ -పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రవి రైతులకు సూచించారు . శనివారం మండల పరిధిలోని గంగలకుంట గ్రామంలో వ్యవసాయ పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 26 సంవత్సరానికి సంబంధించి రబీలో పంట సాగు చేసిన రైతులు ఈ క్రాఫ్ట్ బుకింగ్ చేసుకోవాలని ఫిబ్రవరి 20వ తేదీ వరకు రైతులకు ఈ పంట నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని రైతులకు ఆయన సూచించారు. అనంతరం రాముని పల్లి వద్ద ఉన్న కందుల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కందుల నాణ్యతను పరిశీలించారు అదేవిధంగా రైతులకు ఎన్ని రోజులకు నగదు జమ అవుతుందో అని వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ జిల్లా అధికారి పేర్నేశ్వరి వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లత్తవరం తండాలో స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందిస్తే వ్యాధి త్వరలో నయమవుతుందని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ తెలిపారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో మండలంలోని లత్తవరం తండాలో శనివారం గ్రామస్తులకు కుష్టి వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ మాట్లాడుతూ పూర్వజన్మలో పాపం చేస్తే కుష్టు వ్యాధి వస్తుందనడం ఒక మూఢనమ్మకమని, కుష్టి వ్యాధి ఎవరికైనా రావచ్చని, ఈ వ్యాధి మైకో బ్యాక్టీరియల్ లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వస్తుందని ప్రజలకు గుర్తు చేశారు. చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, దీర్ఘకాలికంగా మానని పుండ్లు, కనుబొమ్మలు, కనురెప్పలపై ఉన్న వెంట్రుకలు రాలిపోవడం, ముఖంపై గుడిపెల లాంటి నిర్మాణాలు, ముఖ్యంగా చెవులపై ఏర్పడడం, ముఖంపై నూనె రాసినట్టు ఉండడం, ముక్కు అణిగి ఉండడం, చెప్పులు ధరించలేకపోవడం, ఏ వస్తువులైన గట్టిగా పట్టుకోకపోవడం లాంటివి కుష్టు వ్యాధి లక్షణాలుగా తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్ను సంప్రదించి సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని చెప్పారు. కుష్టి వ్యాధి మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. వ్యాధి రకాన్ని బట్టి ఆరు నెలలు, లేదా ఏడాది పాటు క్రమం తప్పకుండా బహుళ ఔషధ చికిత్స తీసుకుంటే ఈ వ్యాధి త్వరగా నయం అవుతుందని తెలిపారు. కుష్టు వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బి అరుణ కుమారి, ఆరోగ్య సహాయకులు ఎం. ప్రసాద్ రావు, ఎం ఎల్ హెచ్ పి పవన్ కళ్యాణ్, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెదేపా నాయకులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు టీడీపీ నాయకులు మండల జాయింట్ సెక్రెటరీ తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ పరమేశప్ప, బంక పరమేష్, పంచర్ గంగన్న, తదితరులు సచివాలయ సిబ్బంది సురేష్ రెడ్డి తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ నగదును అందించారు.

# పూలమాలవేసి నివాళులర్పించిన టిడిపి నాయకులు



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మండల కన్వీనర్ కాలువ సన్నన్న

గుమ్మగట్ట , మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీ రంగసముద్రం గ్రామంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, భార్య స్వర్గీయులైన ఈవిషయం తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న, బేలోడు సంజీవ, టిడిపి నాయకుల, సభ్యులు, మిత్రులతో కలిసి, భౌతికకాయాలకు పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఆమె మరణ మాకు ఎంతో బాధ కలిగిస్తుందని ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కాలువ సన్నన్న మృతుల కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి మనోధైర్యం కల్పించి తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటుందని ఆయన తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సన్నన్న, బేలోడు సంజీవ, గిరిమలప్ప,పై దొడ్డి రాజు , సర్పంచ్ రేవన్న, నాగరాజు, రామచంద్ర రెడ్డి,మండల టిడిపి నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం





## గోవింద నామంతో మార్మోగిన విప్రమలై కొండలు

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: భారీ సంఖ్యలో హాజరైన భక్తులు రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్ర మలై లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం అత్యంత కమనీయంగా జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీ రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం స్వామి వేద పండితులు హరిప్రసాద్ భరద్వాజ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి సమేత నరసింహ స్వామికి సుప్రభాత సేవ నిత్యారాధన పుష్పాలంకరణ నైవేద్య పూజలు గావించారు అనంతరం మహా మంగళహారతి. అనంతరం 11 గంటల 15 నిమిషాల నుండి 11:45 వరకు శ్రీవారి కల్యాణోత్సవం వేద పండితులు వేదమంత్రోచ్చరణతో సన్నాయి మేళాలు వాయిస్తుండగా అత్యంత కమనీయంగా కళ్యాణం జరిగింది దీంతోపాటు 6 పేద జంటల కు ఉచిత వివాహాలు కూడా నిర్వహించారు ఉచిత వివాహాలకు దాతలు పేర్మికి కుటుంబ సభ్యులు దండే విశ్వరాజు సుశీలమ్మ కే సత్యనారాయణ దొబ్బిడి మంజుల వెంకటేశులు సురేష్ గార్మెంట్స్ వారి సహకారంతో ఉచిత కల్యాణ ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించారు **20వ సంవత్సరం మాలాదరణ :** బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి కల్యాణ సోము పురస్కరించుకొని 45 మంది భక్తులు స్వామివారి మాలా దీక్షను స్వీకరించారు. దీక్ష మాలాధారణ స్వాములకు పలువురు విజయ్ కుమార్ మలాదరణ బట్టలు తులసి మాలలు అందించారు కళ్యాణోత్సవం అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గారించారు భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.ఎన్.టి. తిప్పేస్వామి ఉపాధ్యక్షుడు ధర్మన్న కోశాధికారి జిఎం నరసింహులు ఉప కోశాధికారి జి సత్యనారాయణ కార్యదర్శి జి గురు రాఘవేంద్రప్రసాద్ అకౌంటెంట్ శ్రీ వెంకటేశులు ప్రచార కార్యదర్శి కమలాక్షుడు కమిటీ సభ్యులు చిన్న తిప్పే స్వామి ఆనంద్ రెడ్డి రామరెడ్డి గుర్నాథ్ రెడ్డి వెంకట్ రెడ్డి గోపాల్ రెడ్డి కరెంటు నరసింహులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ నెయ్యి లో
# జంతువుల కొవ్వు లేదు

**- సీబీఐ సిట్ సుప్రీంకోర్టుకు నివేధిక..**

**-చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసమే దుష్ప్రచారం.**

**-సిట్ ఛార్జ్ షీట్ సూచక నోరెత్తని చంద్రబాబు ,పవన్ కళ్యాణ్.**

మడకశిర మేజర్ న్యూస్: ఈ రాష్ట్రంలో 40% పైగా ఓటు శాతం పొందిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయి రెండు మూడు నెలల్లోనే ప్రజల పక్షాన పోరాడుతున్నందున నేరుగా ఎదుర్కొనే చేతగాక ఇలాంటి నీచాతి నీచమైన విష సంస్కృతికి బీజం వేసినటువంటి కూటమి నాయకులు హిందువుల మనోభావాలు గాయపర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, – శ్రీ వారి భక్తులందరికీ వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వైయస్ఆర్సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మాని నిపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి నాయకులు .చేసిన తప్పుకు క్షమాపణ చెప్పాల్సింది పోయి అడ్డంగా మాట్లాడడం సరికాదన్నారు..కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారు.



తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్రమైన తిరుమల లడ్డులో ఎటువంటి జంతువుల కొవ్వులు కలపలేదని సీబీఐ సీట్ కోర్టుకి ఇచ్చిన నివేదికలో పొందు పరిచిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి లోకేష్ కి మంచి బుద్ధి ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామి వారికి పాప ప్రక్షాళన కలగాలన్నారు. తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జ్ షీట్లో స్పష్టం చేయడం జరిగిందన్నారు.. ఏది ఏమైనా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసినందుకు ఈ కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆ శ్రీవారిని కోరుకుంటున్నామని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి





## బైక్ ర్యాలీ నిర్వహించిన ఎస్ఐ శివ

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జాతీయ రహదారి మాస ఉత్సవాలలో భాగంగా బెలుగుప్ప గ్రామంలో ఎస్సై శివ ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత నియమాలను పాటించడం, హెల్మెట్, సీటు బెల్టు వినియోగం, మద్యం సేవించి వాహనశీ నడపకూడదని అంశాలపై వాహందారులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని. యువత రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్లో వాలంటరీ గా సేవలు అందించిన గుండ్లపల్లి గ్రామానికి చెందిన చికెన్ రాజేష్ మరియు శిర్పి గ్రామానికి చెందిన నాగభూషణలకు ఎస్ఐ శివ హెల్మెట్ అందించి ప్రోత్సహించడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, ఏ ఎస్ ఐ కృష్ణమూర్తి, పోలీసులు నాగరాజు, నాగభూషణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానిది పేదల సంక్షేమ ప్రభుత్వం

**పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి.**



కొత్త చెరువు, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వానిది పేదల సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండలం మైలసముద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కిలారీ శ్రీనాథ్ ,టీడీపీ జిల్లా రైతు సంఘం నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు హాజరై పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెల 1న గ్రామాల్లో పేదలకు పింఛన్లు పండుగ వాతావరణం వస్తోందని పేర్కొన్నారు. సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనకు నిదర్శనం అన్నారు. దేశ అభివృద్ధికి ,ఏపీ ప్రగతికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని,సీఎం చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 19 లోగా అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

**- ఆన్లైన్ దరఖాస్తుల్లో తప్పులను సరి చేసేందుకు ఎడిట్ ఆప్షన్ అవకాశం**

**- ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి కే. జయలక్ష్మి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 16 అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో నూతన ప్రవేశాలకు రూ.100 దరఖాస్తు రుసుముతో హెచ్ టిటిపిఎస్. ఏపీ బ్రాగ్ సెట్. ఏపీసిఎఫ్ఎస్. ఇన్ ద్వారా జనవరి 20 నుండి ఫిబ్రవరి 19 వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి కే. జయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సీట్ల కేటాయింపు రిజర్వేషన్లు ఆధారంగా ఎస్సీ కేటగిరి 1కు 5 శాతం , క్యాటగిరి 2కు 32.5 శాతం, క్యాటగిరి 3కు 37.5 శాతం, ఎస్టీలకు 4 నాలుగు శాతం, బిసి క్యాటగిరి సి కు 11 శాతం, బీసీలకు 5 శాతం, ఓసీలకు 3 శాతం రిజర్వేషన్లు ఆధారంగా రాష్ట్ర అంబేద్కర్ గురుకుల సొసైటీ కార్యాలయం నుంచి విద్యార్థుల సీట్ల ఎంపిక జరుగుతుందని కన్వీనర్ జయలక్ష్మి తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి 10 తరగతి వరకు ప్రస్తుతానికి అమ్మాయిలకు ఖాళీ సీట్లు లేవని,10 వ తరగతిలో బాలురకు మాత్రమే రొల్ల పాఠశాలలో ఎస్సీ క్యాటగిరి 3లో 16 సీట్లు, ఎస్టీలకు 2, ఓసీలకు 2 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. 6,7,8,9 తరగతులలో ఉమ్మడి అనంత జిల్లాలో ఎక్కడ ఖాళీ సీట్లు లేవని, వేరే జిల్లాలలో సీట్లు కావాలంటే దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత వయస్సు ఆధారంగా వెబ్ సైట్లో సరిచూసుకొని దరఖాస్తు చేసుకోవాలని సమన్వయ అధికారి తెలిపారు.

**ఆన్లైన్ దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకునేందుకు ఎడిట్ ఆప్షన్**

అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే సమయంలో.. ఏవైనా తప్పులు దొర్లి ఉంటే.. సరి చేసేందుకు.. ప్రస్తుతం ఎడిట్ ఆప్షన్ అవకాశాన్ని కల్పించారని విద్యార్థులు గమనించి సరిచేసుకోవాలని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి కే జయలక్ష్మి తెలియజేశారు. ఎడిట్ చేసుకునేటప్పుడు.. దరఖాస్తు సమయంలో.. ఏ సెల్ నెంబర్ ఇచ్చారో... ఆ నెంబర్ కు ఓటీపీ నెంబర్ వస్తుందని, వాటి ద్వారా మాత్రమే దరఖాస్తు ఎడిట్ చేసుకోవచ్చునని ఆమె తెలియజేశారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఐఏఎస్ అధికారి...



లేపాక్షి మేజర్ న్యూస్ :- ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయాన్ని త్రిపురా క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి సోనల్ గోయల్ శనివారం నాడు ఆలయాన్ని సందర్శించారు . ఈ సందర్భంగా ఆమెకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలకడం జరిగింది .ఆ తర్వాత గైడ్ ద్వారా ఆలయ విశిష్టత గురించి తెలియజేశారు.అనంతరం ఆలయంలోని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. చివరగా ఆలయ మర్యాదలతో ఆమెను ఈవో నరసింహా మూర్తి , తహసిల్దార్ సౌజన్యలక్ష్మి , సత్కరించడం జరిగింది , ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రమీల , అర్చకులు శ్రీనివాసులు గైడ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## సిరివరంలో ఘనంగా జ్యోతుల మహోత్సవం..



లేపాక్షి మేజర్ న్యూస్ : మండల పరిధి లో గల సిరివరం గ్రామంలో శనివారం జ్యోతుల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉపవాస దీక్షలతో ఈ జ్యోతుల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం వారి వారి ఇళ్ల వద్ద నుంచి కోడి రంగనాథ స్వామి ఆలయం వరకు వీధుల గుండా జ్యోతులను తీసుకు వెళ్లడం జరిగింది.ఆ తర్వాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు , ఆలయంలోని దేవత మూర్తులకు ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది , ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంజు, సాలెహ, సజ్జగంటప్ప, తిప్పన , గ్రామ తలారులు పాల్గొనడం జరిగింది. ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఆలయంలోని ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించి 11 గంటలకు రథోత్సవం పై అధిరోహించి రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# మతాలకు అతీతంగా పూజలు చేసిన ముస్లిం సోదరులు





## పట్టాభిరాముడికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

### కులాలకు అతీతంగా పట్టాభిరామ స్వామి సేవలకు అంకితం చేసిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : గత వారం నుండి పట్టణంలోని పట్టాభిరామ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ చౌదరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు. పట్టాభిరామస్వామి ఆలయంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు స్వామివారికి పట్ట వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ పూరవీధుల్లో కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం సోదరులు కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు పట్టణ ప్రజలు హిందూ ముస్లిం సోదరులు కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో సంతోషం వ్యక్తపరిచారు. ఆలయ ప్రాంగణంలో అర్చకులు గత వారం నుండి ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణ ప్రజలను భక్తిని శ్రద్ధలతో ఆలయ కమిటీ చైర్మన్ అవినాష్ ఈ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణమని చైర్మన్ ను ఎమ్మెల్యే కొనియాడారు. వచ్చే సంవత్సరానికి మరింత పెద్ద సంఖ్యల బ్రహ్మోత్సవాలు జరుపుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. స్వామివారి నైవేద్యం కోసం 100కేజీలు నెయ్యిని అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో అనేక పుష్పగుచ్చాలతో ఆలయాన్ని రూపురేఖలు మార్చిన ఆలయ కమిటీ చైర్మన్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిన్న జరిగిన ముగ్గులు పోటీలు విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవిబాబు, కళ్యాణ వైస్ చైర్మన్ గోపి, మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్, వైపి రమేష్, టిడిపి నాయకులు ప్రజలు ముస్లిం సోదరులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## అంబటి రాంబాబు వ్యాఖ్యలు కుసంస్కారానికి నిదర్శనం

### టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ ఆగ్రహం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసిపి నాయకులు అంబటి రాంబాబు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు బేషరతు గా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.వైసీపీ నేతల సంస్కారానికి ఆపార్టీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని.. అనంతరం జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం ఉపాధ్యక్షుడు మరియు సీనియర్ తెలుగుదేశం నాయకుడు బండి ఆదినారాయణ అన్నారు. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు ని తీవ్రంగా దూషించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు కాస్తయినా సభ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. ఆయన గతంలో కూడా అనేక వివాదస్పద వ్యాఖ్యలు చేశారని.. అందుకే ఆ పార్టీని అదఃపాతాళానికి తొక్కేసి ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఇంకా మారలేదన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి, వయసులో అంత పెద్ద వ్యక్తి గురించి ఎలా మాట్లాడుతారని నిలదీశారు. ఇప్పటికైనా ఆయన సీఎం చంద్రబాబు కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే టీడీపీ శ్రేణులుగా తాము ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. పోలీసులు కూడా ఆయన చేసిన వ్యాఖ్యల మీద సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బండి ఆదినారాయణ తెలిపారు.



## ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని శనివారం సామాజిక నిరాహార దీక్ష గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సామాజిక దీక్షలు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాల స్వామి మాట్లాడుతూ భారతదేశంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అనేది ఉపాధి కూలీలకు హక్కు లాంటిది. గ్రామీణ ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలి కూలి రేట్లు పెంచాలి జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిబంధనలను నిర్వీర్యం చేస్తూ పనిదినాలు తగ్గిస్తూ బిల్లులు చెల్లింపులు ఆలస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం పథకాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కుట్ర చేస్తుందని విమర్శించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రాంజీ అనే విధానాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయా లని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక దీక్షలో సోమందేపల్లి సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, అఖిల భారత మహి ళా సంఘం జిల్లా నాయకురాలు అంజనమ్మ, పెనుగొండ సిపిఐ సహాయ కార్యదర్శి మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిమ్మయ్య, సుజాతమ్మ, నారాయణ, నాగప్ప పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్ ను తొలగించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మకు ఏఐఎస్ ఏ నాయకులు వినతి



సోమందేపల్లి, మేజర్ న్యూస్: పెనుకొండ బిసి ప్రభుత్వ బాలికల కళాశాల హాస్టల్ వార్డెన్ ఉషారాణిని తొలగించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు ఏఐఎస్ఏ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెనుకొండ డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం, నాణ్యమైన ఆహారం పెట్టలేదన్నారు. విద్యార్థులు అడిగితే, వార్డెన్ బెదిరింపులు పాల్పడడం, విద్యార్థినులను ఇంటికి పంపడం చేస్తోందని ఆరోపించారు. వార్డెన్ ఉషారాణి విద్యార్థినులతో శనివారం రోజు బలవంతంగా కోడిగుడ్లు మేము తినము అని లెటర్ రాయించుకొని సంతకాలు తీసుకుందని తెలిపారు.వార్డెన్ హాస్టల్లో విద్యార్థి నిలకు అందుబాటులో ఉండకుండా ధర్మవరం నుండి పెనుకొండకు వెళ్లి రావడం వల్ల విద్యార్థినిలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 38 మంది విద్యార్థినిలకు కేవలం 1 కేజీ చికెన్ మాత్రమే తెచ్చి వంట చేయడం, కుళ్లిపోయిన కూరగాయలతో వంటలు చేయడం, బియ్యాన్ని బయటకు తరలిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ విధంగా హాస్టల్ సరుకులను వార్డెన్ గారే స్వాహా చేస్తున్నారనే, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అందువల్ల, పై అంశాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, హాస్టల్ విద్యార్థినిలకు న్యాయం చేసి హాస్టల్ భవిష్యత్తును కాపాడాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పునీత్,గణేష్,సాయి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పంపిణి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో గల పారిశుద్ధ్య కార్మికులకు



తోపుడు బండ్లు ట్రైసైకిల్లు, చెత్త సేకరణ బకెట్లు, విజిల్స్ మైకులు, తదితర సామాగ్రిని సర్పంచ్ పంచరత్నమ్మ, ఈవో ఆర్డి బాబురావు, కార్యదర్శి నరేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు కృషివలనే గ్రామంలో పరిశుభ్రత సాధ్యమని, గ్రామ శ్రేయస్సుకు కృషి చేస్తున్న పలువురిని అధికారులు అభినందించారు.

## జె.ఎన్.టి.యూలో ముగిసిన రహదారి భద్రత మాసోత్సవాలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం కళాశాల ఆడిటోరియం లో జనవరి ఒకటో తేదీ నుంచి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు జరిగిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జె.ఎన్.టి.యూ. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమామాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. మితిమీరిన వేగము ప్రాణాలకు ప్రమాదమని అందుకే వాహనాన్ని అతివేగంగా నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు రహదారి నియమావళి పాటించితే ప్రమాదాలు చాలా వరకు తగ్గే అవకాశముందని తెలిపారు. ముఖ్యంగా వాహనములు నడిపేటప్పుడు మొబైల్ పోన్ లో మాట్లాడడం చేయరాదని, ట్రిపుల్ రైడింగ్ వెళ్లరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు సీటు బెల్టు ను ధరించాలని, స్కూల్లు, కాలేజీల దగ్గర వేగాన్ని తగ్గించి వాహనాలను నడపాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి స్వయంగా విద్యార్థులు, అధ్యాపకుల అందరితో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి స్ఫూర్తిదాయకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన వీర్రాజు డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ అనంతపురము వారు మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని, హెల్మెట్ ను తప్పని సరిగా ధరించాలని, వ్యతి రేక దిశల ప్రయాణం చేయకూడదని ఆయన సూచనలు ఇచ్చారు. మద్యం సేవించి వాహనం నడిపిన యెడల మోటర్ వాహన చట్టం 185 సెక్షన్ ప్రకారం 6 నెలల వరకు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. ముఖ్యంగా భావి



భారత పౌరులైన విద్యార్థులు దేశానికి మాణిక్యాలని, మీరు వాహనములను నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్టీవో సురేష్ నాయుడు మాట్లాడుతూ.. అతివేగం ప్రమాదాలకి ముఖ్య కారణమని, ప్రతి ఒక్కరు రహదారి నియమావళి పాటించితే ప్రమాదాలు చాలా వరకు తగ్గే అవకాశముందని తెలిపారు వేగం కన్నా ప్రాణం ముఖ్యమని, ప్రాణం ఎంతో విలువైనదని తెలిపారు. రహదారి భద్రత కేవలం నినాదం కారాదు, అది మన జీవన విధానం కావాలని తెలిపారు. మీరు వాహనములను నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని అందరికి కోరారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి అధ్యక్షృత వహించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య దిలీప్ కుమార్, ఆచార్య కె. మాధవి, రోడ్డు భద్రతా సిబ్బంది మనోహర్ రెడ్డి, (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ) సునీత, సునీల్, కుమారి లహరి, భోధన, భోధనేతర సిబ్బంది, రోడ్డు భద్రత సిబ్బంది, పెద్ద సంఖ్యా లో విద్యార్థులు పాల్గొన్నారు.






## ప్రజలకు మంచి చేయడమే లక్ష్యం
### ప్రజా దర్బార్లో ఎమ్మెల్యే కందికుంట

నల్లచెరువు, మేజర్ న్యూస్ : ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వలక్ష్యమని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కే.పూల కుంట గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముఖ్య అదితిగా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ విచ్చేశారు. కన్వీనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో నాయకులు, అధికా రులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. మొదటగా స్థానిక నేతలతో కలిసి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి పింఛన్దారులతో మాటామంతి జరి పారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి పలు రకాల సమస్యల అర్జీలను స్వీకరిం చారు. సమస్య పరి ష్కారాలకు కృషి చేయాలని అధికా రులకు ఆదేశించారు. ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు నిరంతరం ప్రజా శ్రేయస్సును ఎనలేని కృషి చేస్తున్నారని, గత ప్రభుత్వంలాగా ప్రజలను మోసం చేయ లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అందించి, ఇచ్చిన మాట నెరవేర్చుకున్న ఘనత మన కూటమి ప్రభుత్వాన్నిదని, సూపర్ సిక్స్ పథకాల ద్వారా అన్ని పథకా లను అమలుచేసి ప్రజల గుండెల్లో నిలిచారని, ప్రభుత్వ పథకాలను స్థానిక నాయకులు ప్రజల్లోకి తీసుకువెళ్తు గ్రామాల్లో ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ప్రజల నమ్మకాన్ని పొంది నిబద్ధత కలిగినప్పుడే నాయకులవుతారని, హంద్రీనీవా కాలువ ద్వారా రైతన్నలకు నిరంభించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాం తంతో తెలుగుదేశం పార్టీ ప్రజలకు పాలనందిస్తుందని, గడిచిన కొద్దీ పాటి పాలనాకాలం లో ఎనలేని అభివృద్ధి జరిగిందని. తల్లికి వందనం పథకం ద్వారా తల్లికి ఆర్థిక సాయం. నిరుద్యోగులకు అండగా మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాల కల్పన, అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా పెట్టుబడి సాయం, ఉచిత గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇలాంటి అనేక సంక్షే మ పథకాలతో నిబద్ధ త క్రమశిక్షణ కలిగిన పాలను అందిస్తూ ప్రజల కోసం పరిత పిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ప్రజలు జనలేని అభిమానం చూపిస్తున్నారు. ప్రజా సమస్యలను అధికారులు వెంటనే పరిష్క రించాలని. నాయకులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాల న్నారు. సమావేశంలో తహసిల్దార్ రవి నాయక్, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించిన అంబటిని అరెస్టు చేయాలి

అంబటి దిష్టిబొమ్మను దహనం చేసిన టీడీపీ నాయకులు

సోమందేపల్లి, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తల్లి గురించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూపెనుకొండ శాసన సభ్యులు, మంత్రి సవితమ్మ సూచనలు మేరకు పెనుకొండ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో తెలుగుదేశం పార్టీ (టిడిపి) నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేసి, వెంటనే ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మహిళల పట్ల,రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై చేసిన వ్యాఖ్యలు అసహ్యకరమని, ప్రజా స్వామ్య విలువలకు విరుద్ధమని టిడిపి నాయకులు మండి పడ్డారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటేనే సభ్యసమాజం తలదించుకునేలా వ్యవహరిస్తోందని తెదేపా నాయకులు పేర్కొన్నారు.ఇలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని,



బాధ్య త లేని రాజకీయ వ్యాఖ్యలను సహించబోమని నిరసనలో పాల్గొన్న నాయకులు వైఎస్సార్ పార్టీ ని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు అత్యున్నత స్థాయికి

# చేరే మార్గం పట్టుకోవాలి

**- ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్కే యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం ప్రిన్సిపల్ రేపల్లె రామచంద్ర ఆధ్వర్యంలో చదువులపై విద్యార్థులు ఏకాగ్రత అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమలోని శక్తులను గుర్తించాలని సమస్త శక్తులకు గాలి, నీరు ఆహారమే కారణమని, వీటిని ప్రసాదించే ప్రకృతి మూలమని గుర్తు చేశారు. ప్రతి మనిషికి ఒకే రకమైన శక్తులను ప్రకృతి అందిస్తుందని విద్యార్థులు దానిని గుర్తించకుండా అనవసరమైన కార్యాలకు ఆ శక్తిని ఖర్చు చేస్తారని వివరించి తెలియజేశారు. ప్రతి విద్యార్థికి ఏకాగ్రత అవసరమని తమకున్న శక్తి మొత్తం ఒకే విషయంపై కేటాయిస్తే అత్యంత శక్తివంతులవుతారని అందుకే పెద్దలు చెడు మాట్లాడకు చెడు చూడకు చెడు వినకు వాటి వల్ల బ్రహ్మ శక్తిని కోల్పోతారని గుర్తు చేశారు. శరీరంలో ఇడ పింగల సుసుమ్నా నాడుల ద్వారా అధిక శక్తిని గ్రహించి, అనులోమ్ విలోమ్ , ఆసనాలు త్రాటకం దృష్టి కేంద్రీకరించడం సెల్ ఫోన్ సైలెంట్ లో పెట్టడం, మంచి ఆహారం మంచినీరు తీసుకోవడం వంటి కార్యాల ద్వారా ఐక్యూ పెంచుకొని ఉన్నతమైన స్థానాలను చేరుకోవాలని... కన్నవారికి... ఉన్న ఊరికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు . అన్ని శక్తులకు మూలం అన్నం అలాంటి ఆహారాన్ని అందించే ప్రకృతిని సదా కాపాడుతామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. తమ చుట్టూనే ఉంటున్న దేవతల చేత పోషింపబడుతున్న ప్రకృతిని గమనించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బసవనపల్లి ఎస్సీ కాలనీకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వరాల జల్లు



అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 31: మండల పరిధిలోని బసవన్నపల్లి గ్రామం నందు ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక బసవనపల్లి ఎస్సీ కాలనీ నందుతాగునీటి సమస్య ఉంది అంటూ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారికి త్రాగునీటి సమస్య తీరుస్తా అంటూ ఒకటి లేదా రెండు రోజుల్లోపల కొత్త బోరు ఎస్సీ కాలనీ నందు వేయాలని అప్పటికప్పుడు ఆదేశించడం జరిగింది. అలానే ఇంటి పై 11 కెవి విద్యుత్ లైను మార్చే పనులపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం డ్రైనేజ్లను మంజూరు పై పంచాయతీ కార్యదర్శికి పంచాయతీలో ఉన్న నిధులను ఖర్చు చేయకుండా కేవలం డ్రైనేజీకి వాడుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే టిటిడి పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటీ వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బసవనపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో పెన్షన్లు పంపిణీ చేస్తుండగా స్థానికంగా ఉన్నటువంటి మహిళలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు పలు సమస్యలు లేవనెత్తారు. ఈ కాలోనికి అత్యధికంగా తాగునీటి సమస్య ఉందని దీనితోపాటు ఇంటి పైన 11 కెవి, 39 కె.వి లైన్ వెళ్ళింది. వెంటనే ఆ లైన్లను మార్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. అనంతరం కొద్దిపాటి వర్షం వచ్చిన డ్రైనేజీ వ్యవస్థ లేక నాన్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయనకి చూపించారు. స్పందించినటువంటి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రెండు మూడు రోజుల్లోగా తాగునీటి సమస్యను అధిగమించడానికి నూతనంగా బోర్వెల్ వేయించి మోటర్ పంపు బిగించి తాగునీటి సమస్య తీరుస్తామని హామీ ఇచ్చారు. ఇంటి పైన ఉన్నటువంటి విద్యుత్ లైన్లను మార్చడానికి సంబంధించిన విద్యుత్ అధికారులతో మాట్లాడి మార్పిస్తానని తెలియజేశారు. అదేవిధంగా డ్రైనేజ్మెంట్ మంజూరు చేస్తానని ఆయన అధికారులకు ఎస్టిమేషన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు కేఎన్ఎం రత్నమ్మ నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, టిడిపి పంచాయతీ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, డీలర్స్ రంగస్వామి, రంగయ్య, మోహన్న, నాయకులు శివకుమార్, రంగస్వామి, రాజు, దయానంద్, వీరేష్, రాజు, ఈరన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి అంబటి దిష్టిబొమ్మను

# చెప్పులతో కొట్టిన మహిళలు

**అంబాటి దిష్టిబొమ్మను పెట్రోల్ పోసి తగలబెట్టిన ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**40ఏళ్ల రాజకీయ అనుభవజ్ఞుని దూషించిన అంబాటిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలి**

**చంద్రబాబును దూషించిన అంబాటిపై నిప్పులు చెలరేగిన ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ఖబర్దార్ అంబాటి రాంబాబు నీ తాటతీస్తాం**

**పట్టణంలో అంబాటిపై కేసు నమోదు చేసిన టిడిపి మహిళ నేతలు**

**లడ్డు కల్తి వ్యవహారం పక్కదారి పట్టించేందుకే నీచమైన మాటలు - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి అంబాటి దిష్టిబొమ్మను టిడిపి మహిళా కార్యకర్తలతో చెప్పులతో కొట్టించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు, పట్టణంలోని టీ సర్కిల్లో అంబాటి దిష్టిబొమ్మను పెట్రోల్ పోసి తగలబెట్టిన ఎమ్మెల్యే సురేంద్రబాబు, టిడిపి మహిళా కార్యకర్తలు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ అనుభవజ్ఞుణ్ణి, నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకొన్న సీఎం చంద్రబాబుని దుర్భాషలాడి దూషించిన అంబాటి రాంబాబును రాష్ట్రం నుండి బహిష్కరించాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు డిమాండ్ చేశారు. సీఎంపై దుర్భాషలాడిన అంబాటి రాంబాబు నిప్పులతో చెలరేగిన ఎమ్మెల్యే ఖబర్దార్ అంబాటి రాంబాబు నీ తాటతీస్తామంటూ మాజీ మంత్రిని ఎమ్మెల్యే సురేంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్రంలో అంబాటి రాంబాబు ఎక్కడ తిరిగిన మహిళలతో చెప్పులతో కొట్టించి నిన్ను రాష్ట్రం నుండి తరిమేస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు హెచ్చరించారు. తిరుమల కల్తీ లడ్డు వ్యవహారం పక్కదారి పట్టించేందుకు నీచమైన మాటలు అంబాటి రాంబాబుతో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడించడం దుర్మార్గపు చర్య అని, త్వరలో మిమ్మల్ని ప్రజలే తరిమికొట్టే సమయం ఆసన్నమైనదని ఎమ్మెల్యే హెచ్చరించారు. మాజీ మంత్రి కడుపుకి అన్నం తింటున్నావా? లేక గుడ్డిగా గడ్డి తింటున్నావా ఇదేనా నీ సంస్కారం అంటూ మంత్రిపై ఎమ్మెల్యే విరుసుకు పడ్డారు. వైసీపీ నాయకులు రాష్ట్రంలో ఒళ్ళు బలిసి నేతలతో హద్దు అదుపు లేకుండా సీఎంపై దుర్భాషల ఆడించడం రాజకీయ అసమర్థతని ఎమ్మెల్యే మండిపడ్డారు. రాజకీయంగా విమర్శలు ఉండాలి కానీ, రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక, సీఎం కన్నతల్లిని లాగడం అనాగరికతకు, మీ మూర్ఖత్వానికి ఇది పరకాశాన్ని ఎమ్మెల్యే హెచ్చరించారు. వైసీపీ నాయకులు రాజకీయం అంటే కేవలం బూతులు తిట్టడం, కుటుంబాలను రోడ్లపైకి లాగడమేనా అంటూ ఎమ్మెల్యే విమర్శించారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి హోదాలో ఉండి నీచమైన వాక్యాలు చేయడం అంబాటి రాంబాబుకు సిగ్గుచేటని ప్రజలంతా అంబాటి రాంబాబు వాక్యాలను గమనిస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు.









# నరసింహ స్వామి దేవాలయాల్లో నిర్లక్ష్యం

**తలుపులు ఎప్పుడు ఎప్పుడు తీస్తారు ఎప్పుడు వేస్తారో**

**ఎండోమెంటు ఉన్నట్లా లేనట్లా**

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలో శ్రీ నరసింహ స్వామి దేవాలయం తలుపులు ఎప్పుడు తీరుస్తారో ఎప్పుడు తలుపులు వేస్తారు తెలియక భక్తులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఎండోమెంట్కు చెందిన దేవాలయాలు మరియు ఇతర దేవాలయాలకు నియమించబడిన అర్చకులు దేవాలయాలను ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూసివేస్తారో వారికి తప్ప మరెవరికీ తెలియని పరిస్థితి నెలకొంది. కొన్ని ఎండోమెంట్ దేవాలయాల అర్చకులకు నెల జీతం పొందుతూ అదనంగా వాళ్ళ ఇంట్లో వాళ్లే స్వీపర్లుగా వారి కుటుంబ సభ్యులనే నియమించుకొని దేవాదాయ శాఖ వారి నుంచి జీతాలు తీసుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా జీతాలు మరియు ఇతర ఆదాయాలు పొందుతున్నప్పటికీ, దేవాలయాలను నిత్యం భక్తులకు అందుబాటులో ఉంచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శిస్తున్నారు. దేవాలయానికి వచ్చి దర్శనం చేసుకోవాలనుకున్న భక్తులు, అర్చకులను ఏదైనా అడగాలన్నా, స్వామితో మనకెందుకు లే అనే మొహమాటంతో ప్రశ్నించలేకపోతున్నామని వాపోతున్నారు. ఫలితంగా భక్తులకు దైవ దర్శనం సరిగా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనేకల్ గ్రామంలో ఉన్న చిక్కనేశ్వర స్వామి దేవాలయం, సీతారామాంజనేయ స్వామి దేవాలయాలు తప్ప మిగిలిన దేవాలయాలు చాలా వరకు తలుపులు మూసినవి మూసినట్లుగానే ఉంటున్నాయని భక్తులు చెబుతున్నారు. పండుగలు, విశేష దినాలలో కూడా దేవాలయాలు సరిగా తెరవకపోవడం బాధాకరమని పేర్కొన్నారు ఎండోమెంట్ అధికారులు ఉన్నారా లేదా అర్థం కావడం లేదని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కావున సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి, దేవాలయాల నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి, అర్చకులపై తగు చర్యలు తీసుకోవాలని, దేవాలయాలు నిత్యం భక్తులకు దైవ దర్శనానికి అనుకూలంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని కనేకల్ గ్రామ హిందూ భక్తులు కోరుతున్నారు. ఎండోమెంట్ దేవాలయాల్లో జరుగుతున్న తాథంగాలను విడతల వారీగా మేజర్ న్యూస్ పాఠకులకు అందిస్తున్నాము.

## కొత్త చెరువుకు ఇండోర్ స్టేడియం రావడం

# ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక

**క్రీడలతో ఆరోగ్యం మనిషికి మానసిక ప్రశాంతత**

**రూ.2కోట్ల 10 లక్షలతో స్టేడియం నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,**





కొత్త చెరువు : ఇండోర్ స్టేడియం ఈ ప్రాంతానికి రావడం కొత్తచెరువు ప్రజల చిరకాల కోరికని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని విద్యా ప్రాంగణంలో అర్థాంతరంగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, 2018లో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,ఈ ప్రాంత ఎమ్మెల్యే అప్పటి మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చెరువుతో కోటి రూపాయలతో కొత్తచెరువుకు మినీ స్టేడియం మంజూర అయిందని తెలిపారు. అయితే ఎన్నికలు రావడం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు అలాగే ఆగిపోయాయని గుర్తు చేశారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని ఈ విద్యా ప్రాంగణంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి రెండు కోట్ల పదిలక్షల 50 వేల రూపాయలు నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్నారని అందుకు సీఎం చంద్రబాబు గారికి ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు ,రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇండోర్ స్టేడియం కొత్తచెరువు గ్రామం ఈ ప్రాంత వాసుల చిరకాల కోరిక అని అన్నారు. ఈ స్టేడియం రాకతో క్రీడాకారులకు ఎంత ఉపయోగకరమని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి విద్యతోపాటు క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతతతో పాటు మనిషికి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. నేటి పరిస్థితుల్లో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అర్జున , ఖేల్ రత్న ,పద్మశ్రీ ,ద్రోణచార్య వంటి అవార్డులు అందజేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం కూడా క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ఉద్యోగ రంగంలో విద్యారంగంలో నాలుగు శాతం రిజర్వేషన్ అందజేస్తుందని తెలిపారు. కొత్త చెరువులో ఇండోర్ స్టేడియం రావడం ఈ ప్రాంత క్రీడాకారులు చేసుకున్న అదృష్టమన్నారు. అదేవిధంగా కొత్తచెరువు సత్యసాయి జిల్లా పుట్టపర్తికి నడి కేంద్రంగా ఉండడంవల్ల రోడ్లు విస్తరణ తో పాటు ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సిబ్బందికి సూచించారు. కొత్తచెరువు పట్టణాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ అధికారులకు సూచించారు. అదేవిధంగా ఈ ప్రజల చిరకాల కోరిక స్మశాన వాటిక ను అన్ని వసతులతో ఏర్పాటు చేశామని దీనికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో సాధ్యమైందన్నారు. ఈ స్టేడియం నిర్మాణ పనులను ఎంతో నాణ్యంగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ కోసం స్థలమిచ్చిన దాతలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను ఉపయోగించుకొనేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తెలిపారు. అనంతరం కొత్తచెరువు చెందిన హజరత్ సయ్యద్ షా మస్తాన్వలి గారి 123 ఉరుసు మహోత్సవ పోస్టర్ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఆర్డీఓ సువర్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దర్గా ముతవల్లి మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, శ్రీశైలం ఆలయ కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, సామకోటి ఆదినారాయణ, కొత్త చెరువు మండల టీడీపీ కన్వీనర్ రామకృష్ణ ,టీడీపీ యువ నాయకులు చిన్న పొల్ల సంతోష్ కుమార్ , శాప్ జిల్లా అధికారి కిషోర్ ,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ ,శివారెడ్డి ,విశ్రాంత ఉపాధ్యాయులు సూర్యనారాయణ వెంకన్న, స్థల దాత పార్వతీ ,రాజీవ్ , సింగల్ విండో అధ్యక్షులు నాగేంద్రప్రసాద్ మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా తహసిల్దార్ రామాంజనేయులు ఎంపీడీవో నటరాజ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది రోజున భారీ ఎత్తున గృహప్రవేశాలు

**-- పక్కా గృహాలను సిద్ధం చేయండి**

**-- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కాలవ**

రాయదుర్గం, మేజర్ న్యూస్: నిర్మాణ దశలో ఉన్న పక్కా గృహాలను త్వరితగతిన సిద్ధం చేస్తే, ఉగాది రోజున భారీ ఎత్తున గృహప్రవేశాలు చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా సిద్ధం కావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో శనివారం ఆయన గృహనిర్మాణ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ సమక్షంలో నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గృహనిర్మాణ, సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణాల వేగవంతం పై ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు.గత ప్రభుత్వం లో మంజూరైన 997 ఇళ్లల్లో 650 ఇళ్లు ఇంకా పునాది దశలోనే ఉండడం ఏంటని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉగాది నాటికి 500 ఇళ్లను ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. లబ్దిదారుల వారిగా ఇళ్ల నిర్మాణం చేపట్టడంలో ఆలస్యానికి గల కారణాలను ఆయన ఆరా తీశారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు గ్రామాలను విభజించుకుని క్షేత్రస్థాయిలో లబ్దిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న లోటుపాట్లను సరిదిద్ది, నత్తనడకన సాగుతున్న నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ డీఈ, ఏఈ లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపులో అనంతపురంలో, హెల్మెట్, వాడకం పై ద్విచక్ర వాహన ప్రదర్శన : ఎస్పీ జగదీష్.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం భారీ స్థాయిలో తలరక్షక కవచ ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారి,పోలీసు పరేడ్ మైదానం నుంచి తలరక్షక కవచ ద్విచక్ర వాహన ప్రదర్శనను జెండా ఊపి ప్రారంభించారు. తలరక్షక కవచం ధరించి ద్విచక్ర వాహనం నడుపుతూ జిల్లా పోలీసు అధికారి స్వయంగా ప్రదర్శనలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జనవరి మొదటి రోజు నుంచి జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించామని తెలిపారు. గత ఐదు రోజులుగా రోడ్డు భద్రత ఉద్యమంలో భాగంగా పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ లక్ష్యంగా ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పించామని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, వివిధ ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుని రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తలరక్షక కవచం ధరించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని తెలిపారు. చట్టబద్ధత కోసమే కాకుండా తమ ప్రాణ రక్షణ కోసం ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా తలరక్షక కవచం ధరించాలని సూచించారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు సీటు పట్టీ ధరించడం, వేగ నియంత్రణ పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, రవాణా సంకేతాలను గౌరవించడం వంటి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీసు పరేడ్ మైదానం నుంచి ప్రారంభమైన ఈ తలరక్షక కవచ ద్విచక్ర వాహన ప్రదర్శన జిల్లా పోలీసు కార్యాలయం, సప్తగిరి కూడలి, సుభాష్ రహదారి, గంటస్తంభ కూడలి, వంతెన, నడిమివంక, బళ్లారి మార్గం, కళ్యాణదుర్గం మార్గం, రుద్రంపేట కూడలి, రాంనగర్, వంతెన, తెలుగు తల్లి కూడలి, అంబేద్కర్ కూడలి మీదుగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో శిక్షణలో ఉన్న పోలీసు అధికారి అశ్విని మణిదీప్, సాయుధ రిజర్వు అదనపు జిల్లా పోలీసు అధికారి ఇలియాస్ బాషా, ఉప విభాగ పోలీసు అధికారులు శ్రీనివాసరావు, నీలకంఠేశ్వరరెడ్డి పాల్గొన్నారు. అలాగే సినీ రంగానికి చెందిన కళాకారులు స్నిగ్ధా, అశ్వినీ, హరిత, రిషిత, ఆధ్యలు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. జిల్లాలో రోడ్డు భద్రత ఉద్యమంలో సహకరించిన వివిధ వర్గాల ప్రజలను జిల్లా పోలీసు అధికారి అభినందించి జ్ఞాపికలను అందజేశారు. తలరక్షక కవచాలు, ఖాకీ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సర్కిల్ పరిశీలకులు, ఉప పరిశీలకులు, జాతీయ సేవా పథకం, జాతీయ క్యాడెట్ దళం విద్యార్థులు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది, వైద్య దుకాణాల సిబ్బంది, వాహన శిక్షణ కేంద్రాల నిర్వాహకులు, వాహన ప్రదర్శనశాలల నిర్వాహకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కొండమీద రాయుని రథోత్సవం

**- భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పూర్తి**

**- రాత్రి దేవరకొండ పైన అఖండ దీపం**

**- కొండ చుట్టూ గిరి ప్రదర్శనకు దారి సిద్ధం**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: నేడు మండల కేంద్రంలోని కొండమీద రాయుని రథోత్సవ వేడుక జరగనుంది. ఈ వేడుకకు జిల్లా నలుమూల నుండి భక్తజనం అధిక సంఖ్య లో పాల్గొంటారు. రథోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేకువజామునుండే వేద పండితుల మధ్య పూల అలంకరణతో రథోత్సవాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు . రథోత్సవ కార్యక్రమం 11 గంటల 30 నిమిషాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి దేవరకొండ పైన అఖండ దీపాన్ని వెలిగిస్తారు. దేవరకొండ చుట్టూ గిరి ప్రదర్శనకు ఏర్పాటు చేసిన నూతన దారిని కూడా ప్రారంభించనున్నారు.




## భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపును ఉపసంహరించాలి: సిపిఐ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన18నెలలలోనే.. రెండు దపాలుగా నలభై శాతానికి పెంచి.. ప్రజలపై మరింత మోపడాన్ని నిరసిస్తూ .. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ.. భూముల ధరలను అమాంతంగా పెంచేసి ప్రజలు, రైతులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఒక సన్న కారు రైతు కుటుంబం గానీ, ఒక నిరుపేద కుటుంబం గానీ తమ పూర్వికులఆస్తి అనగా భూమి కానీ ప్లాట్ గానిబాగా పరిష్కారం చేసుకోవాలన్న లేదా దానవిక్రయం చేయాలన్న ప్రభుత్వం పెంచిన ధరలతో ప్రభుత్వానికి లక్షల రూపాయలు చలానా రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సింది వస్తుందన్నారు. భూముల ధరలు పెంచడం ద్వారా సదరు వ్యక్తి భూమినో, స్థలానో అమ్మి కుటుంబ అవసరాలకు అమ్మకానికి పెడితే కొనే నాదుడే కరువయ్యాడు ఇటువంటి పరిస్థితులలో భూముల ధరలు ప్రభుత్వం పెంచే విధానం వల్లప్రజలు తీవ్ర ఆందోళన చెందుతునారని తెలిపారు. నగర, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే భూముల ధరలు పెంచిన ధరలు వర్తిస్తాయని చెప్పి ప్రభుత్వం రూరల్ గ్రామీణ ప్రాంతాల భూముల ధరలు పెంచిదని వెంటనే పెంచిన ధరలను ఉపసంహ రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి బి రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు సర్వికల్ క్యాన్సర్ పై అవగాహన



తలుపుల, మేజర్ న్యూస్: కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల, హై స్కూల్ విద్యార్థినిలకు సర్వికల్ క్యాన్సర్ పై రూరల్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ బండ్లపల్లి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సర్వికల్ క్యాన్సర్ లకు అవగాహన కల్పించడం జరిగింది. రూరల్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ సొసైటీ స్టార్టెడ్ అడ్వాన్సుడ్ లైఫ్ సపోర్ట్ అంబు లెన్స్ ఫర్ డిస్ట్ విమెన్ టు ప్రొవైడ్ అవేర్నెస్ ఆన్ సర్వికల్ క్యాన్సర్ మరియు ఎయిడ్స్ , ట్యూబర్క్లోకోస్, హెల్త్య ఫుడ్ హాబిట్స్ , డెంటల్ కేర్ అవేర్నెస్ ప్రొవైడ్ చేయడం ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో రాడ్స్ ప్రెసిడెంట్ బండ్లపల్లి మదనమోహన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ, ఆవుల విజయలక్ష్మి , డాక్టర్ జీవీ సుప్రజ చౌదరి , డాక్టర్ పూల శ్రీనాథ్ రాడ్స్ హెలత్ అండ్ నతురల్ ఫార్మింగ్ అడ్వైజర్ , ప్రియ, ఓజేశ్వరస్వామి ఆర్గనైజేషన్ సురేష్, శ్రీరామ్ రెడ్డి,ఎక్స్ మండల్ ప్రెసిడెంట్ రామచంద్ర రెడ్డి, ఎక్స్ కోపరేటివ్ బ్యాంకు అధికారులు ఇతరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం



నంబులపూలకుంట: మేజర్ న్యూస్: మండల పరిధిలోని మద్రికొమ్మదిన్నె ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్స విధానాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, ప్రారంభ దశలో గుర్తిస్తే సులభంగా చికిత్స పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దేవి, ఆశ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో

# ప్రెస్టో 2కె 26

### 10 వ జాతీయ సంకేతిక సదస్సు




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో (స్వయంప్రతిపత్తి) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు 10వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక సదస్సు ప్రెస్టో 2కె 26" ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. కుటాల శ్రీనివాసులు తెలియజేసారు. ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎ. సురేష్ బాబు డైరెక్టర్ అడ్మిషన్స్, ఫారిన్, అలుమని అఫైర్స్ జేఎన్టీయూఏ అనంతపురం వారు హాజరై సదస్సును ప్రారంభించారు. జాతీయ స్థాయి సింపోజియంగా నిర్వహించిన ప్రెస్టో 2కె 26 కు ఆంధ్రప్రదేశ్తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనడం విశేషం. ఈ సదస్సులో భాగంగా పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, హ్యాకతాన్, టెక్నికల్ క్విజ్, కోడ్ తంత్ర, బ్లైండ్ కోడింగ్ వంటి అనేక సాంకేతిక పోటీలను నిర్వహించారు. విద్యార్థులు తమ సాంకేతిక ప్రతిభ, సృజనాత్మకత, ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఉత్సాహంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఎ. సురేష్ బాబు మాట్లాడుతూ, సి ఎస్ ఈ విద్యార్థులకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, సాఫ్ట్వేర్ ఉద్యోగాలు అన్ని సి ఎస్ ఈ అనుబంధ సబ్జెక్టులకు సంబంధించినవే కావడంతో ఉద్యోగంలో చేరిన తరువాత కూడా నిరంతర అభివృద్ధికి అవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రాబోయే కాలంలో ఏ ఐ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాలలో అత్యధిక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఎం. అనంత రాముడు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో కంప్యూటర్ వినియోగం వేగంగా పెరుగుతున్నందున అవకాశాలు కూడా విస్తృతంగా ఉన్నాయని, ప్రతి విద్యార్థి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉద్యోగాన్ని సాధించాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా. ఎం. సురేంద్ర నాయుడు మాట్లాడుతూ.. అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు ఉన్నత ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన శిక్షణను స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా అందిస్తున్నామని, ప్రెస్టో వంటి జాతీయ స్థాయి సదస్సులు ఆ శిక్షణను ఆచరణలో చూపించే వేదికలుగా నిలుస్తున్నాయని తెలిపారు. సదస్సు ముగింపు కార్యక్రమంలో వివిధ సాంకేతిక మరియు సాంస్కృతిక పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. నిర్వాహక కమిటీ సభ్యులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు సదస్సు అత్యంత విజయవంతంగా ముగిసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఎం. అనంత రాముడు, వైస్ ఛైర్మన్ ఎం. రమేష్ నాయుడు, ప్రిన్సిపాల్ కుటాల శ్రీనివాసులు, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా. ఎం. సురేంద్ర నాయుడు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. భార్గవి, అలైడ్ బ్రాంచెస్ విభాగాధిపతి ఎ. సంధ్యా రాణి, డీన్ -- రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డా. ఎం. మురళీధర్ కుర్ని, అలాగే విభాగానికి చెందిన ఇతర అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.





## డ్రైవింగ్ లో నిర్లక్ష్యం... ప్రాణాలకు ప్రమాదం

**-- నిబంధనలు పాటించండి.. సురక్షితంగా గమ్యం చేరండి**

**--జాతీయ రహదారి వారోత్సవాల్లో అర్బన్ సీఐ జయానాయక్**

రాయదుర్గం, మేజర్ న్యూస్: డ్రైవింగ్ లో చిన్నపాటి నిర్లక్ష్యం ప్రదర్శించినా ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని, కావున వాహన చోదకులందరూ రోడ్డు నిబంధనలు పాటించి, సురక్షితంగా గమ్యస్థానం చేరాలని అర్బన్ సీఐ జయానాయక్ సూచించారు. "జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో" భాగంగా శనివారం ఆయన ఆధ్వర్యంలో హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి లక్ష్మీబజార్, పాత బస్టాండ్ మీదుగా వినాయక సర్కిల్ వరకు, అక్కడ నుండి తిరిగి పోలీస్ స్టేషన్ వరకు సాగింది. అంతకు ముందు ఆయన రోడ్డు భద్రత కోసం నియమాలు, ట్రాఫిక్ చట్టాలను పాటిస్తానని, మద్యం సేవించి వాహనం నడుపనని, హెల్మెట్, కార్ సీటు బెల్టు పెట్టుకుంటానని, అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ చేయనని, మొబైల్ ఫోన్ వాడకుండా జాగ్రత్తగా వాహనం నడుపుతానని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చెడు ప్రవర్తనలే మన ప్రమాదాలకు మూలమని తెలిపారు. ఆటోల్లో గాని ద్విచక్ర వాహనాల్లో గాని, ఇతర వాహనాల్లో గాని పరిమితికి మించి, క్రిక్కిరిసిన జనంతో ప్రయాణం చేయవద్దన్నారు. రోడ్లపై అడ్డంగా వాహనాలు నిలపడం, రోడ్డు దాటేటప్పుడు అటు, ఇటు గమనించకుండా నిర్లక్ష్యంగా నడవడం, వ్యతిరేక దిశలో ప్రయాణం చేయడం రోడ్డు ప్రమాదాలకు కారణాలవుతాయని తెలిపారు. అతి వేగం కూడా ప్రాణాం మీదకు వస్తుందని, వేగం కన్నా ప్రాణం ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని సూచించారు. రోడ్డు నిబంధనలు మీకోసమేనని, మీరు జాగ్రత్తగా వెళితే మీతో పాటు మీ కుటుంబసభ్యులు క్షేమంగా ఉంటారనే విషయాన్ని ప్రతి వాహనదారుడు, పాదచారులు గుర్తించుకోవాలని తెలియజేశారు. తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వడం, వారు వేగంగా విన్యాసాలు చేస్తే , చూస్తూ ఉంటారని, అది తప్పు అని చెప్పి పిల్లలకు నచ్చచెప్పి జాగ్రత్తలు పాటించమని చెప్పాలన్నారు. జరగరాని సంఘటన జరిగితే ఎంత క్షోభ కలుగుతుందో జ్ఞప్తికి తెచ్చుకోవాలన్నారు. అలా కాకుండా ఇష్టానుసారంగా వాహనాలు నడిపి , ప్రమాదాలకు కారకులైన పిల్లల తల్లిదండ్రులకు డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. రోడ్డు నిబంధనలు పాటించకుండా రోడ్లపైకి వస్తే నేటి (ఫిబ్రవరి1 వతేదీ) నుండి చలానాల విధింపులో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బందితో పాటు పట్టణానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ల పంపిణీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండల పరిధిలోని యాలేరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు సచివాలయ ఉద్యోగులతో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మురళి, మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండి పరుశు రాం, పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, ప్రాంతం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ,యూనిట్ ఇన్చార్జి పెద్దన్న, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య దాసరి, అనిల్ మొద్దు ,ఈడికి శివయ్య , నాగేంద్ర, వసంత ,



నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎగువ తూపల్లి కాలనీ లో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ దేవేంద్ర నాయక్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ముత్యాలప్ప, డిప్యూటీ ఎంపీడీఓ మాధవరెడ్డి, హెచ్‌డ బ్యాంక్ పెద్దన్న, వీఆర్ఓ రఘు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పౌరహక్కులు, చట్టం ముందు సమానత్వం, సామాజిక న్యాయం, వివక్షకు వ్యతిరేకంగా రాజ్యాంగం కల్పించిన పరిరక్షణ వంటి అంశాలపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు.అనంతరం అధికారులు కాలనీ నివాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రతి పౌరుడి హక్కులను పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తహసీల్దార్ దేవేంద్ర నాయక్ పేర్కొన్నారు.

## శ్రీవారి పేరుతో రాజకీయం.. కూటమికి సద్బుద్ధి కోసం పూజలు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : అబద్ధాల కూటమి ప్రభుత్వానికి సద్బుద్ధి ప్రసాదించి రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందించేలా కూటమి నాయకులకు మంచి బుద్ధికలగాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుకున్నారు.శనివారం మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులతో కలిసి స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై కక్షతో కలి యుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని కూడా రాజకీయాలకు వాడుకున్నారని తీవ్రంగా విమర్శించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై కక్షతో రాష్ట్ర ప్రజలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'రెడ్ బుక్ రాజ్యాంగం' పేరిట ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతోందని ఆరోపించారు.తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసి సుదీర్ఘ విచారణ చేపట్టిందని,తిరుమలకు సరఫరా చేసిన నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వు కలపలేదని స్పష్టంగా తేల్చినప్పటికీకూటమి నాయకులుమూర్ఖుల్లా వ్యవహరిస్తూ గత ప్రభుత్వంపై ఇప్పటికీ విష ప్రచారం చేస్తూ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు.సిట్ విచారణను తప్పుపట్టే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, సుప్రీంకోర్టు తీర్పునే ధిక్కరిస్తూ



గత ప్రభుత్వంపై మరింత విషం చిమ్ముతోందని విమర్శించారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నకూటమి నాయకులకు కలియుగ దైవమే తగిన శిక్ష విధిస్తాడని పేర్కొన్నారు.తిరుమల నెయ్యిలో ఎటువంటి తప్పిదం జరగకపోయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ సనాతన ధర్మాన్ని అవమానించారన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులకు మంచి బుద్ధి ప్రసాదం చాలని మల్లికార్జున స్వామిని ప్రార్థించి నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, సోమిరెడ్డి, కేశవరెడ్డి, రఘునాథ చెన్న కృష్ణారెడ్డి, రామచంద్ర, రంగారెడ్డి, మదార్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న బహిరంగ వేలం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలోని వీరనారాయణ స్వామి జాతరలో టెంకాయలు, పూజా సామాగ్రి విక్రయాలు, చింత చెట్లకు వేలం కొరకు ఈనెల 4న తేదీన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు వీరనారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాల సందర్భంగా మండల పరిధిలోని సంకేపల్లి పరుష మానులలో 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు వీరనారాయణ స్వామి జాతర నిర్వహించడం జరుగుతోందని, జాతర సందర్భంగా పూజా సామాగ్రి, టెంకాయల విక్రయాల కొరకు, చింత చెట్లకు కొరకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనాలని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 5వేల రూపా యలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని, హెచ్చు పాటదారునికి వాటిని అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలంపాట ముగిసిన వెంటనే మొత్తం సొమ్ము చెల్లించాలని తెలిపారు.

## దేశాయి రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కందికుంట

### పార్టీ బలో పేతమే లక్ష్యం

### గ్రామ భూమి వివాద పరిష్కారానికి వెంటనే చర్యలు

తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో శనివారం రాజకీయ వాతావర ణం సంద డిగా మారింది. స్థానిక మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దేశాయి వెంకట రమణారెడ్డిని కదిరి శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య యోగక్షేమాలను ఆరా తీశారు. ఈ సందర్భం గా పలు స్థానిక, రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసి పార్టీకి మరింత బలం చేకూర్చాలని పిలుపు నిచ్చారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని క్రమబద్ధంగా తీర్చిదిద్దడంలో అందరూ బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. అనం తరం గ్రామానికి సంబంధించిన ఓ భూమి వివాదాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్య



తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పర్యటనతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొనగా, స్థానిక సమస్యల పరిష్కారంపై ఆశాభావం వ్యక్తమైంది.ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ గోవిందు, పీజీ మల్లికార్జున, మల్లెపూల రవి, పబ్బితి నాగేంద్ర ప్రసాద్, మా భాష దస్తగిరి, ఫకీర్ సాబ్, సుంకర మురళి దామోదర్, మాజీ ఎంపీటీసీ బాలప్ప, ఉత్తన్న నాయక్, కృష్ణానాయక్, శ్రీరామనాయక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు.. వెంటనే క్షమాపణలు చెప్పాలి

### - అంబటి వ్యాఖ్యలపై టిడిపి నాయకులు ఆగ్రహం,



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రా ష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శనివారం అనంతపురము రూరల్ మండలం పాపంపేట లో ప్రధాన రహదారిపై టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి, నాయకులు కార్యకర్తలు,అంబటి రాంబాబు ఫోటోలను చెప్పులతో కొడుతూ ఫోటోలను దహనం చేస్తూ నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు .. అంబటి రాంబాబు క్షమాపణలు చెప్పకపోతే.. టిడిపి నాయకులు కార్యకర్తలు బయట తిరగనివ్వరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శని మహాత్మ స్వామిని దర్శించుకున్న వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి దంపతులు.



మడకశిర, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని సరిహద్దు కర్ణాటక ప్రాంతమైన పావగడ లో ప్రసిద్ధి చెందిన శ్రీ శని మహాత్మ స్వామిని శనివారం వైయస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప ఆశీస్సులతో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించిన సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా శ్రీ శని మహాత్మ స్వామిని దర్శించుకుని నవగ్రహాల పూజలు నిర్వహించారు.

## బాధిత కార్మికుడికి న్యాయం చేయాలి

### - టి ఐ ఎల్ ఏ, ఏ ఐ టి యు సి



హిందూపురం మేజర్ న్యూస్: - రూరల్ మండలం గోళాపురం పారిశ్రామిక వాడలో నీ బ్లూ గోల్డ్ స్టీల్స్ అను పరిశ్రమ లో గత సంవత్సరం జూలై 22 వ తారీకు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదంలో పొట్టకూటికోసం బీహార్ రాష్ట్రం నుండి వలస వచ్చిన కార్మికుడు అనూప్(23) విధి నిర్వహణలో ఉండగా జరిగిన ప్రమాదంలో అతడి ఎడమ కాలు తెగిపోవడం జరిగింది. అప్పట్లో యాజమాన్యం వారు కేవలం ఆసుపత్రిలో చికిత్స చేయించారు తప్ప అతనికి నష్టపరిహారం చెల్లించలేదు. ఈ విషయంపై తూముకుంట పారిశ్రామిక కార్మిక సంఘం తరపున కార్మిక శాఖ అధికారులకు, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ వారికి ఫిర్యాదు చేయగా అధికారులు ఆ బాధ్యత కార్మికుడికి తప్పకుండా కృత్రిమ కాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా చట్ట ప్రకారం అతనికి పరిహారం చెల్లించాలని పలుమార్లు యాజమాన్యం వారికి నోటీసులు జారీ చేసిన యాజమాన్యం ఇప్పటికీ ఏడు నెలలు కావస్తున్నా కార్మికుడికి న్యాయం చేయలేదు. అందువల్ల శాశ్వత అంగవైకల్యం పొందిన వలస కార్మికుడు అనూప్ కు న్యాయం జరిగేంత వరకు ఫిబ్రవరి 2వ తారీఖు నుండి ఆ పరిశ్రమ ముందు నిరసనలు తెలియజేయాలని తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని కార్మిక నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ ,ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ ,కోశాధికారి బాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్దగిరి, సురేష్ ,రామకృష్ణ పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన వైసిపి ఎస్టీ సెల్ నేత గోవింద్ నాయక్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిను గురువారం తాడేపల్లి లోని ఆయన నివాసంలో వైసిపి ఎస్టీ సెల్ ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు వి.గోవింద్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్ కు క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత, క్షేత్రస్థాయిలో ఎస్టీ సామాజిక వర్గ సమస్యల పరిష్కారంపై పలు వివరాలను గోవింద్ నాయక్ వివరించారు. జగన్ నాయకత్వంలో పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తామని , కేడర్‌ను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని ఆయన పునరుద్ఘాటించారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన వ్యూహాలపై అధినేత జగన్ ఆయనకు దిశానిర్దేశం చేశారు.

## బెలుగుప్ప మండలంలో "ఎన్టీఆర్ భరోసా" పెన్షన్ల పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసాపెన్షన్లు పంపిణీలో భాగంగా ఒక్కరోజు ముందుగానే బెలుగుప్ప మండలం వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ మండల టిడిపి నాయకులు సామాజిక భద్రత పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. మండల వ్యాప్తంగా 5640 పెన్షన్లకు గాను 5137 పంపిణీ చేయడం జరిగిందని 91.08 శాతం పెన్షన్లు పంపిణీ అయిందని, మిగిలిన 503 పెన్షన్లు రేపు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలి

### తహశీల్దార్ వి అనిల్ కుమార్




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని (సివిల్ రైట్స్ డే) తహసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, నిమ్న జాతుల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని పేర్కొన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్టించుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నగేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురంలో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు, మహిళలచే తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎస్సై శివ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, ఏపీవో మురళి కృష్ణ, ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి బాల్య వివాహ నిర్మూలనపై శనివారం ఆర్ డి టి పాఠశాల వద్ద మహిళలచే, గ్రామ ప్రజలకు బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి బాల్య వివాహాలు చేసుకుంటే అనారోగ్యాలకు గురవుతారని, అలాగే పుట్టబిడ్డ అనారోగ్యంతో పుడుతుందని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లస్కర్ రాజు పదవి విరమణ సన్మానం



కనేకలు, మేజర్ న్యూస్ : మండలంలోని శనివారం రోజున హెచ్.ఎల్.సి సబ్ డివిజన్ జల వనరుల శాఖలో పనిచేస్తున్న లస్కర్ కే రాజు పదవి విరమణ సందర్భంగా హెచ్ ఎల్ సి డిపార్ట్మెంట్ వారు అధికారులు లస్కర్ రాజు అతని సతీమణిని ఘనంగా సన్మానించారు. అనంతరం డిపార్ట్మెంట్ వారు అతని గురించి గురించి ఇలా తెలిపారు. తను నిత్యం ఎండలు, వానలు, వరదలు అనీ లెక్క చేయకుండా వృత్తినే దైవంగా భావించి తన సేవా కాలమంతటా కాలువలు మరియు నీటి మార్గాల నిర్మాణ, నీటి పంపిణీ పర్యవేక్షణ, గేట్లు మరియు రెగ్యులేటర్ల నిర్వాహణ చిన్నపాటి మరమ్మత్తులు, అలాగే వరదలు మరియు అత్యవసర పరిస్థితులలో భాధ్యతాయుతంగా శాఖలను ప్రభుత్వ ఆదేశాలు కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వహిస్తూ ఆయకట్టు రైతుల పంటలకు జీవం పోసే నీటి ప్రవాహం క్రమంగా ఉండేలా ఆయన నిజాయితీ క్రమశిక్షణతో నిరంతరం కృషి చేశారు. అతను చేసిన సేవలకు కనేకల్ మండలం ప్రజలందరూ అతనిని అతని సతీమణి లక్ష్మీదేవిని ఘనంగా సన్మానించారు. ఈ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి హెచ్ ఎల్ సి డిపార్ట్మెంట్ వారు తెలుగుదేశం నాయకులు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని వారిని ఘనంగా అభినందించి సన్మానించారు.

## హెల్మెట్‌తోనే సురక్షిత ప్రయాణం

### - సీఐ వెంకటరమణ

కనేకల్, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనేకల్ పట్టణంలో సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ అనిల్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి లక్కా చిన్నపరెడ్డి సర్కిల్ వరకు మెకానిక్ యూనియన్ సభ్యులు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో బైక్ ర్యాలీ సాగింది. ర్యాలీ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదాల సమయంలో వాహనదారుడికే కాకుండా అతని కుటుంబ సభ్యులకు కూడా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని హెచ్చరించారు. వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణతో వాహనాలు నడపాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరమణ, కనేకల్ పోలీసు సిబ్బంది, మెకానిక్ యూనియన్ సభ్యులు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామాల్లో వైషమ్యాలు సృష్టిస్తే కఠిన చర్యలు - ఎస్సై ఖాజా హుస్సేన్

విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలో ప్రశాంతంగా ఉండే గ్రామాల్లో ఎవరైనా రెండు వర్గాల మధ్య విభేదాలు సృష్టించి వైషమ్యాలు కలగజేస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని విడపనకల్లు ఎస్ఐ ఖాజా హుస్సేన్ హెచ్చరించారు. శనివారం ఎస్సై ఖాజా హుస్సేన్ విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో ఎవరైనా మాటల ద్వారా, చేతల ద్వారా, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే విధంగా ప్రవర్తిస్తే అలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత అధికారులు అనుమతి లేకుండా ఎవరైనా రాజకీయపరమైన అంశాలకు సంబంధించి గ్రామాల్లో దండోరాలు వేయించడం వంటివి చేయరాదని గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రజలు ప్రశాంత జీవితంలో గడిపేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై ఖాజా హుస్సేన్ పిలుపునిచ్చారు.



## ఎస్ఐ నాగ మధుకు జిల్లా ఎస్పీ అవార్డు

కనేకల్, మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కనేకల్ మండలంలో రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా, అత్యంత ప్రభావవంతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన కనేకల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగమధు ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రజా కూడళ్లలో హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు ఎస్సై నాగ మధు సేవలను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగమధు కు అవార్డు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. రోడ్డు భద్రతపై నిరంతరం ప్రజలను చైతన్యవంతులుగా మార్చడంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగమధుని పలువురు అభివందించారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబును వెంటనే అరెస్టు చేయాలి.

- వైసిపి పార్టీ నుండి అంబటి రాంబాబు ను వెంటనే సస్పెండ్ చేయాలి.
- అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన తెదేపా నాయకులు.






మడకశిర, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పై మాజీమంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణంలోని అమరాపురం బస్టాండ్ వద్ద శనివారం సాయంత్రం వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి అంబటి రాంబాబు డౌన్ డౌన్ అంటూ తెదేపా నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అంబటి రాంబాబు దిష్టిబొమ్మను నాయకులు దగ్ధం చేశారు. అనంతరం ఈ సందర్భంగా తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ,:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అంబటి రాంబాబును వెంటనే అరెస్టు చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వైసిపి పార్టీ నుండి అంబటి రాంబాబును వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. గతంలో టిడిపి సానుభూతిపరుడు నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణిని కించపరుస్తూ మాట్లాడితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే ఆ నాయకుడిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ జైలుకు పంపించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు పై కఠిన చర్యలు తీసుకోకపోతే రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని వారు తెలిపారు.

## అంబటి వ్యాఖ్యలపై కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వెంకటేష్ ఆగ్రహం

### క్షమాపణ చెప్పకపోతే తెలుగు మహిళలు ఊరుకోరన్న పరిమళ



హిందూపురం మేజర్ న్యూస్: – ముఖ్యమంత్రి చంద్రబాబుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబు ని ఎవరూ ఒక మనిషిలా చూడటం లేదని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ సభ్యత, సంస్కారం అన్నవి ఏ కోశానా రాంబాబుకు లేనట్టు కనిపిస్తున్నాయన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు ని, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించారన్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబ సభ్యులైనా హర్షిస్తారా అని నిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని.. లేదంటే రాష్ట్రంలో తెలుగు మహిళలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ సూచించారు.



## నిద్ర గట్ల రైతులకు విద్యుత్ సరఫరా లో అధికలోడు సమస్య పరిష్కరించండి

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హేమావతి గ్రామంలో ఉన్న ముందర నిద్ర కట్ట పంచాయతీ రైతులు ధర్నా చేశారు. గత సంవత్సరం నుంచి సమస్య ఉండడంతో ఎన్నిసార్లు ఏఈకి, ఏడికి చెప్పినా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు అని శనివారం ఉదయం నుంచి గేట్లకు కంప చెట్లను వేసి నిరాశన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 60, 70 సంవత్సరాల కిందట వేసినటువంటి లైన్ ఓవర్ లోడ్ కావడంతో ప్రతిరోజు త్రీఫేస్ లైన్ వస్తూనే లైన్లు తెగిపడుతున్నాయి. దీనితోపాటు అప్పటి నుంచి ఉన్నటువంటి అన్ని విద్యుత్ స్తంభాలు ఇనుప స్తంభం కావడంతో వర్షాకాలంలో ఆర్థినింగ్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. దీన్ని పైన విద్యుత్ స్తంభాలు మార్చాలని అధికారులకు చెప్పిన ఎలాంటి మార్పు రాకపోవడంతో రైతుల విరక్తి చెందారు. పలుసార్లు ఈ సమస్యల పైన అధికారుల దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య సమస్య గానే ఉంది గాని ఫలితం మాత్రం శూన్యం. కనీసం ఉదయం నుంచి ఏఈ సిద్దేసుకు చరావాన్ని ద్వారా ఫోన్ చేసిన స్పందించకపోవడం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిద్ర గట్ట పంచాయతీ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వెంటనే లైన్లను మార్చి 14 లైన్లు వేసి సమయానికి కరెంటు ఇవ్వాలని అధికారులను విన్నవించుచున్నారు.లేనియెడల ఉద్యమాన్ని ఉధృత చేయడానికి కూడా వెనకాడబోమని రైతులు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నటరాజ్, ఈరన్న, అశోక్, మంజునాథ్, రవి, రాజన్న, తిమ్మన్న, హనుమంతరాయప్ప, మంజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య





కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలో వెలసిన శ్రీ పట్టాభిరామ స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం కన్నుల పండుగ సాగాయి. ఈ బ్రహ్మోత్సవాలకు మాజీ ఎంపీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న తలారి రంగయ్యకు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు తలారి రంగయ్యకు వేద ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి కృపతో అందరూ బాగుండాలని ఈ సందర్భంగా శ్రీ పట్టాభి రామస్వామి ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సుధీర్, రూరల్ కన్వీనర్ గోళ్ల సూరి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్కి హరి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనంత కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం..

**పలు సమస్యలను లేవనెత్తిన కార్పొరేటర్లు..**

**అందర్నీ సమన్వయపర్చిన కమిషనర్ బాలస్వామి..**

**రాజకీయ అంశాలను ముడిపెడుతూ లేవనెత్తిన ప్రశ్నలకు దీటైన సమాధానాలు చెప్పిన అధికారులు...**



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మేయర్ అధ్యక్షతన శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు వివిధ సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా వార్డుల్లో వీధిలైట్లు పడటం లేదని పదిసార్లు విన్నవించిన డి ఈ దాక్షాయిని పట్టించుకోవడంలేదని అక్కడే ఉన్న డివిజన్ నాయకులు చెబితే లైట్లు వేస్తున్నారని, కనీసం కార్పోరేటర్లకి సమాచారం ఇవ్వకుండా ఉండటంతో తీవ్ర అగ్రహారం వ్యక్తం చేసిన కార్పొరేటర్లు 30 వాట్స్ లైట్స్ వేస్తే ప్రయోజనం ఉండదు 60 వాట్స్ లైట్స్ వేయాలని ఎన్నిసార్లు డి ఈ దాక్షాయిని దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వార్డుల్లో వాటర్ కనెక్షన్ కార్పొరేటర్ చెప్పిన కనెక్షన్ ఇవ్వరు అదే ప్రైవేట్ వ్యక్తులు చెబితే కాసుల కోసం అర్ధరాత్రి అయినా కనెక్షన్ ఇచ్చేస్తారు ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ టాప్ ఇన్స్పెక్టర్ వివరణ తీసుకోవాలి పూర్తి వివరాలు నాకు ఇవ్వండి అంటూ ఎస్సీ రాజ శేఖర్ కి ఆదేశించారు. మరొకసారి ఇలా జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చెత్త సేకరణ పై సరిగా చేయడం లేదని కార్పొరేటర్లు లేవనెత్తడంతో వెంటనే ఈ సమస్యకు పరిష్కారం శాశ్వత ఎమ్ హెచ్ ఓ లేకపోవడంతోనే ఇలాంటి సమస్యలు తరచూ వస్తున్నాయని కార్పొరేటర్లు చెప్పారు. శానిటేషన్ సిబ్బందితో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. ఫ్లైఓవర్ కింద పార్కింగ్ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలని అందరికీ పార్కింగ్ ఏర్పాటు చేసే బాధ్యత నేను తీసుకుంటానని కమిషనర్ హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. పీజీ ఆర్ఎస్ లో అర్జిదారునికి సరైన ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా అర్జీలు క్లోజ్ చేస్తున్నారు వాటిపై కాస్త దృష్టి సారించాలని కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. అయితే కొన్ని రాజకీయపరమైన ప్రశ్నలకు నగరపాలక సంస్థ అధికారులు సైతం దీటైన జవాబులు చెప్పడం ఈ సమావేశంలో హైలైట్ గా నిలిచింది.

# ప్రజలలో పోలీసుల పట్ల గౌరవం పెంచేలా పనితీరు ఉండాలి





## కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐలు మరింత బాధ్యతగా పనిచేయాలి

**జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష నిర్వహించిన**

**శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్**

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :జిల్లాలో చోరీలను నియంత్రించడంలో మరింత కఠినంగా చర్యలు చేపట్టాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఈ సంధర్భంగా పుట్టపర్తి లోని సాయి ఆరామంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.

**ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడుతూ...**

శాంతి భద్రతల పరిరక్షణ, చోరీలు ,గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్షించారు. వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు అందించారు. మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.జిల్లాలో చైన్ స్నాచింగ్ లు జరగకుండా చూడాలన్నారు.రాత్రి వేళల్లో ఎస్ హెచ్ ఓ లు సిబ్బందితో కలిసి బీట్ పెంచాలని,దొంగతనాలు, ప్రాపర్టీ కేసులు చేధించి , రికవరీలు పెంచాలన్నారు. చోరీలు చేయాలంటేనే దొంగల్లో భయం ఏర్పడే విధంగా పోలీస్ చర్యలు ఉండాలన్నారు. ప్రయారిటీ కేసులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతివారం ప్రాపర్టీ అపెండర్స్ ను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని,కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయాలన్నారు.ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. చైన్ స్నాచింగ్ వల్ల నష్టపోయిన బాధ్యతలకు న్యాయం చేయాలని, ప్రతి సబ్ డివిజన్ లో ప్రధానమైన ఐదు కేసులలో మూడు నెలల లోపు ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చూడాలన్నారు.పోక్సో కేసులపై దృష్టి సారించాలన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలన్నారుకోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో నేరం జరిగిన వెంటనే పోలీసులందరూ ఐ హాలర్ట్ అని ఒక మెసేజ్
రూపకల్పనను జిల్లా ఎస్పీ ప్రారంభించారు.

ప్రతి పోలీసు అధికారి నిబద్ధతతో పని చేసి ప్రజలలో పోలీస్ గౌరవం పెంచే విధంగా చూడాలని ఎస్పీ సూచించారు. కేసులలో కోర్టుల పరంగా ఎదురయ్యే లీగల్ సమస్యలు, వివిధ కేసుల పై పుట్టపర్తి జడ్జ్ ముజీబ్ పసపల సయ్యద్ దృష్టికి తీసుకెళ్లగా వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలో ఈ సందర్భంగా జడ్జ్ పోలీస్ అధికారులకు న్యాయ సలహాలు, సూచనలు తెలియజేశారు. ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.

**సత్ఫలితాలు ఇస్తున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు..**

జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ జిల్లాలో ఏర్పాటుచేసిన ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు భార్యా భర్తల కుటుంబ సమస్యలు కౌన్సిలింగ్ ద్వారా సత్ఫలితాలు ఇస్తున్నాయి. కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఒకే నెలలో 36 మంది భార్యా భర్తల వచ్చిన ఫిర్యాదులకు డిఎస్పి శివ నారాయణ స్వామి, సిఐ నారాయణరెడ్డి లు, ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా లాయర్లు అయినా నరసింహులు ప్రభాకర్ రెడ్డిలు, వారికి కోర్టు కేసులలో ఆర్థికంగా మానసికంగా కృంగిపోకుండా భార్యాభర్తలు ఎలా ఉండాలి అనే అంశాలపై వారికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. దీంతో కౌన్సిలింగ్ ద్వారా ఎలాంటి కేసులు నమోదు కాకుండా మంచి ఫలితాలు రావడంతో జిల్లా ఎస్పీ , లాయర్లు నర్సింహులు, ప్రభాకర్ రెడ్డిలను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఇదే స్ఫూర్తి అన్ని సబ్ డివిజన్లో కొనసాగించాలని ఎస్పీ తెలియజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు ,లీగల్ అడ్వైజర్ , సాయినాథ్ ఈ డిఎస్పీలు విజయకుమార్,మహేష్ హేమంత్ కుమార్, నరసింగప్ప శివ నారాయణస్వామి ఇందిరా, ఎస్బిసిఐ వెంకటేశ్వర్లు,సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.



## కూటమి నాయకులు, వెంకటేశ్వర స్వామి భక్తులకు క్షమాపణలు చెప్పాలి



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : సీఎం, డిప్యూటీ సీఎం, కూటమి నాయకులు కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి భక్తులకు క్షమాపణలు చెప్పాలనీ వైకాపా నాయకులు కోరారు. గుంతకల్ పట్టణంలోని రాజేంద్రనగర్లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకాపా మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు కార్యకర్తలతో కలిసి శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శనివారం పూజా కార్యక్రమం నిర్వహించి పాపపక్షాలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చీణూ కూటమి నాయకులు, అధికారంలోకి వచ్చాక వైయస్ జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేసే కుట్రకు తెరలేపాయనీ అన్నారు. భారత దేశంలో కోట్లాదిమంది హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే శ్రీ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదం ఆరోపణలు చేస్తూ వైకాపా హయాంలో తిరుమల లడ్డూ తయారీకి జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యిని వాడారని, ఆ లడ్డూలను భక్తులు తిన్నారని విష ప్రచారం మొదలుపెట్టినట్లు పేర్కొన్నారు. దీనిపై చంద్రబాబు ప్రభుత్వం సిట్ వేస్తే వైకాపా తిరుపతి తిరుమల దేవస్థానం కమిటీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో కేసు వేసి CBI ద్వారా పూర్తిస్థాయిలో దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలియజేశారు. దీంతో రంగంలోకి తిరిగి CBI చార్జిషీట్ దాఖలు చేస్తూ తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని జరిగిన ప్రచారం అబద్ధమని తేల్చి చెప్పినట్లు పేర్కొన్నారు. దీంతో వైయస్ జగన్‌ని రాజకీయంగా ఎదుర్కోలేక, ఆయన వ్యక్తిత్వాన్ని హననం చేయాలనే కుట్రతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఆడిన డ్రామా ప్రజలకు తెలిసిపోయిందినీ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వివిధ అనుబంధ సంఘాల నియోజకవర్గం మండల అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బొలికొండ రంగనాథ స్వామిని దర్శించుకున్న 104 మేనేజర్



అనంతపురం, మేజర్ న్యూస్ : గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలిసిన గొలికొండ రంగనాథ స్వామిని 104 వాహనాల జిల్లా మేనేజర్ కిషోర్ నాయుడు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ దిలీప్ కుమార్ శనివారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. తొండపాడు ఉత్సవ వేడుకలలో భాగంగా స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారి పేరు మీద ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు పెద్ద ఎత్తున స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ సేన జిల్లా అధ్యక్షులు బండారి లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు చంద్రబాబు దేవుడితో సమానం





## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : పేదరికంలో మగ్గిపోతున్న వాళ్ళు, స్వతహాగా బతకలేని వాళ్ళు, సొంత ఖర్చులు పెట్టి మందులు, మాత్రలు కొనలేని వాళ్లందరూ చంద్రబాబు నాయుడుని దేవుడితో సమానంగా భావిస్తున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బొమ్మనహాల్ మండలం ఉప్పరహాల్ గ్రామంలో శనివారం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ఆయన పింఛన్ సొమ్మును పేదలకు పంపిణీ చేశారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 36,762 మందికి ప్రతినెల రూ. 16.10కోట్లు పింఛన్ కింద డబ్బులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే పెన్షన్లు పంపిణీలో పాల్గొంటూ ఉన్నప్పుడు చాలా ఆనందం అనిపిస్తోందన్నారు. ప్రభుత్వ సహకారము ఉంటే తప్ప జరుగుబాటులేని అనేక నిరుపేద కుటుంబాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఒక పెద్ద కొడుకుగా భావిస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో పని చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. బొమ్మనహాల్ మండలం ఉప్పరహాల్ గ్రామంలో పెన్షన్ల పంపిణీ సందర్భంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళినప్పుడు అనేక కుటుంబాల్లో దయనీయ పరిస్థితి చూసి తీవ్ర ఆవేదన కలిగిందన్నారు. నిజంగా చంద్రబాబు నాయకత్వంలోనీ కూటమి ప్రభుత్వం వీరందరినీ ఇంత భారీ ఎత్తున ఆదుకోకపోతే పరిస్థితి ఏమిటనే ప్రశ్న తలెత్తిందన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా పరిశీలించిన కొన్ని కుటుంబాల స్థితిగతుల గురించి ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునివేలు, డిప్యూటీ ఎంపీడీవో రమణ, తుంగభద్ర ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కేశవరెడ్డి, ఎంపీపీ ముల్లంగి నాగమణి నారాయణస్వామి, టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, సింగల్ విండో చైర్మన్ కొత్తపల్లి మల్లికార్జున, సర్పంచ్ భారతి భాస్కర్ నాయుడు, టిడిపి నాయకులు మహేంద్ర, ధనంజయ, పయ్యావుల మోహన్, ఎస్సీ నాగరాజు స్వామి, ఎర్రగుంట్ల వెంకటేశులు, గోరంట్ల వెంకటేశులు, కేపీ వన్నూరుస్వామి, కేశప్ప, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు ఆధ్వర్యంలో హీరేహాళ్ మండల కేంద్రంలో పింఛన్లు పంపిణీ చేశారు.. ఉదయాన్నే సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ఆయన పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది, , మహిళా పోలీస్ శ్వేత, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే అందించడం అభినందనీయమని పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి అన్నారు.. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కాదలూరు పంచాయతీలో లబ్ధిదారులకు సచివాల సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి అందించారు... కార్యక్రమంలో టిడిపి నాయకులు హడగాలి వంద్రప్ప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ం

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ రాయదుర్గం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. దర్గా హొన్నూర్ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలోటిడిపి మాజీ సర్పంచ్ వై కేశప్ప, దర్గా హొన్నూరు గ్రామంలో టీడీపీ నేతలు విఎల్, రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి హెచ్ ఆనంద్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తి నెయ్యి వాడలేదని చార్జ్ షీట్ లో స్పష్టం

### సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప వ్యాఖ్య



అమరాపురం మేజర్ న్యూస్: తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువులు కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నేతలు చేసిన అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీ షీట్ లో స్పష్టం చేయడం జరిగిందని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప వ్యాఖ్యానించారు. దీనికి గాను మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కలియుగ దైవం శ్రీ వెంటేశ్వర స్వామి వారు – కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ మండల కన్వీనర్ తిలక్నాద్ మరియు సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప నేతృత్వంలో స్థానిక వైకాపా నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు టీటీడీ ప్రసాదం లో బాబు చేసింది ఘోరం అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని ఏ ఒక్కటి అమలు చేయలేదని స్పష్టం చేశారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీ దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి లడ్డును నెయ్యితో జంతువుల కొవ్వును కలిశాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి నేతలు ఎల్లో మీడియా ప్రచారం చేసింది మరియు సిబిఐ కి అప్పగించింది. సిబిఐ పూర్తి వివరణ తీసుకొని సుప్రీంకోర్టు నివేదితను సమర్పిస్తే నివేదిక పూర్తిగా వివరించి ఇది అసత్యమని సుప్రీంకోర్టు చివాట్లు పెట్టిందని ఈరలక్కప్ప తెలియజేశారు.

ఇప్పటికైనా కూటమి నేతలు జగన్మోహన్ రెడ్డి ఒకటికి రెండు సార్లు బాగా ఆలోచించి విమర్శించాలని ఆయన పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామికి పూజ చేయించేసి అనంతరం బాబు చేసినటువంటి కుళ్ళు కుతంత్రాలను కరపత్రాలకు ముద్రించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, ఎంపీపీ ఈరన్న, సర్పంచులు సదానంద గౌడ్, నాగవేణి జితేంద్ర, ఎంపీటీసీ నారాయణ గౌడ్, మాజీ డైరెక్టర్ వీరకేతప్ప, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు శివన్న, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణప్ప, జిల్లా ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు బీడీ నరసింహ, మాజీ సర్పంచ్ ప్రసాద్, నాయకులు జె కే నర్సింమూర్తి ఆటో తిప్పయ్య, రంజిత్, యోగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని 20వ వార్డులో క్లస్టర్ ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ సాలంకి హనుమంతరావు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సచివాలయ ఉద్యోగులతో కలిసి వార్డు పరిధిలోని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు మాజీ కౌన్సిలర్ వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వార్డు టిడిపి మహిళా కార్యకర్తలు నీరజ, వెంకటలక్ష్మి, ఆదెమ్మ, రత్నమ్మ, శోభారాణి, అంజనమ్మ, లక్ష్మీ బాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మండలంలోని జగరాజుపల్లి ఏపీ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నారు. ఆదర్శ పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా శనివారం సరస్వతి పూజ నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదో ప్రిన్సిపల్ రాణా ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా రాయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### తప్పుడు ప్రచారంతో..

# కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీస్తారా?

**- చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు సద్బుద్ధి ప్రసాదించు స్వామీ**

**-- అనంతపురంలోని వైసీపీ కార్యాలయం వద్ద పాప పరిహార పూజలు**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పవిత్రమైన తిరుమల లడ్డు అంశంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నేతలు చేసిన తప్పుడు ప్రచారాలు పూర్తిగా అబద్ధమని సీబీఐ సిట్ నివేదికతో తేలిపోయిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఇలాంటి దుష్ప్రచారాలు పునరావృతం కాకుండా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. తిరుమల లడ్డూ అంశంలో కూటమి నేతలు తప్పుడు ప్రచారాలు సాగిస్తూ కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన చర్యలకు నిరసనగా శనివారం వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయం వద్ద శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటంతో పాప పరిహార పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, మహ లక్ష్మి శ్రీనివాస్, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ తిరుమల లడ్డూ ప్రసాదంపై కూటమి ప్రభుత్వం కావాలనే చేసిన అసత్య ప్రచారాలను వైసీపీ నాయకులు ఖండించారు. వారు మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు చేసిన దుష్ప్రచారాలు పూర్తిగా అబద్ధమని సిట్ నివేదికతో తేలిందని, ఇకనైనా ఇలాంటి ప్రచారాలకు స్వస్తి పలకాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవాలయాల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడినే, దేవాలయాన్ని కూడా వదలకుండా చేసిన దుష్ప్రచారాలు తగవన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని స్పష్టమైన తర్వాత కూడా నిజాన్ని అంగీకరించకుండా మళ్లీ ఫ్లెక్సీలు పెడుతూ దుష్ప్రచారాలు చేయడం సరికాదని విమర్శించారు. కూటమి నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. పాప పరిహార పూజా కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు..



మడకశిర, మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆదేశాలమేరకు తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్రకార్యాలయంలో రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని అదేవిధంగా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చల్లా మధుసూదన్ రెడ్డిని, జీను మహేష్ ను నందిగామ సురేష్ ను, వజ్ర భాస్కర్ రెడ్డి ని రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగ కార్యదర్శి నాఘభూషణ్ రెడ్డి వైసీపీ నాయకులతో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాఘభూషణ్ రెడ్డి మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మనురు పంచాయతీ ఉప్పిడిపల్లిలో వేటలు నరికిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలను కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టిన తీరును ఆయన నాయకుల కు వివరించారు. పార్టీకి కష్టకాలంలో ఉన్నప్పుడు రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డి అండగా ఉంటూ, మాలాంటి కార్యకర్తలకు భరోసా ఇస్తూ బెయిల్ ఇప్పించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి జేఎన్ నాగభూషణ్ రెడ్డి, ఉప్పిడిపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు ధనుంజయ రెడ్డి, అర్జున్ ,నరేష్ రెడ్డి, లోకేష్ ,నాగరాజ్ ,పట్టణ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డిగోపాలప్ప ,రంగప్ప ,చౌడప్ప బాలాజీ , భక్తర పల్లి రాజశేఖర్ ఈచలడ్డీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భర్త మృతి చెందిన నెలలకే స్పౌజ్ పింఛన్ మంజూరు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వృద్ధాప్య పింఛను తీసుకుంటూ భర్త మృతి చెందిన మరో నెలకే బాధిత మహిళకు స్పౌజ్ కేటగిరీ కింద వితంతు పింఛను మంజూరు చేసే విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకురావడం హర్షనీయమని తెదేపా 11వ వార్డు బూత్ కన్వీనర్ శంకర సుదర్శన్, కో కన్వీనర్ బెస్త ప్రవీణ్ అన్నారు. కొత్తగా మంజూరైన స్పౌజ్ వితంతు పింఛన్ ను బూత్ కన్వీనర్ శంకర సుదర్శన్ సచివాలయ సిబ్బందితో కలిసి శనివారం లబ్ధిదారు ఉదయగిరి రామలక్ష్మమ్మ ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని 11వ వార్డులో ఉదయగిరి సత్యనారాయణ శెట్టి గత కొంతకాలంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ తీసుకునేవాడని గుర్తు చేశారు. గత నెలలో అనారోగ్యంతో ఆయన మృతి చెందడంతో అతని భార్య ఉదయగిరి రామలక్ష్మమ్మకు స్పౌజ్ కేటగిరీ కింద వితంతు పింఛను మంజూరైనట్లు తెలిపారు. గతంలో వితంతు పింఛను కోసం మహిళలు కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప ఆలోచనతో భర్త చనిపోయిన మరుసటి నెలలోనే ఎలాంటి దరఖాస్తు చేయకుండానే బాధిత మహిళకు స్పౌజ్ కేటగిరీ కింద వితంతు పింఛను అందిస్తున్నారని గుర్తు కొనియాడారు. స్పౌజ్ పింఛను మంజూరు చేయించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు కు పింఛను లబ్ధిదారు ఉదయగిరి రామలక్ష్మమ్మ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మంగళ నవీన్ కుమార్, గోరంట్ల ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రం పరిశుభ్రతలో అధమం..





### మాటలకే పరిమితమైన నేతల హామీలు..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తి మున్సిపాలిటీ పరిశుభ్రతలో రాష్ట్రంలో చివర స్థానంలో నిలిచింది. దశాబ్దం క్రితం పంచాయతీ గా ఉన్న పుట్టపర్తిని ప్రభుత్వం నగర పంచాయతీగా ఏర్పాటు చేసింది. నగర పంచాయతీగా మారిన సమయం నుంచి ఇంటింటా వెలువడే చెత్తను సకాలంలో డంప్ యార్డ్ కు తరలించాల్సిన అధికారులు, చెత్తను తరలించే వాహనాల లోపంతో సక్రమంగా చెత్తను సకాలంలో తరలించలేకపోతున్నారు. ఏడాది క్రితం నగర పంచాయతీగా ఉన్న పుట్టపర్తిని పురపాలక సంఘం గా ఏర్పాటు చేశారు. పురపాలక సంఘముగా మారిన తర్వాత మున్సిపాలిటీకి అవసరమైన సిబ్బందిని, చెత్తను తరలించే యంత్రాలను మంజూరు చేయాల్సిన అధికారులు వాటిపై దృష్టి సారించకపోవడంతో పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో చెత్త దిబ్బలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో పరిశుభ్రతలో పుట్టపర్తి మున్సిపాలిటీ చివరి స్థానంలో ఉందని సాక్షాత్తు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పేర్కొనడం గమనార్హం. దాదాపు ఐదు సంవత్సరాల క్రితం పుట్టపర్తి మున్సిపాలిటీ నుంచి డంప్ యార్డ్ కు చెత్తను తరలించడానికి ప్రభుత్వం రెండు కంపాక్ట్ వాహనాలను మంజూరు చేసింది. ఏడాది క్రితం రెండు వాహనాలు మరమ్మత్తుకు గురికాగా శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా అధికారులు ఒక వాహనానికి మరమ్మత్తులు చేయించారు. మరో వాహనం మున్సిపల్ కార్యాలయం ఎదుట దిష్టిబొమ్మలా దర్శనమిస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల నుంచి చెత్తను సేకరించడానికి అధికారులు అద్దె ప్రాతిపదికన మూడు ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. అద్దె ట్రాక్టర్లకు అధికారులు సకాలంలో బిల్లును చెల్లించకపోవడంతో కొంతకాలం క్రితం సంబంధిత యజమాని ఒక ట్రాక్టర్ ను నిలిపివేశారు. మున్సిపాలిటీకి చెందిన యంత్రంతో పాటు రెండు ట్రాక్టర్ల ద్వారా సక్రమంగా చెత్తను తరలించకపోవడంతో ప్రతిరోజు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో కల రహదారులపై చెత్త దిబ్బలు దర్శనమిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో చెత్తను ఊడ్చి తరలించడానికి దాదాపు 50 మంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ సకాలంలో చెత్తను తరలించకపోవడంతో ప్రభుత్వం చేపట్టిన సర్వేలో పుట్టపర్తి మున్సిపాలిటీకి చివరి స్థానం లభించింది. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తి మున్సిపాలిటీ పరిశుభ్రత విషయంలో చివరి స్థానంలో నిలవడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత ఏడాది నవంబర్ లో జరిగిన శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరాం పుట్టపర్తికి వచ్చిన సందర్భంలో పుట్టపర్తి మున్సిపాలిటీకి రెండు కంపాక్ట్ వాహనాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వగా, ఆ హామీ ఇప్పటికీ నెరవేరకపోవడం గమనార్హం.

# సభ్య సమాజం తలదించుకొనేలా..

## అచ్చోసిన ఆంబో తుల్లా ప్రవర్తించిన రాంబాబును కఠినంగా శిక్షించాలి : మనోహర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వైకాపా పార్టీకి రాజకీయ భవిష్యత్తు లేదని ఉక్రోషంతో సభ్య సమాజం తలదించు కొనేలా చూసిన ఆంబోతుల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అనైతిక పదజాలంతో వ్యక్తిగత దూషణలకు పాల్పడిన అంబటి రాంబాబును తక్షణమే అరెస్టు చేయాలని, భవిష్యత్తులో ఎవరు ఇటువంటి వ్యాఖ్యలు చేయడానికి భయ పడేలా కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొ న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు చేసిన వ్యక్తిగత, అనైతిక పదజాలంతో దూషించిన దానికి నిరసనగా శనివారం స్థానిక జాతీయ రహదారిపై వందలాదిగా తరలి వచ్చిన తెలుగుదేశం నాయకులు ఆగ్రహం తో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనైతిక విధానాలు, అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు, వ్యక్తిగత దూషణలు విధానా లుగా పుట్టిన వైకాపా వాటిని అమలుచేసి, గత ఎన్నికల్లో ప్రజల చేత తీరస్కరింపబడిన పద్ధతి మార్చుకోక అవే విధానాలను నేటికీ అనుసరిస్తున్నారన్నారు. రెండు సంవత్సరాల కూటమి పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, రాష్ట్ర పురోభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికల కారణంగా ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక, తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని ఉక్రోషంతో వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారున్నారు. సుదీర్ఘ రాజకీయ, పాలన అనుభవం కలిగి దేశంలోని సీనియర్ నాయకుడుగా గుర్తింపు పొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును, గౌరవించక, బజారులో బజారు మాటలను మాట్లాడిన అంబటి రాంబాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అధికారం ఉన్ననాడు దౌర్జన్యాలు దాడులు అవినీతి అక్రమాలకు, పాల్పడి, ప్రశ్నించిన వారిని సభ్యసమాజం తలదించుకునేలా అనైతిక పదజాలంతో దూషించి ప్రజల తిరస్కారానికి గురి అయిన, వారి విధానాలు మార్చు కొనిలేక, గత వైకాపాలనలో గాడిదప్పిన ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణానికి అభివృద్ధికి పాటుపడుతున్న విధానాలను చూసి ఓర్వలేక వ్యక్తిగత దూషణలకు పాల్ప డుతున్నారన్నారు. గతంలో వ్యక్తిగత దూషణలకు పాల్పడి ప్రజలచేత తిరస్కారానికి గురి అయిన వారికి బుద్ధి రాలేదన్నారు. వారి రాజకీయ దిగజారుడు తనానికి ఇవి నిదర్శనమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని పబ్లిక్ గా వ్యక్తిగత దూషణలతో అనైతిక పదజాలాన్ని వినియోగించిన అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలని వారి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి మండల వ్యాప్తంగా గల గ్రామాల నుండి పెద్ద ఎత్తున తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.

## రూ.6లక్షల30వేలు విలువ చేసే, 66గొర్రెలను తరలిస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన ఎస్ఐ

### ముగ్గురు గొర్రెల దొంగలు అరెస్ట్

### గతంలో పలు జిల్లాల్లో వీరుపై పలు కేసులు నమోదు ఎస్సై

### ఎస్సై కు కృతజ్ఞతలు తెలిపిన గొర్రెల యాజమాన్యులు





కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నూతిమడుగు గ్రామ సమీపంలో రూ.6లక్షల30వేలు విలువ చేసే 66 గొర్రెలను తరలిస్తున్న ముఠాను ఎస్ఐ లోకేష్ పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవిబాబు పర్వేక్షణలో రూరల్ సీఐ నీలకంటేశ్వర ఆధ్వర్యంలో ఇలాంటి కేసులను సేదిస్తున్నట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. మండల లో గత కొద్ది రోజుల్లోగా గొర్రెల దొంగతనం జరగడంతో ప్రజలు పోలీస్ స్టేషన్లో పలు కేసులను నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అదేవిధంగా నూతిమడుగు గ్రామ సమీపంలో గొర్రెలు ముఠా 66గొర్రెలను దొంగలించి తరలిస్తున్న సమాచారాన్ని అందుకొని 66 గొర్రెలను, గొర్రెలు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. అండేపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు ఎరుకుల నారాయణ అలియాస్ ఎర్రోడు, ఎరుకుల రాము, ఎరుకుల నరేంద్ర అనే వ్యక్తులను అరెస్టు చేశామని, వీరిపై పలు జిల్లాల్లో పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీరిపై పిడి యాక్ట్ పెడతామని ఎస్ఐ లోకేష్ తెలిపారు. మండలంలోని అనుమాన వ్యక్తులు, ఏ గ్రామానికి వచ్చిన పోలీసులను సంప్రదించాలని మండల ప్రజలకు ఎస్ఐ లోకేష్ విజ్ఞప్తి చేశారు. వీరిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.







## డా బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే

### రూ.30లక్షల సిసి రోడ్లు, రూ.10లక్షల కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

### లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### రాష్ట్రంలో పేదలకు అండగా కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు, మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆవిష్కరించారు. మండల పరిధిలోని ములకనూరు గ్రామంలో ప్రజల ఇళ్ల వద్దకు వచ్చి ఎమ్మెల్యే పెన్షన్లు పంపిణీ చేసిన అనంతరం విగ్రహ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతినెల ఒకటవ తేదీన ప్రజల ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్లు అందించడం సంతృప్తిని కలిగిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రూ.30లక్షల సిసి రోడ్లు రూ.10లక్షల కమ్యూనిటీ భవన్ కి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు అనంతరం లబ్ధిదారులకు ఇంటి పట్టాలను ఎమ్మెల్యే అందజేశారు. రాష్ట్రంలో పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పయనించే విధంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు కూటమి ముఖ్యమంత్రిని కొనియాడారు.

## బీమా సంకల్పం ప్రేరణాత్మక సమావేశం విజయవంతం




హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని హిందూపురం తపాలా డివిజనల్ ఆఫీస్ లో శనివారం డివిజన్ సూపర్డెంట్ రెడ్డి బాషా పర్యవేక్షణలో భీమా సంకల్పం ప్రేరణాత్మక సమావేశం విజయవంత ంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఎస్డి విజయవాడ సూపరింటెండెంట్ వై.వి.ఎన్. రవి శేఖర్ హాజరయ్యారు.మునుపటి భీమా సంకల్పం డ్రైవ్ లో ఉత్తమ ప్రదర్శన చేసిన సిబ్బందికి బహుమతులు అందించారు.ఈ సమావేశం సిబ్బందిని మరింత ప్రేరేపించి, భీమా సంకల్పం లక్ష్యాల సాధనకు ఉత్సాహాన్ని పెంచింది. ఈ కార్యక్రమంలో హిందూపురం హెచ్ ఓ, డివిజనల్ ఆఫీసు సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు అవార్డు



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అనంతపురం పోలీస్ గ్రౌండ్లో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామానికి చెందిన కే ప్రవీణ్ అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న కే ప్రవీణ్ తండ్రి కే ఆనంద్ తన కుమారుడు చిన్న వయసులోనే అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామానికి చెందిన వివిధ శాఖ అధికారులు సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## మాజీ మండల సమాఖ్య అధ్యక్షురాలు అనారోగ్యంతో మృతి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : మండలంలోని దర్గా హోన్నూర్ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు దివాకరప్ప భార్య మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు జయమ్మ స్వర్గస్తులైనారు. వారి కుటుంబానికి టిడిపి నాయకులు వన్నల్లి, కేపీ, వన్నూరు స్వామి, రామస్వామి, యుగంధర్, లింగరాజు తదితరులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి మీ కుటుంబానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని టిడిపి ప్రభుత్వం ఉన్నంతవరకు కూడా మీ కుటుంబానికి అండదండ ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి భరోసా కల్పించారు.

## తిరుపతి లడ్డు నెయ్యి కల్తీపై విష ప్రచారం తగదు: వైసిపి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని కూటమినేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అందులో జంతువుల కొవ్వు లేదని కోర్టు నిర్ధారించి దని ఇకనైనా అలాంటి నీచమైన సంస్కృతిని మానుకోవాలని వైయస్ఆర్సీపీ నాయకులు శనివారం పుట్టపర్తి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. వైయస్సార్సీపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపుమేరకు పుట్టపర్తి లోని సత్యమ్మ గుడి కూడలిలో ఆంజనేయస్వామి దేవాలయంలో వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు పూజలు నిర్వహించారు. లడ్డు వివాదంపై చంద్రబాబు నాయుడు క్లారిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో జంతువుల కొవ్వును వాడారని, ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. లేదా ల్యాబ్ నివేదికపై నిర్దిష్ట ప్రకటన చేయాలని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతీశాయని దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, మండల కన్వీనర్ రవి నాయక్, గ్రామీణ కన్వీనర్ ఈశ్వరయ్య, మాజీ మండల కన్వీనర్, రంగారెడ్డి, గంగాధర్, పెదపల్లి తిరుపాల్ నాయక్, పుట్టపర్తి మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకుతున్న అశ్వర్థం మాఘమాసం బ్రహ్మోత్సవాలు

- 2వ వారం ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- చిన్నారులను ఉత్తేజ పరిచిన జేసి ప్రభాకర్ రెడ్డి



పెద్దపప్పూరు, మేజర్ న్యూస్: పెద్దపప్పూరు మండలం అశ్వర్థంలో శ్రీ అశ్వర్థ నారాయణస్వామి, శ్రీ చక్ర భీమలింగేశ్వరస్వామి మాఘమాసం బ్రహ్మోత్సవాలు అంబరాన్ని తాకుతున్నాయి. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో రెండవ వారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డిశనివారం దగ్గర ఉండి చిన్నారులను ఉత్తేజ పరిచారు. అనంతరం ఏర్పాట్లు తదితర వాటిపై ఛైర్మన్ శంకర్ రెడ్డి, ఈఓ సుబ్రమణ్యం అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

# నిరుపేద మహిళలకు ఉచితంగా తోపుడు బండ్లు, రజక మహిళలలకు ఇస్త్రీ పెట్టెలు,




- పంపిణీ చేసిన వీఆర్. రామిరెడ్డి, వీఆర్. వెంకటేశ్వర్ రెడ్డి...

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని విఆర్ కార్యాలయంలో శనివారం నిరుపేద మహిళలకు లక్ష రూపాయలు విలువ చేసే ఐదు తోపుడుబండ్లు, అలాగే రజక మహిళలకు రూ. 40వేలు విలువచేసే 20 ఇస్త్రీ పెట్టెలు ఉచితముగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అధిక శాతం పురుషులు వ్యసనాలకు బానిసలై కుటుంబ భవితవ్యాన్ని కాలరాయుచున్నారు. కాబట్టి మహిళలు చైతన్యమూర్తులు కావాలని మా ఆశయం. నిరుపేదలు వారి బ్రతుకు నిస్సారం కాకుండా ఆశావాద దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి. ఆశ మనిషికి శ్వాస లాంటిది. మనిషి ఎన్నేళ్లు జీవించాడు అన్నది ముఖ్యం కాదు ఎలా జీవించాడు అన్నదే ముఖ్యం. కనుమరుగై పోతున్న మానవ బంధాలు, బాంధవ్యాలు, సంస్కృతి, సంస్కారాలు ఈ మహోన్నతమైన విలువల గురించి సమాజం మేల్కోవాలి. లేకపోతే వచ్చే భావితరంలో మనిషి మానవ మృగంగా మారే ప్రమాదం ఎంతైనా ఉంది. తాడిపత్రి పట్టణంలో ప్రతి వార్డులో ఏదో రూపంగా విడతల వారీగా మా సేవలు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ పొలిటికల్ నాయకుడు గజ్జల రామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామాంజనేయులు రెడ్డి , నాగేశ్వర్ రెడ్డి,రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో పర్యటించిన కౌన్సిలర్ రేష్మ



తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని 27వ వార్డు ఆసుపత్రి పాలెంలో కౌన్సిలర్ రేష్మ పర్వీన్ శనివారం పర్యటించారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.అలాగే ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పట్టణాభివృద్ధి, ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్

- యార్డులో సమస్యలపై వినతి



తాడిపత్రి, మేజర్ న్యూస్: పరిశ్రమలు, ఆహార శుద్ధిశాఖ మంత్రి అనంతపురం జిల్లా ఇన్ ఛార్జ్ టి.జి.భారత్ ను మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగరాగిణి మర్యాదపూర్వ కలిశారు.శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి విగ్రహ మండపం ఆవిష్కరణ కార్యక్రమంనకు విచ్చేసిన మంత్రిని చైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు వ్యవసాయ మార్కెట్ కమిటీ తాడిపత్రికి, సంబంధించి 5గురు యార్డు అసిస్టెంట్ పోస్టు తాత్కాలిక పద్ధతి పై నియమించుటకు వివరించారు. ప్రతిపాదనలపై మంజూరు కొరకు గుంటూరు మార్కెటింగ్ కమిషనర్ కి సిఫార్సు చేయవలసినదిగా లేఖ ద్వారా మంత్రిని కోరారు. అనంతరం మంత్రి లేఖను పరిశీలించి సంబంధిత రాష్ట్ర మార్కెటింగ్ కమిషనర్ గుంటూరు కి, మంజూరు కొరకు సిఫార్సు చేయుటకు వెంటనే అంగీకారం తెలిపారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్




హిందూపురం మేజర్ న్యూస్ : విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పిడిఎస్యు ,వైయస్సార్ ఎస్ యు, పి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు శనివారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి, కదిరిష్, మంజుల నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నిటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. దానితోపాటు హిందూపురం పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల.ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ హాస్టల్స్ సొంత భవనాలు లేక అద్దె భవనాలలో అసౌకర్యాలనడుమ నడిపిస్తున్నారు వీటికి స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ పాఠశాలల ఆవరణ లోనే మధ్యాహ్నం భోజనాన్ని వండి విద్యార్థులకు అందించాలి, హాస్టల్స్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 6500 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకొని ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కళాశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 77 జీవో ని రద్దుచేసి పీజీ ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కారం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు కేశవ, ప్రసాద్, అరవింద్ ,సంజయ్ ,హరీష్ ,గణేష్ ,ముజాహిద్, భగవాన్ పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత విగ్రహ ఆవిష్కరణ

- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి టీజీ భరత్



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రిలోని కడప రోడ్డు నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం వాసవి మాత విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు.32 అడుగుల వాసవి మాత మండపం విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 12 అడుగుల వాసవి మాత విగ్రహాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తాడిపత్రిలో ప్రధాన రహదారి వద్ద వాసవి మాత మండపాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి లకు ఆర్యవైశ్య సంఘం సభ్యులు రుణపడి ఉంటారన్నారు. అలాగే ఇక్కడ వాసవి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతాన్ని వాసవి సర్కిల్ గా నామకరణం చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. 2019-24 మధ్యకాలంలో వ్యాపారస్తులను గత ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోకి కార్పొరేట్ వ్యాపార సంస్థలు పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు సాధిస్తున్నాయని వాటి వల్ల రాష్ట్ర ఆదాయం పెరగడంతో పాటు ఉపాధి లభిస్తుందన్నారు. తాడిపత్రిలో ఇలాంటి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆర్యవైశ్యులకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమ నాగ రాగిణి, ఆర్యవైశ్య సంఘ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శ్రీ శివ సాయి బాబా మందిరాన్ని సందర్శించిన మంత్రి టీజీ భరత్

తాడిపత్రి పట్టణం సంజీవ నగర్ లో వెలసిన శ్రీ శివ సాయి మందిరం ని మంత్రి టీజీ భరత్ సందర్శించారు. బాబా మందిరంలో 5లక్షల వ్యయం తో నూతనంగా ఏర్పాటుచేసిన భిక్ష ప్రసాదం వండుతున్న సాయిబాబా విగ్రహాన్ని ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. తదనంతరం బాబాను దర్శించుకున్నారు.గుడిలో పూజలు అందుకునే షిరిడి సాయి ఏక శిలా విగ్రహం మన దేశంలోనే అత్యంత ఎత్తైన సాయిబాబా విగ్రహం అని తెలుసుకొని , దీనికి వరల్డ్ రికార్డు ఇండియా వారి అవార్డు కూడా వచ్చింది అని ఆలయ నిర్వాహకులు వివరించారు. అద్భుతంగా ఉందని ఆయన కితాబు ఇచ్చారు. జెసి ప్రభాకర్ రెడ్డి సొంత నిధులు వెచ్చించి ఆలయాన్ని నిర్మించారని నిర్వాహకులు మంత్రి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి మరియు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ జెసి ప్రభాకర్ రెడ్డి తో కలిసి టీజీ భరత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దయెత్తున షిరిడి సాయి భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రారంభోత్సవం: తాడిపత్రి పట్టణం మునిసిపల్ కార్యాలయం సమీపం నుంచి శ్రీ శివసాయి మందిరం వరకు రూ. 40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డును ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్ ,ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి ప్రారంభించారు.తదనంతరం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా టీజీ. భరత్ మరియు ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, టిడిపి నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు.. నువ్వు మనిషివేనా

- అంబటి వ్యాఖ్యలపై ఫైర్ అయిన కుంచపు వడ్డే వెంకటేశులు..
- క్షమాపణ చెప్పకపోతే కఠిన చర్యలు తప్పవు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని వ్యక్తిగతంగా విమర్శించిన అంబటి రాంబాబును వెంటనే వైసీపీ నుంచి సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు డిమాండ్ చేశారు. అంబటి వ్యాఖ్యలపై ఆయన ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభ్యత, సంస్కారమన్నవి ఏకోశానా రాంబాబుకు లేనట్టు కనిపిస్తున్నాయన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజంగా ఉంటాయన్నారు. గతంలో కూడా వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబుని, కూటమి నాయకులను ఇష్టానుసారం దూషించారన్నారు. ఆరోజే జగన్ వీటిని ఖండించి ఉంటే.. రాంబాబు లాంటి వారు ఇంత బరితెగించి మాట్లాడి ఉండే వారు కాదన్నారు. ఆయన వ్యాఖ్యలు కనీసం కుటుంబసభ్యులైనా హర్షిస్తారా.. అని నిలదీశారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని.. లేదంటే రాష్ట్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసి.. తన సంస్కారాన్ని కాపాడుకోవాలని కుంచపు వడ్డే వెంకటేశులు, దేవర్ల మురళి, నరేష్, బాషా సూచించారు.





## 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : లేబర్ కార్డులను రద్దు చేయాలని, వీ బిజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి అధ్యక్షతన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలోనే ఉపాధి హామీ కూలీలకు నష్టం చేకూర్చేలా.. తీసుకొచ్చిన వి బి జి రామ్ జీ పథకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. గాంధీ పేరు మీదుగా తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికి వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని పలు డిమాండ్లతో కూడిన సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున రాజారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, కేశవరెడ్డి, రామకృష్ణ, శ్రీరాములు, గోపాలు, టి నారాయణస్వామి, పద్మావతి ,రాష్ట్ర సమితి సభ్యులు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## అంబటిని అరెస్టు చేయాలి..

### కాలవ డిమాండ్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబును అసభ్యంగా దూషించిన మాజీమంత్రి అంబటి రాంబాబును తక్షణం అరెస్టు చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. అతని వ్యాఖ్యలు వైసీపీ హీన సంస్కృతికి నిదర్శనమని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రాధినేత అయిన ముఖ్యమంత్రిని దారుణంగా దూషించడడం అంబటి పైశాచికత్వాన్ని చాటుతోందన్నారు. వైసీపీ.కి రాజకీయ భవిష్యత్తు లేదని తెలిసి అంబటి లాంటి వాళ్లు ఫ్రస్టషనుతో ఇలాంటి నీచమైన మాటలకు దిగజారుతున్నారని కాలవ దుయ్యబట్టారు. ఇలాంటి దుష్ట వ్యక్తులకు రాజకీయాల్లో చోటు ఉండకుండా చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. అంబటిపై కఠిన సెక్షన్లతో కేసు పెట్టి జైలుకు పంపాలని కాలవ పోలీసులను కోరారు.

## డిఏ బకాయిలు జెడ్పిపిఎఫ్ వ్యక్తిగత ఖాతాలకు జమ చేయాలి.. ఆపస్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెక్కల శీను కి డిఏ బకాయిలు జడ్పిపిఎఫ్ వ్యక్తిగత ఖాతాలకు జమ చేయాలని వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 2020 లో ఇచ్చిన జీవో నంబర్ 94 ఉత్తర్వుల ప్రకారం డిఏ బకాయిలు జడ్పిపిఎఫ్ వ్యక్తిగత ఖాతాలకు జమ చేయాలని తెలపగా నేటి వరకు చాలామంది ఉపాధ్యాయులకు మన జిల్లా నందు జమ కావడం లేదు మరి ఇతర జిల్లాలలో జమ కావడం జరిగినది. ఆరు విడుతలు గా 2020 లో డిడిఓ లు ట్రెజరీ లో బిల్లుల సబ్మిట్ చేయడం జరిగినది. సదరు బిల్లలు 2022లో సి ఎఫ్ ఎం ఎస్ లో కూడా అడ్జస్ట్మెంట్ పీఎఫ్ అకౌంట్ కి శాంక్షన్ చేశారు . కానీ మన జిల్లా లో నేటి వరకు అమౌంట్ జమ కావడం లేదు. కార్యాలయంలో సంప్రదించగా పిడి అని ఉన్నది. కావున సాంకేతిక కారణాల వలన చేయలేకపోతున్నాం అని తెలపడం జరిగినది.. మరి ఏవో లెక్కల శీను మాట్లాడుతూ సాంకేతిక కారణాల వలన ఆలస్యమైనది మొత్తం కార్యాలయ సిబ్బంది అదే పనిలో నిమగ్నమయ్యారు. డిడిఓ లు కూడా షెడ్యూల్ పంపిస్తున్నారు. తొందరలోనే వ్యక్తిగత ఖాతాలకు జమ చేస్తామని తెలిపారు.

# వ్యాపార రంగానికి అనంతపురం కేరాఫ్‌గా మారింది

## మలబార్ జువెలర్స్ దుకాణం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

**గత 18నెలల్లో అనేక సంస్థలు అనంతపురంకి వచ్చాయి**

**ఇక్కడ వ్యాపారాలు చేసే వారికి తమ సహకారం ఉంటుందన్న ఎమ్మెల్యే**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం నగరం వ్యాపార రంగానికి అత్యంత అనుకూలమైన ప్రాంతమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నగల దుకాణాన్ని సప్తగిరి సర్కిల్ వద్దకు మార్చగా.. ఆ దుకాణాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. దుకాణ నిర్వాహకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. మలబార్ జువెలర్స్ వారికి రెండు రాష్ట్రాల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన, అందరికంటే తక్కువ ధరలతో నగలు అందిస్తున్న వారుగా పేరుందన్నారు. వారు రాష్ట్రంలో మరిన్ని దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత 18నెలల కాలంలో నగరానికి అనేక వ్యాపార సంస్థలు వచ్చాయన్నారు. ఇక్కడ ఉపాధి కల్పిస్తూ.. వ్యాపారాలు చేసుకునే వారికి తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. అయితే ఏ సంస్థ వచ్చినా అందులో స్థానికులకు ఎక్కువగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు.





## శ్రీ చైతన్య లో అట్టహాసంగా డాక్టర్ బి.ఎస్.రావు జోనల్ స్పోర్ట్స్ మీట్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ పాములరాయి బ్రాంచ్ లో శనివారం డాక్టర్ బి.ఎస్.రావు జోనల్ స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా జరిగినది. ఈ స్పోర్ట్స్ మీట్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అనంతపురం జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు, అనంతపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ కి శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉమ్మడి అనంతపురం జిల్లా ఏజీఎం సుబ్బారెడ్డి స్వాగతం పలికారు. ముఖ్య అతిథులతో కలిసి ఏ జి ఎం శ్రీ సుబ్బారెడ్డి డాక్టర్ బి.ఎస్ రావు గారికి పుష్పాంజలి సమర్పించి అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి, జాతీయ పతాకమును, క్రీడా పతాకమును ఆవిష్కరించి స్పోర్ట్స్ మీటును ప్రారంభించారు. అనంతరం అనంతపురం టౌన్, జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల నుండి వచ్చిన విద్యార్థులతో బ్రాంచుల వారీగా మార్చ్ ఫాస్ట్ ను నిర్వహించారు. శాంతికి చిహ్నమైన పావురాలను మరియు బెలూన్లను ముఖ్య అతిథుల చేతులు మీదుగా ఎగురవేశారు. అనంతరం ఏజీఎం సుబ్బారెడ్డి క్రీడలలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి అన్ని శ్రీ చైతన్య బ్రాంచుల నుండి దాదాపు 1500 మంది విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్నారు. ఇందులో హై స్కూల్ విద్యార్థులందరికీ కోకో, వాలీబాల్, త్రో బాల్, రన్నింగ్ రేస్ మరియు షార్ట్ పుట్ క్రీడలను, ప్రైమరీ విద్యార్థులకు రిలే గేమ్స్, బాల్ త్రో, రన్నింగ్ రేస్ నిర్వహించారు. ఈ క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్లు, ట్రోఫీలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీ వీర్రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక పరిపక్వత సాధించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అటువంటి క్రీడలు ఆడటానికి తగిన ప్రోత్సాహం అందించడంలో శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ఎప్పుడు ముందంజలో ఉంటుందని అభినందించారు. మరొక ముఖ్య అతిథి అనంతపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ మాట్లాడుతూ.. తరగతి గది విద్యార్థులకు జ్ఞానాన్ని అందిస్తే, ఆట స్థలం విద్యార్థులకు తమ భావోద్వేగాలను ఎలా అదుపు చేసుకోవాలో చెబుతుందని అన్నారు. క్రీడలు ఆడటం వలన విద్యార్థులకు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని పెంపొందించుకుంటారని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, డీన్ లు, కోఆర్డినేటర్లు, రాష్ట్రస్థాయి ఆర్పీలు, ఏఆర్పిలు, పీఈటీలు, ఏవోలు, క్యాంపస్ ఇన్చార్జులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మహిళా సాధికారతపై జాతీయ సదస్సు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఎంపవరింగ్ ఉమెన్ అఫ్ పేజెస్ అండ్ పిక్సెల్స్ ఫ్రమ్ ఉల్నెరాబిలిటీ టు ఏజెన్సీ అనే అంశంపై ఘనంగా జాతీయ సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూజారి పద్మశ్రీ, సెమినార్ కన్వీనర్ డాక్టర్ తాళంకి జీవన్ కుమార్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సి. భానూజ (సెక్రటరీ, రెడ్స్) మాట్లాడుతూ.. స్త్రీ సాధికారత, బాలల హక్కుల ప్రాధాన్యతను ఆమె వివరించారు. ముఖ్యంగా సమాజంలో వేళ్లూనుకున్న బాల్య వివాహాలను అరికట్టడానికి ఉన్న చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. గాజుల పద్మజ (సీనియర్ న్యాయవాది) మహిళల రక్షణ చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే వివక్ష, వేధింపుల పట్ల విద్యార్థులు మౌనంగా ఉండకూడదని, బాధ్యతాయుత పౌరులుగా స్పందించాలని పిలుపునిచ్చారు. స్త్రీల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ఆమె నొక్కి చెప్పారు.



డాక్టర్ రెడ్డివారి మంజుల (అసోసియేట్ ప్రొఫెసర్) ఆంగ్ల సాహిత్యంలో మహిళా చిత్రణలో వచ్చిన మార్పులను విశ్లేషించారు. నాటి మౌనం నుండి నేటి స్వరం వరకు మహిళా పాత్రలు ఎలా స్వతంత్రంగా ఎదిగాయో వివరిస్తూ.. ఆధునిక సాహిత్యంలో మహిళను ఒక శక్తివంతమైన మార్పుగా గుర్తిస్తున్నారని తెలిపారు. **సదస్సు విశేషాలు..** సమాజంలో స్త్రీ, పురుష సమానత్వాన్ని చాటడమే కాకుండా, యువతను చైతన్యపరచడమే లక్ష్యంగా ఈ సదస్సు సాగింది. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన సుమారు 94 మంది ప్రతినిధులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో కళాశాల. ప్రిన్సిపల్ డా. పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సహదేవుడు, ఆంగ్ల విభాగ అధిపతి డాక్టర్ తాళంకి జీవన్ కుమార్, కోఆర్డినేటర్ డాక్టర్ జితేంద్ర, అకాడమీ కోఆర్డినేటర్, డాక్టర్ విష్ణు ప్రకాష్, ఆంగ్ల విభాగ అధ్యాపకులు, వివిధ శాఖల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.